

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-9-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 220 పేజీలు: 10+4 వెల: 6.50


ఇజ్రాయెల్‌పై దాడులకు ఇరాన్ సిద్ధం

గుజరాత్ అనామక పార్టీలకు రూ.1700 కోట్ల విరాళాలు

5

# దద్దరిల్లిన అసెంబ్లీ

## తెలంగాణ ఆత్మకు గాయం

కెసిఆర్ క్షమాపణ చెప్పాలి..

తాత మధును డిస్మిస్ చేయాలి



6

అసెంబ్లీలో కంటతడి పెట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

## ఎమ్మెల్యేల అరెస్టు.. తోపులాట

కిందపడిపోయిన సబిత, సునీత.

జగదీశ్‌రెడ్డి, సంజయ్ తదితరులు



### స్పీకర్ తల్లిని అవమానపరచడంతో రక్తం ఉడుకుతోంది

### చీకటి మిత్రులను కాపాడేందుకు బిజెపి ప్రయత్నాలు ఆపాలి: సిఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు శాసనసభ సభాపతిని దూషించారని శాసనసభలో దుమారం చెలరేగింది. స్వీయ క్రమశిక్షణ తప్పి చట్టసభల సభ్యులు అందులో పెద్దల సభ నుంచి ప్రాతినిధ్యం వహించేవారు అధికారవ్యస్థ అధిపతిని అమర్యాదకంగా దూషించడం సోమవారం జరిగిన శాసనసభలో అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు బిజెపి, ఎంఐఎం, బిఆర్ఎస్(కడియంశ్రీహారి) సభ్యులు ముక్తకంఠంతో ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "శాసనసభ స్పీకర్‌కు అవమానం జరిగిందటే అది మన అందరికి అవమానం జరిగినట్లుగానే భావిస్తున్నామని రాజకీయ వైరుధ్యాలు పక్కనబెట్టి అందురు ఏకగ్రీవంగా ఖండించాలని కోరారు. తెలంగాణ ఆత్మకు గాయం జరిగిందని,గడ్డం ప్రసాద్ సమస్య కాదని సమాజం సమస్య అని అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలు స్వతంత్రం

>>2

### నినాదాలు రాసిన నల్ల దుస్తులతో అనుమతించబోమన్న పోలీసులు

### తన చీరె లాగారంటూ కంటతడిపెట్టిన ఎమ్మెల్యే సునీత

### ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి అనుమతించాలని హైకోర్టు ఆదేశం



అసెంబ్లీ వద్ద నల్లచొక్కా విప్పి హరీష్ నిరసన



అవమానం జరిగిందంటూ సబిత, సునీత ఆవేదన

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** అసెంబ్లీ వర్షాకాలం సమావేశాల మొదటి రోజున సోమవారం ఉదయం బిఆర్ఎస్ ఎంఎల్ఎలు ప్రభు త్వానికి వ్యతిరేకంగా నినాదాలు రాసిన నల్ల టి షర్టులు, నల్ల దుస్తులతో లోపలికి వెళ్లేందుకు చేసిన ప్రయత్నం తీవ్ర ఉద్రిక్తలకు దారితీసింది. ఉదయం పది గంటలకు అసెంబ్లీ సమావేశాలు మొదలవగా అంతకు ముందుగానే బిఆర్ఎస్ ఎంఎల్ఎలు గన్ పార్క్ వద్ద అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఇదే సమయంలో మహిళా ఎంఎల్ఎలు నల్ల చీరలు ధరించగా హారీష్ రావు, కెటిఆర్ సహా ఇతర సభ్యులు నల్ల

>>2



సోమవారం బిఏసి సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

## సమావేశాలు వారం రోజులు!

### స్పీకర్ అధ్యక్షతన బిఎసి సమావేశం, బహిష్కరించిన బిఆర్ఎస్

### 22ఎపై న్యాయ విచారణ జరిపించాలి: మహేశ్వర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** వారంపాటు సమావేశాల నిర్వహణకు బీఏసీ నిర్ణయం తీసుకుంది, ఈ మేరకు ఈనెల 11 లేదా 12న సమావేశాలు ముగిసే అవకాశం ఉంది. అయితే సమావేశాల పొడిగింపుపై మరోసారి భేటీ కావాలని బిఏసి నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ(బిఏసి) సోమవారం సాయంత్రం స్పీకర్ ఛాంబర్‌లో జరిగింది. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు బీఏసీ ఆమోదం తెలిపింది. నిషేధి భూములకు సంబంధించి 22ఏపై స్వల్పకాలిక చర్చకు బిఏసి ఆమోదం తెలిపింది. బిఏసి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన

>>2

నేను స్పీకర్‌ను దూషించలేదు.. నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది: ఎమ్మెల్సీ తాత మధు 2

అసెంబ్లీ ఎదుట హంగామా సృష్టించిన ఇద్దరిపై కేసు నమోదు 2

కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి క్షమాపణ చెప్పాలి: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ 6



## అక్టోబరు 7 దాకా 'సర్' పొడిగింపు

### నవంబరు 9న తుది ఓటరు జాబితా ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు7:** రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువు పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ విజ్ఞప్తితో గడువు పొడిగించింది. దీంతో క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ కోసం అక్టోబర్ 7 వరకు అవకాశం ఉంటుంది. నవంబర్ 5లోగా క్లెయిమ్స్, అభ్యంతరాలకు పరిష్కారం పూర్తి చేయాలి. నవంబర్ 9న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారు. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

>>2

# దాడికి బాధ్యత సిఎందే

### పోలీసులపై తగిన చర్యలు తీసుకోవాలి

### ఆడబిడ్డల చీరెలు, జుట్టు లాగుతారా?

### ఆగ్రహం వ్యక్తం చేసిన కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** మహిళా శాసన సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ శాసన సభ్యులపై సోమవారం జరిగిన అక్రమ దాడి, దాష్టికానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డే ముమ్మాటికీ బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలని కూడా చూడకుండా వారి చీరలు లాగడం, గొంతులు పట్టుకోవడం, జుట్టు లాగుతూ దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా శాసన సభ్యులపై పోలీసులు ఇంత దాష్టికంగా వ్యవహరించిన తీరు చూస్తే ఎవరికైనా కన్నీళ్లు వస్తాయని అన్నారు. ఈ దమనకాండకు ముఖ్యమంత్రి హోదాలో, హోంమంత్రి హోదాలో రేవంత్ రెడ్డిదే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఒకవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయాల్లో పురుషాధిక్యతను దాటుకొని మహిళలు ముందుకు రావాలని మాట్లాడుతుంటే.. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే మహిళా శాసన సభ్యులపై దాడులు చేయిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి రాకముందే తమ మహిళా శాసన సభ్యులు అనేక పదవులు అలంకరించి, వాటికి వన్నెతెచ్చి, రాజకీయాల్లో అజాతశత్రువులుగా నిలిచారని గుర్తుచేశారు. అలాంటి మహిళా నేతలపైనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో పోలీసులు దాష్టికానికి పాల్పడ్డారని ఆరోపించారు. మహిళా శాసన సభ్యులకు జరిగిన అవమానం, దాష్టికాన్ని చూసిన తర్వాత ఎవరైనా కన్నీళ్లు పెట్టుకుంటారని, ఈ దుశ్శాసన పర్వం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే రేవంత్‌రెడ్డి తనకు తెలిసిన అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలను మొదలుపెట్టారని కేటీఆర్ విమర్శించారు. అసలు జరిగిన దాడి, మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన అవమానంపై సమాధానం చెప్పకుండా తమ ఎమ్మెల్సీ తాతామధుకు అనని మాటలను ఆపాదించి అంశాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమకు ఉన్న నిరసన తెలిపే హక్కు మేరకు ఉదయం టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్తే పోలీసులు అడ్డుకున్నారని కేటీఆర్ చెప్పారు. ఇదే తరహా టీషర్టులు ధరించి, నినాదాలు చేస్తూ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలు, రాహుల్‌గాంధీ కూర్చున్నప్పుడు వారిని ఎక్కడా అడ్డుకోలేదని గుర్తుచేశారు. లోక్‌సభలో ఉన్న నిబంధనలే రాష్ట్ర శాసనసభలోనూ ఉంటాయని, కానీ తెలంగాణలో మాత్రం కొత్తగా కొన్ని నిబంధనలు వచ్చినట్టుగా

>>2




సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్



సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

## స్పీకర్‌పై దుషణలు చాలా దారుణం

### శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు

### బిఆర్ఎస్, బిజెపి దళిత వ్యతిరేక పార్టీలు: మంత్రి అడ్లూరి

### హరీష్, కెటిఆర్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి: మంత్రులు జూపల్లి, వివేక్

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** శాసనసభలో 119 మంది సభ్యులకు స్పీకర్ ప్రతిబింబం అలాంటి గౌరవనీయమైన వ్యక్తిని దూషించడం గర్హనీయం చట్టసభలు అవమాన పరచడం జరిగింది దీనిపై మనోవేదనతో మాట్లాడుకొందామని శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై చర్చ జరుగుతున్న సందర్భంగా బిజెపి ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకొచ్చి సిట్టింగ్ జడ్జితో 22పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దళిత ఎమ్మెల్యేలు లేకవపోవడంతో బిజెపి వారికి దళితుల బాధలు తెలువవని అన్నారు. ప్రతిపక్షాలకు

>>2

# తాత మధును సస్పెండ్ చేయాలి

### పిసిసి చీఫ్ మహేష్ గౌడ్

### కాంగ్రెస్‌లో వెల్లువెత్తిన ఆగ్రహం




**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో కాంగ్రెస్‌పార్టీ నుంచి పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. గాంధీభవన్‌లో తాతా మధు దిష్టిబొమ్మను దగ్గం చేశారు. అనేక మంది ఖండించారు.టపిసిసిచీఫ్ మహేష్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. దళిత స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను టపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, శాసన వ్యవస్థ గౌరవానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్ పదవి అత్యంత గౌరవప్రదమైనదని, ఆ పదవిలో ఉన్న వ్యక్తిపై కులపరమైన లేదా అవమానకర వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి, శాసన మండలి నిబంధనల ప్రకారం తాత మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలకు స్థానం ఉన్నప్పటికీ, వ్యక్తిగత అవమానాలు,

>>2



# తాగునీరే మాకు ముఖ్యం

### కేంద్ర జలవనరుల సమీక్షలో ఎపికి తెలిపిన తెలంగాణ

### పోతిరెడ్డిపాడు హెచ్ఆర్ ద్వారా ఎపి వాటాకు మించిన నీటిని తరలిస్తోందని ఆరోపణ

### రెండు రాష్ట్రాలు పరస్పరం అభియోగాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** తమకు నాగార్జునసాగర్‌లో తాగునీరు అవసరాలే అత్యంత ముఖ్యమని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగానే శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం వినియోగంపై నిర్ణయాలు తీసుకుంటామని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర జల వనరుల సంఘం సమక్షంలో ఆంధ్రప్రదేశ్‌కు స్పష్టం చేసింది.సోమవారం ఢిల్లీలో జల వివాదాల పై కేంద్ర జల వనరుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగింది. శ్రీశైలం ఎడమగట్టు విద్యుత్‌కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని వెంటనే నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేయగా, తెలంగాణ దానిని తిరస్కరించినట్లు సమాచారం. శ్రీశైలం నుండి నీటిని నాగార్జునసాగర్‌కు తరలించేందుకు తెలంగాణ ఈ విద్యుత్ ఉత్పత్తిని ఒక సాకుగా వాడుకుంటోందని ఆంధ్రప్రదేశ్ ఆరోపించింది.దీనికి బదులుగా, ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి నీటి నిల్వలు ప్రభావితమైనందున తాము నీటిని చాలా పొదుపుగా వాడుతున్నామని తెలంగాణ స్పష్టం చేసింది. అలాగే, హైదరాబాద్ తాగునీటి అవసరాలకోసం శ్రీశైలం దిగువన

>>2

లండన్‌లో ఉద్యోగాలు, వీసాలతో శఠగోపంకేసులో యూట్యూబర్ నందన అరెస్టు




3

మార్పులను ప్రకటించిన కేంద్రమంత్రి సురేష్ గోపి

గ్యాస్ బుకింగ్‌కు గడువు ఇక 25 రోజులే



5

భారత్ తరహాలోనే అమెరికాలో కూడా 'సర్'!



5

## సమావేశాలు వారం రోజులు!

>> వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం సభ్యులు అహ్మద్ బిన్ బలాలా, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి హాజరయ్యారు. కాగా, 22ఏపై జ్యుడీషియల్ విచారణ చేయాలని బీజేపీ పట్టుపట్టింది, బిఏసి సమావేశంలో 25 అంశాలపై చర్చించాలని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగానే బీఏసీ సమావేశాన్ని బహిష్కరించినట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మహిళా శాసన సభ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన అనుచిత వైఖరికి, హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి చేయించిన దమనకాండకు నిరసనగానే బీఏసీ సమావేశాన్ని బహిష్కరించామని చెప్పారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పే వరకు ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతామని స్పష్టం చేశారు. తమ శాసన సభ్యులపై జరిగిన దాడిపై హైకోర్టును ఆశ్రయించామని కేటీఆర్ తెలిపారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పిందన్నారు.
శాసన సభ్యులను పోలీసులు అడ్డుకునే హక్కు లేదని స్పష్టం చేసిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తమ దళిత ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరుపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ అంశాన్ని జాతీయ మానవ

## వారం - వర్జ్యం

08-09-2026, మంగళవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
శ్రావణం మాసం, దక్షిణాయణం,
వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,
తి. ద్వాదశి మ.2.44, న. పుష్యమి సా.4.41
వ. తె.4.44 - ఉ.6.14
దు.ఉ.8.22 - ఉ.9.11
2) రా.11.11-రా.12.00
రాహు.ఉ.9.00-ఉ.10.30,
శుభ స. లేదు.

## వార్తాఫలం

**మేషం** : ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృషభం** : కొత్త మిత్రులతో పరిచయాలు. వస్తు, వస్త్రలాభాలు పొందుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం** : కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం** : పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**సింహం** : నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ముఖ్యవ్యవహారాలలో విజయం సాధిస్తారు. స్వల్ప ధనలాభం.

**కన్య** : దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. శ్రమకు తగిన ఫలితం పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల** : బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు ముందుకు సాగవు.

**వృశ్చికం** : ఇంటా బయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. కొత్త మిత్రుల కలిసి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు** : దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యపనులలో విజయం సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం** : పనుల్లో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం** : ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**మీనం** : కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలంగాణ ఆత్మకు గాయం

>> వచ్చాక ఇలా ఏ చట్టసభలలో చేయలేదని ఇది తెలంగాణకు చీకటి రోజుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. "నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు ఈనాడు అవమానం జరిగింది. ప్రతిపక్షనేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సభకు వచ్చి బేషర్తుగా క్షమాపణ చెప్పాలని జుగుప్సాకరమైన అభ్యంతర కరమైన పదాలతో స్పీకర్‌ను దూషించిన తాతా మధును డిస్మిస్ చేయాలని" ముఖ్యమంత్రి తీర్మానం ప్రతిపాదించారు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది సభలో ముఖ్యమంత్రి అయినా, శాసన సభ్యుడు అయిన స్పీకర్ కు సమానమే అలాంటి స్పీకర్ మనసు గాయపడేలా బిఆర్ఎస్ వ్యవహరించిందనీ ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కి జరిగిన ఘటన కాదు దళితులకు గిరిజనులకు అవమానంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానం సభాపతిని గౌరవించడం మన సంప్రదాయం అలాంటి స్పీకర్ పై సభ్య సమాజం తల వంచుకునేలా కొంత మంది మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది సభకు జరిగిన అవమానంగా భావించి సభ్యులు దీనిపై చర్చ పెట్టారు ఇది సభ గౌరవానికి సంబంధించిన విషయం అని అన్నారు. భవిష్యత్ తరాలు మన నుంచి నేర్చుకునేలా మన వ్యవహార శైలి ఉండాలనీ అన్నారు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం తెలంగాణకు ఇది ఒక చీకటి రోజు ఇంత అనుచిత భాషతో దూషించడం ఇది క్షమించరాని నేరమనీ చెప్పారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారు ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు.. ఇది అందరికీ జరిగిన అవమానం అన్నారు. ప్రతిపక్షనేత క్షమాపణ చెప్పాలని సభా నాయకుడిగా డిమాండ్ చేస్తున్నా అని అన్నారు. కెసిఆర్ కూడా క్షమాపణ చెప్పి ఆ సభ్యుడితో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నా అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వం బర్తరఫ్ చేయాలని కోరుతున్నా అని సభలో రేవంత్‌రెడ్డి స్పీకర్‌కు సంఘీభావం ప్రకటించారు. బిఆర్ఎస్ నేతల అపవాదులను బిజెపి నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. స్వతంత్రభారత దేశంలో ఎన్నడూ ఇలాంటి సంఘటన జరగలేదని బిజెపి స్పీకర్‌పై బిఆర్ఎస్ చేసిన అనుచితవ్యాఖ్యలపై చర్చ జరపడానికి సహకరించాలని వెల్‌లోనుంచి వెనక్కి వచ్చి వారివారిస్థానాల్లో కూర్చోవాలని కోరారు. బిజెపి లేవనెత్తిన అంశాలపై కూలంకషంగా చర్చ జరిగాక సభ నిర్ణయం తీసుకుంటుందనీ హామి ఇచ్చారు. చర్చ జరగకుండా నిర్ణయం తీసుకోమనడం వారి చీకటి మిత్రులను కాపాడాలనే ప్రయత్నమే ఆరోపించారు. ఇదే సభలో కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ళు, గనులు, ఖనిజ సంపదపై చర్చ జరిపి నిర్ణయం తీసుకొని సిబిఐ విచారణకు ఇచ్చామని గుర్తుచేశారు. 2006 నుంచి రాజ్యసభ మినహా స్థానిక సంస్థల నుంచి లోక్‌సభవరకు నేను అనేక చట్టసభల్లో ప్రతినిధ్యం వహిస్తున్నానని సభఅధ్యక్షత వహించే ఎవరినైనా గౌరవించుకోవాలని ఆయన సూచించారు. పోలీసులు ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకొంటామని కానీ ఇక్కడ వాళ్ళు అభివృద్ధి సంక్షేమంపై చర్చ జరగకూడదని వచ్చారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# దాడికి బాధ్యత సిఎందే

>> ఉందని ఎద్దేవా చేశారు. స్పీకర్ ఆదేశాల మేరకే మిమ్మల్ని అడ్డుకుంటున్నాం అంటూ పోలీసులు తమను అడ్డుకున్నారని, దాడి చేశారని కేటీఆర్ తెలిపారు. కేవలం 1,000 రోజుల కాంగ్రెస్ పాలనలోని హామీల వైఫల్యాన్ని, పరిపాలనా వైఫల్యాన్ని సభలో ఎండగడతామనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రాకుండా ప్రభుత్వం అడ్డుకున్నదని ఆరోపించారు. ఇందుకోసం పోలీసులతో దాడులు చేయించారని మండిపడ్డారు. ఏది కరెక్టో, ఏది కాదో నిర్ణయించేది పోలీసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి ఒక రూలు.. మాకొక రూలు ఉంటుందా? అని నిలదీశారు. దీనిపై స్పీకర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వనని గతంలో స్పీకర్ చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ముఖ్యమంత్రి కూడా సభలోని ఇతర సభ్యుల మాదిరిగానే ఒక శాసన సభ్యుడేనని గుర్తించాలన్నారు. సభానాయకుడైనప్పటికీ ఆయనకు ప్రత్యేక అధికారాలు ఏమీ ఉండవనే ప్రాథమిక విషయాన్ని స్పీకర్ గుర్తించాలని సూచించారు. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని నిలదీయడం, ప్రభుత్వ అవినీతి, అరాచకాలను ప్రశ్నించడం కోసమే ప్రజా ప్రతిపక్షం ఉందని చెప్పారు. ప్రజలు తమకు ప్రతిపక్ష బాధ్యత అప్పగించారని, ఆ బాధ్యతను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని పొగుడుతూ బాకాలు ఊదుకోవచ్చని, అది తమకు అవసరం లేదన్నారు. ప్రజల తరఫున గొంతు వినిపించడం, వారి సమస్యలు, ఆవేదన, బాధను సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడమే తమ బాధ్యత అని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో 1,000 రోజుల వైఫల్య పాలన, 420 గ్యారెంటీలు, హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నదే తమ ఉద్దేశమని కేటీఆర్ తెలిపారు. అందుకే ఇంత దౌర్జన్యంగా, దుర్మార్గంగా, అరాచకంగా ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. మహిళా శాసన సభ్యులపై జరిగిన దాడికి ముమ్మాటికీ రేవంత్‌రెడ్డే కారణమని పునరుద్ఘాటించారు. ఈ దారుణానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.
శాసన సభ్యులకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా మహిళలంతా గమనిస్తున్నారని అన్నారు. స్పీకర్ కూడా ప్రియాంకగాంధీకి ఒక రూలు, తమ మహిళా శాసన సభ్యులకు మరో రూలు ఉంటుందా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. మహిళా నేతలపై దాడి చేసి దాని నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్సీ తాతా మధుకు అనని మాటలను ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అయినప్పటికీ స్పీకర్‌కు మనస్తాపం కలిగితే తాను అనని మాటకు కూడా విచారం వ్యక్తం చేశానని చెప్పారు. ఈ అంశంలో ఇక చెప్పాల్సింది ఏమీ లేదన్నారు. అయితే మహిళా శాసన సభ్యులపై దాడి చేయించిన ముఖ్యమంత్రి సభలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభ్యులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సభ సాఫీగా నడవాలన్నదే తమ ఉద్దేశమని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలని, నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమను సభలోకి రాకుండా అడ్డుకున్నదని ఆరోపించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జగదీశ్రెడ్డి, శంభీపూర్ రాజు, డాక్టర్ సంజయ్‌తో పాటు తనను, హరీశ్‌రావును కూడా పోలీసులు గాయపరుస్తూ, ఈడ్చుకుంటూ వెళ్లారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దయ్యాలువేదాలు వల్లించినట్టుగా నీతులుచెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# అక్టోబరు 7 దాకా 'సర్' పొడిగింపు

>> కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఊరటగా భావించాలి. తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) మొదటి నుంచి గందరగోళంగా ఉంది. ఎన్యూమరేషన్ సమయంలోనే అనేక ఇబ్బందులు తలెత్తగా, ప్రస్తుతం నోటీసుల ప్రక్రియ కూడా అలానే సాగుతోంది. బీఎల్‌వోల అవగాహన లోపం, నిరక్ష్యం అనేక చోట్ల కనిపిస్తోంది. దీంతో అభ్యంతరాలు, క్లైయిమ్‌ల స్వీకరణ కూడా మందకొడిగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా, క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం, కొన్ని చోట్ల నోటీసులు నేరుగా అందిస్తూ, మరికొన్ని చోట్ల ఫోన్ చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీనికి తోడు ప్రజల్లోను అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్ని చోట్ల భారీగా నోటీసులు జారీ చేసింది. చాలా తక్కువ మంది మాత్రమే హియరింగ్‌కు హాజరవుతున్నారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ జి.ఎస్. చారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీరే మాకు ముఖ్యం

>> ఉన్న నాగార్జునసాగర్ వద్ద నీరు అవసరమని తెలిపింది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందే సాగర్ నీటి అవసరాలు తీర్చడానికి అని, దీని కోసం శ్రీశైలం లో జల విద్యుదుత్పత్తి చేసి నీటిని సాగర్కి పంపించాల్సిన అవసరం ఉందని తెలిపింది. మరోవైపు, శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్స్ వద్ద ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి నీటిని తరలిస్తోందని తెలంగాణ గుర్తు చేసింది .పోతిరెడ్డిపాడు ద్వారా 34 టిఎంసి ల నీటిని తరలించేందుకు అనుమతి ఉండగా, ఆంధ్ర ఇప్పటికే 30 టిఎంసిలను తరలించిందని తెలంగాణ కేంద్రజలసంఘం కి వివరించింది. ఎపి ఇప్పటికే దాటిందని, తెలంగాణపై వేలెత్తి చూపే ముందు ఎపి ముందుగా పోతిరెడ్డిపాడు వద్ద అదనంగా నీటిని తరలించడం ఆపాలని సమావేశంలో తెలంగాణ అధికారులు ఎపి అధికారులకు సూచించినట్లు తెలిసింది.

తెలంగాణ ప్రభుత్వం
**(వైద్య మరియు ఆరోగ్య శాఖ)**
**టెండర్ ప్రకటన**

**ఆర్.సి.నెం. ఎస్1/2956/2026.** **తేదీ: 03/09/2026**

2026-2027 సంవత్సరానికి గాను, టెండర్ ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరాల కాలానికి మహబూబాబాద్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మెడికల్ గ్యాసులు/ఆక్సిజన్ సరఫరా చేయడం కొరకు, ఆమోదించబడిన మెడికల్ ఏజెన్సీల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయం కోసం టెండర్ షరతులతో కూడిన దరఖాస్తును, **"సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్"** పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించి పొందవచ్చు. ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు. **1. టెండర్ దరఖాస్తు ఫారం ధర:** "సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్" వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా **రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే)** చెల్లించాలి. **2. టెండర్ దరఖాస్తు ఫారాల అమ్మకం:** తేదీ: 10/09/2026 నుండి 21/09/2026 వరకు. ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. మధ్య (అన్ని పని దినాలలో) **3. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ:** 21/09/2026 **4. టెండర్లు తెరచుట:** 23/09/2026.

సం/- సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్
**DIPR.No.9437-PP/CL/Advt/1/2026-27, తేదీ: 07.09.2026**

# దుషణలు చాలా దారుణం

>> దళితవర్గాలు, బిసిలపై గౌరవంలేదని స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండించాలని కోరారు. స్పీకర్‌ను పరుషపదాలతో దూషించడం దేశంలో ఎక్కడ జరగలేదని ఆవేదన చెందారు. రూల్ ప్రొసిజర్, కండక్టాఫ్ బిజినెస్ ఆధారంగా నియమ నిబంధనల ప్రకారం సభ నడుపుతామని బిఎసిలో సలహా సూచనలు ఇవ్వాలని 22ఎపై ప్రభుత్వం చర్చకు సిద్దంగా ఉందనిఆయన తెలిపారు. సంక్షేమశాఖ మంత్రి అడ్లూరిలక్ష్మన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు దళిత వ్యతిరేకపార్టీలని అన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే పాల్గొన్నవేదికను వాళ్ళు శుద్ధిచేస్తే వీళ్ళు దళిత స్పీకర్‌ను బూతులతో దూషించారని ఆపాదించారు. తాతమధును సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాసనసభలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై చర్చ జగకుండా బయటనుంచి బిఆర్ఎస్ ఆడిస్తోందని లోపల బిజెపి ఆడుతోందని విమర్శించారు. బిజెపి మనువాదపార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బాషను బిజెపి ఎండార్స్ చేస్తుందా అని ఆయన సభ్యులను ప్రశ్నించారు. బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని తిరిగి ఏ చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా చేయాలని కోరారు. ప్రతిపక్షనేత కూడా సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని ఆయన హితవు చెప్పారు. స్పీకర్‌పై వ్యాఖ్యలు ఖండించారు. విప్ వేముల వీరేశం మాట్లాడుతూ కెసిఆర్‌ఫాం హౌజ్ ముందు వేలాది మందితో చావుడప్పుకొట్టించి దళితుల ఆత్మగౌరవం చాటుతామని హెచ్చరించారు. "అమ్మను, ఆలిని తిడితే చినబోయి కూసోకు మల్లన్న సింహమై లేవు మల్లన్న" అని గద్దర్ అన్నట్లు దళితులు స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై బిఆర్ఎస్‌ను ఎండగట్టాలని కోరారు.

# మధును సస్పెండ్ చేయాలి

>> కుల వివక్షకు తావులేదన్నారు. ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఘటనపై స్పందించి, ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలను ఖండించడంతో పాటు దళిత సమాజానికి, స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థ ప్రతిష్ఠను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. గాంధీ భవన్ వద్ద బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోదగ్ధం చేసిన చేశారు. దళిత స్పీకర్ పై అనుచిన వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిపిసిసి సీనియర్ నాయకులు దేవని సతీష్‌మాదిగా వెయ్యి డప్పులతో కెసిఆర్ ఫాం హౌజ్ ముట్టడిస్తామని దళితులకు అగ్రకుల దొరహంకారానికి జరుగుతున్న యుద్ధం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అరెస్టు.. తోపులాట

>> టీ షర్టులు ధరించారు. టి షర్టుపై ప్రభుత్వ హామీలను ప్రశ్నిస్తూ నినాదాలు రాసివున్నాయి. అందరు ఒక్కసారిగా అసెంబ్లీలోకి వెళ్లేందుకు య త్నించగా అక్కడే వున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. నల్లటి టి షర్టులను ధరించిన వారిని అసెంబ్లీలోకి అనుమతించబోమని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నుంచి తమకు ఆదేశాలు వున్నాయని ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు బిఆర్ఎస్ ఎంఎల్ఎలకు కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. తాము ఎంఎల్ఎలమని అసెంబ్లీ సమావేశాలకు వెళతామని, తమను ఎవరూ అడ్డుకో లేరని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు కూడా బిఆర్ఎస్ ఎంఎల్ఎలను నిలువరించడంతో పాటు నల్ల టీ షర్టులతో లోపలికి అనుమతించబోమని తేల్చిచెప్పడంతో ఒక్కసారిగా ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో హరీష్ రావు, వివేకానంద స హా మరో ఇద్దరు ఎంఎల్ఎలు తమ టీ షర్టులను తీసివేసి బనీయన్లతో అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని బలవంతం గా అడ్డుకున్నారు. ఈ సమయంలో మహిళా ఎంఎల్ఎలు సునితా లక్ష్మారెడ్డి, సబితా రెడ్డి, కోవ లక్ష్మీలు సైతం తమ సహచర ఎంఎల్ఎలకు స ంఘీబావంగా ముందుకు కదిలారు. పోలీసులు అందరు ఎంఎల్ఎలను బలవంతంగా అడ్డుకోవడంతో తొక్కిసలాట జరిగింది. బిఆర్ఎస్ ఎంఎల్ ఎలను నిలువరించేందుకు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని హరీష్ రావు, వివేకానంద సహా ఇతర ఎంఎల్ఎలను బలవంతంగా అరెస్టు చేశారు. ఈ సమంయలో జగదీష్ రెడ్డి, సంజయ్‌లు కిందపడిపోగా వారికి స్వల్పంగా గాయాలయ్యాయి. సునితా లక్షారెడ్డి, సబి తా రెడ్డిలతో మహిళా పోలీసులు గొడవకు దిగారు. ఈ సమయంలో వారిని కూడా వాహనంలో తరలించారు. కాగా పోలీసులు తన చీర పట్టు కుని లాగారని సునితా లక్ష్మారెడ్డి కంటతడి పెట్టగా తన జుట్టు పట్టుకుని లాగారని సబితా రెడ్డి ఆవేదన చెందారు. తమను కిందపడవేసి తొక్కా రని మహిళా ఎంఎల్ఎలు మీడియాకు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ ఎంఎల్ఎలను గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించగా తొక్కిసలాట లో గాయపడ్డ జగదీష్ రెడ్డి, సంజయ్‌లు నిమ్స్‌లో చికిత్స కోసం చేరారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ మాట్లాడుతూ తా ము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు నల్ల టి షర్టులను ధరించి వచ్చామని, అయితే పోలీసులు కావాలని తమను బలవంతంగా అరెస్టు చేయడంతో పాటు అవమానకరంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నల్ల టి షర్టులు ధరించి వెళితే లేని తప్పు తాము అసెంబ్లీకి వస్తే తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ దమనకాండపై తా ము కడవరకు పోరాడుతామని ఆయన తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన అంతా మోసమని, దీనిపై నిజాలు చెప్పేందుకు తాము వాస్తవాలు రాసుకుని టి షర్టులు ధరించి రాగా తమను అన్యాయంగా అడ్డుకున్నారని విమర్శించారు. మహిళా ఎం ఎల్ఎల పట్ల అవమానకరంగా ప్రవర్తించారని ఆయన తెలిపారు. తమతో ఇలా ప్రవర్తించిన పోలీసులను వదలబోమని ఆయన హెచ్చరించారు. పోలీసులు వాస్తవ దృష్టితో వ్యవహరించి విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

తెలంగాణ ప్రభుత్వం
**ఫారం-VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**NO. G2/597/2026** **తేది: 28.08.2026.**
**Gaz. No. 153/2026**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలములోని పుల్జాల్ గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.0.06 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 0.06 గుం భూమి ఎక్స్‌టెన్షన్ ఆఫ్ అచ్చంపేట బ్రాంచి కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము : పుల్జాల్ మండలం : అచ్చంపేట జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/ఆయకట్టు/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేరు | చెట్ల సంఖ్య | నిర్మాణము వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 225 | పట్టా | మెట్ట | 0.06 | నడింపల్లి శ్రీనివాస్‌రెడ్డి తండ్రి కుంటర్ రెడ్డి (0.06)<br>బీరం జంగాల్‌రెడ్డి<br>గంధ్రి నారాయణ రెడ్డి<br>పిల్లి అనిత భర్త<br>చెన్న కేశవులు<br>పిల్లి నిరంజన్<br>తండ్రి పుల్లయ్య<br>బీరం లక్ష్మి<br>భర్త జగాల్ రెడ్డి<br>ఉమ్మల నాగేశ్వరి<br>భర్త యాదయ్య<br>బీరం నర్సింహ్మారెడ్డి<br>తండ్రి బాలిరెడ్డి<br>ఉమ్మల తిరుపతయ్య<br>తండ్రి నిరంజన్<br>ఉమ్మల ఎల్లమ్మ<br>భర్త జె.తిరుపతయ్య | 173 | 79 | 147 | 171 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | మొత్తం | | 0.06 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15(1) అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగముగ్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ నిర్వాసితులుగా మారడంగాని మరియు భూమి లేని వారి గాగాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ | సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

**DIPR RO.NO:825/LA/PP/Advt/Pub/2026-27**

తెలంగాణ ప్రభుత్వం
**ఫారం-VII**
**(Declaration) రూఢీ ప్రకటన**

భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

**NO. G2/1578/2025** **తేది: 28.08.2026.**
**Gaz. No. 149/2026**

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలములోని బొల్గాట్‌పల్లి గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము బొల్గాట్‌పల్లి గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.21.34 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు.21.34 గుం॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రంగాపూర్ కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామము : బొల్గాట్‌పల్లి మండలం : అచ్చంపేట జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc. | భూవర్గీకరణ మెట్ట/ఆయకట్టు/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేరు | చెట్ల సంఖ్య | నిర్మాణము వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 72 | పట్టా | మెట్ట | 1.27 | కాట్రావత్‌గిల్లు తండ్రి సోంలా(0.34)<br>కాట్రావత్ లక్ష్మి భర్త గిల్లు(0.33) | 73 | 40/1 | 40/1 | 37 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 71 | పట్టా | మెట్ట | 1.06 | కాట్రావత్ బద్రు తండ్రి లోక్య (1.06) | 76 | 72 | 70 | 74 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 70 | పట్టా | మెట్ట | 1.29 | కాట్రావత్ పక్ష తండ్రి లోక్య (0.14)<br>కాట్రావత్ హర్య తండ్రి సూర్య (0.14)<br>కాట్రావత్ సేవ్య తండ్రి సంగడ (0.14)<br>కాట్రావత్ కె.లచ్చు తండ్రి దీప్ల (0.14)<br>కాట్రావత్ వెంకట్రాం తండ్రి నంద్రు (0.13)<br>కాట్రావత్‌బద్రు తండ్రి లోక్య<br>కాట్రావత్‌లోక్య తండ్రి సోంలా | 69 | 40/1 | 40/1 | 71 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 69 | పట్టా | మెట్ట | 1.16 | వరికుప్పల శ్రీనివాసులు తండ్రి జంగయ్య (0.03)<br>కాట్రావత్ హర్య తండ్రి సూర్య (0.05)<br>కాట్రావత్ రాందాస్ తండ్రి లోక్య (0.05)<br>కాట్రావత్ సూర్య తండ్రి సంగడ (0.04)<br>కాట్రావత్ హస్సంతు తండ్రి దీప్లా (0.04)<br>కాట్రావత్‌సేవ్య తండ్రి సంగడ(0.04)<br>కాట్రావత్ దశరథం తండ్రి సంగడ (0.04)<br>కాట్రావత్‌దేవా తండ్రి లోక్య(0.04)<br>కాట్రావత్‌శంకర్ తండ్రి లోక్య(0.04)<br>కాట్రావత్ పక్ష తండ్రి లోక్య(0.04)<br>కాట్రావత్ శేరి భర్త దీప్ల (0.04)<br>కాట్రావత్ వెంకట్రాం తండ్రి చంద్రు (0.04)<br>కాట్రావత్ లక్ష్మణ్ తండ్రి దీప్లా(0.04)<br>కాటివ (0.03)<br>కె.జగ్గు తండ్రి కె.హర్య<br>కాట్రావత్ పార్వతి భర్త హస్సంతు | 81 | 70 | 40/1 | 76 | లేవు | లేవు | బావి | 1 |
| 5 | 68 | పట్టా | మెట్ట | 2.19 | కాట్రావత్ పాండు తండ్రి శక్రు (0.24)<br>కట్రావత్ వెంకట్రాం తండ్రి శక్రు (0.23)<br>కాట్రావత్ హర్య తండ్రి సూర్య (0.20)<br>వరికుప్పల శ్రీనివాసులు తండ్రి జంగయ్య (0.32)<br>కె.జగ్గు తండ్రి హర్య<br>కాట్రావత్‌పార్వతి భర్త హస్సంతు<br>కట్రావత్ రాందాసు తండ్రి లోక్య<br>కట్రావత్ పక్ష తండ్రి లోక్య<br>కట్రావత్ శంకర్ తండ్రి లోక్య<br>కట్రావత్ దేవా తండ్రి లోక్య<br>కట్రావత్ సేవ్య తండ్రి సంగడ<br>కట్రావత్ సూర్య తండ్రి సంగడ<br>కట్రావత్ దశరథం తండ్రి శక్రు<br>కట్రావత్ ఆరద భర్త పాండు<br>కట్రావత్ శంకర్ తండ్రి బీక్య<br>కట్రావత్ గోపాల్ తండ్రి శక్రు<br>ముడావత్ లక్ష్య తండ్రి బద్యా | 82 | 69 | 91/1 | 81 | టేకు | 3 | లేవు | లేవు |
| 6 | 91/1 | లావుని పట్టా | మెట్ట | 0.21 | కాట్రావత్ జయాని భర్త పుల్య (0.09)<br>దొంకరోడ్ (0.12)<br>నేనావత్ సీతా భర్త సోంలా<br>బోడచంద్రయ్య తండ్రి పెద్దకాన్న<br>పీర్లవెంకటయ్య తండ్రి సాయిలు<br>వి.రాజ్యలక్ష్మి భర్త వెంకటేశం<br>కాట్రావత్ వెంకట్రాం తండ్రి సేవ్య<br>బానవత్ లాల్య తండ్రి లచ్చిరాం<br>కాట్రావత్ బాలు తండ్రి సేవ్య<br>బోడచిన్న లింగమ్మ భర్త చిన్నకాన్న<br>నేనావత్ లక్ష్మిపార్వతి భర్త సీతారాం<br>ముదావత్ బీక్య భర్త లచ్చు<br>కాట్రావత్ సేవ్య తండ్రి సంగడ<br>కాట్రావత్ సూర్య తండ్రి సంగడ<br>కట్రావత్ నాగరాజు తండ్రి<br>కట్రావత్ వెంకటయ్య | 90 | 40/1 | 67 | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 67 | పట్టా | మెట్ట | 4.27 | కాట్రావత్ బీంలా తండ్రి దావుర్య (2.00)<br>కట్రావత్ హస్సంతు తండ్రి లోక్య(0.21)<br>కట్రావత్ సామలు తండ్రి పస్య(0.05)<br>కట్రావత్ లక్ష్మణ్ తండ్రి బీక్య(0.35)<br>కట్రావత్ గోపాల్ తండ్రి లోక్య(1.06)<br>కె. నరేష్ తండ్రి కాట్రావత్‌మోహ్య<br>కట్రావత్‌లీలా భర్త కట్రావత్‌సాములు | 66 | 40/1 | 56 | 91/1 | లేవు | లేవు | పైప్ లైన్ | 1 |
| 8 | 56 | పట్టా | మెట్ట | 4.12 | కె.పింట్ల భర్త చిన్నమంత్రు (0.15)<br>అంగోతు హరిప్రసాద్ తండ్రి జంగ్య (0.15)<br>అంగోతు మీరి భర్త జగ్య (0.15)<br>అంగోతు బాలు తండ్రి పత్య(0.22)<br>అంగోతు లచ్చు తండ్రి పత్య(0.21)<br>అంగోతు చిన్ని తండ్రి జగ్య(0.17)<br>కట్రావత్ జనప తండ్రి బాలేరాం నాయక్ (0.17)<br>అంగోతుమోతిరాం తండ్రి తోళ్య(1.07)<br>కాలువ (0.03) | 57 | 40/1 | 55 | 57 | లేవు | లేవు | లేవు | లేవు |
| 9 | 55 | పట్టా | మెట్ట | 1.05 | నేనావత్ హేమ్య తండ్రి మంత్య (0.19)<br>నేనావత్‌సీతారాం తండ్రి సేవ్య(0.11)<br>నేనావత్ దేవ్‌సింగ్ తండ్రి సేవ్య(0.15)<br>నేనావత్ తిరుపతయ్య తండ్రి రాజ్య<br>నేనావత్ సీతారం తండ్రి లక్ష్మ<br>నేనావత్ సేవ్య తండ్రి మంత్య<br>నేనావత్ సోని భర్త లక్ష్య<br>నేనావత్ జగన్ తండ్రి మల్య<br>నేనావత్ పార్వతి భర్త గోపాల్‌నాయక్<br>నేనావత్ దేవి భర్త బాలు<br>నేనావత్ లక్ష్మణ్ తండ్రి సీతారాం | 49 | 40/1 | 54 | 57 | లేవు | లేవు | బోర్లు పైప్ లైన్ | 3 1 |
| 10 | 54 | పట్టా | మెట్ట | 1.29 | నేనావత్ పార్వతి భర్త గోపాల్(0.36)<br>నేనావత్ రేద్య తండ్రి మంత్య(0.01)<br>నేనావత్‌బీంలానాయక్ తండ్రి మంత్య(0.10)<br>నేనావత్ జగన్ తండ్రి మంత్య(0.22)<br>నేనావత్ సేవ్య తండ్రి మంత్య<br>నేనావత్ రాము తండ్రి సేవ్య<br>నేనావత్ హేమ్యా తండ్రి మంత్య<br>నేనావత్ విజయ భర్త జగన్ | 50 | 40/1 | 53 | 55 | లేవు | లేవు | లేవు | లేవు |
| 11 | 53 | పట్టా | మెట్ట | 1.03 | నేనావత్‌సీతారాం తండ్రి మంత్య(1.03)<br>నేనావత్ లక్ష్మి భర్త జగన్<br>కట్రావత్ కాంతి భర్త బాలు<br>కట్రావత్ శాంతి భర్త లోక్య<br>కట్రావత్ లోక్య తండ్రి వాల్య<br>కట్రావత్‌రాజు తండ్రి కట్రావత్ బీక్యా<br>బోడ పొల్లయ్య తండ్రి కర్రెయ్య<br>బోడ మల్లేష్ తండ్రి బోడ కాశన్న<br>బోడ రజిత భర్త బోడ మల్లేష్<br>నానావత్ శేరి భర్త శ్రీరామ్<br>బోడ మల్లమ్మ భర్త బోడ పొల్లయ్య<br>కట్రావత్ తిరుపతయ్య తండ్రి<br>కట్రావత్ బీక్య | 52 | 40/1 | 40/1 | 54 | లేవు | లేవు | బోరు బావి | 1 1 |
| | మొత్తం | | | 21.34 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013లోని సెక్షన్ 15(1) అనుసరించి పైన కనబరిచిన భూములకు సంబంధించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢీ ప్రకటన చేయడమైనది.
భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.
పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.
సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడంగానీ నిర్వాసితులుగా మారడం గాని మరియు భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), యూనిట్-I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ | సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్ | సం/-. జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

**DIPR RO.NO: 827/LA/PP/Advt/Pub/2026-27**

# చికెన్‌కు దగ్గరగా నిమ్మకాయలు

**ఆరు కాయలు రూ.40.. కిలో రూ.250కు చేరిక**

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** నిమ్మకాయల ధరలు కోడి మాంసానికి దగ్గరవుతున్నాయి. సైజును బట్టి రూ.15 నుండి 20 కి వచ్చే ఆరు కాయలు ఇప్పుడు రూ.40కు పైగా చేరుకున్నాయి. హైదరాబాద్‌లోని రిటైల్ మార్కెట్లలో అయితే నిమ్మకాయల ధరలు కిలోకు రూ.220 నుండి రూ.250 వరకూ ధర పలుకుతూ చికెన్ ధరలకు దగ్గరగా చేరాయి. ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫారమ్‌లలో నిమ్మకాయల ధర కిలోకు సుమారు రూ.320 నుండి రూ.340 వరకు ఎక్కువగా ఉండగా, సూపర్‌మార్కెట్లు వాటిని సుమారుగా అమ్ముతున్నాయి. మరోవైపు ఇదే సమయంలో చికెన్ కిలోకు సుమారు రూ.250కి అమ్ముడవుతోంది. దీంతో రిటైల్ మార్కెట్లలో దాని ధర దాదాపు నిమ్మకాయల స్థాయిలోనే ఉంది. నెల రోజుల క్రితం నిమ్మకాయలు కిలోకు రూ.140 నుండి రూ.150 చొప్పున అమ్ముడయ్యేవి. గత పది రోజుల్లో ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. నిమ్మకాయల ధరల పెరుగుదల కొనుగోళ్లపై ప్రభావం చూపిందని చెబుతున్నారు. ఇక సికిందరాబాద్‌లోని మోండా మార్కెట్‌లో నిమ్మకాయలు కిలోకు రూ220 రూ.250 చొప్పున అమ్ముడవుతున్నాయి. టోకు ధరలు కిలోకు రూ.150 నుంచి రూ.180 వరకు ఉండగా, చిల్లర ధరలు కిలోకు రూ.200 నుంచి రూ.250 మధ్య ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి సరఫరా తక్కువగా ఉండటంతో ప్రధానంగా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి నిమ్మ వస్తుండటంతో వాటి ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. ఆయా రాష్ట్రాల్లో గత కొన్ని వారాలుగా నిమ్మకాల ధరలు పెరిగాయని చెప్పారు. దీనికి తోడు రవాణా చార్జిలు వంటివి కూడా ధరలపై ప్రభావం చూపుతున్నాయని వెల్లడిస్తున్నారు.

# కారు దగ్ధం.. ఒకరి మృతి



కార్తిక్ (ఫైల్)

**హైదరాబాద్ (దుండిగల్), సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బౌరంపేటలో సోమవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. రుద్ర కన్‌స్ట్రక్షన్స్ సమీపంలోని ఓపెన్ ఏరియాలో ఓ కారు మంటల్లో కాలిపోతున్నట్లు ఉదయం 7 గంటల సమయంలో పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ ఓ కారు మంటల్లో ఉండగా, అందులో ఓ వ్యక్తి మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసుల దర్యాప్తులో మృతుడిని కార్తీక్ (40), తండ్రి రాధాకృష్ణగా గుర్తించారు. ఆయన బౌరంపేటలోని ప్రణీత్‌ప్రణవ్ విడోస్‌లో నివాసముంటూ లాండ్రీ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి, మృతికి సంబంధించిన పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడించనున్నట్లు పోలీసులు తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వం
(వైద్య మరియు ఆరోగ్య శాఖ)
టెండర్ ప్రకటన

ఆర్.సి.నెం. ఎస్1/2956/2026. తేదీ: 03/09/2026

2026-2027 సంవత్సరానికి గాను, టెండర్ ప్రారంభమైన తేదీ నుండి రెండు సంవత్సరాల కాలానికి మహబూబాబాద్‌లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి మెడికల్ గ్యాసులు/ఆక్సిజన్ సరఫరా చేయడం కొరకు, ఆమోదించబడిన మెడికల్ ఏజెన్సీల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయం కోసం టెండర్ షరతులతో కూడిన దరఖాస్తును, "సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్" పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించి పొందవచ్చు. ఈ మొత్తం తిరిగి ఇవ్వబడదు. 1. టెండర్ దరఖాస్తు ఫారం ధర: "సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్" వారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా రూ. 10,000/- (పది వేల రూపాయలు మాత్రమే) చెల్లించాలి. 2. టెండర్ దరఖాస్తు ఫారాల అమ్మకం: తేదీ: 10/09/2026 నుండి 21/09/2026 వరకు. ఉ.11.00 గం. నుండి సా.4.00 గం. మధ్య (అన్ని పని దినాలలో) 3. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ: 21/09/2026 4. టెండర్లు తెరచుట: 23/09/2026.

సం/- సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్

DIPR.No.9437-PP/CL/Advt/1/2026-27, తేదీ: 07.09.2026



NMDC Limited
(A Government of India Enterprise)
Regd. Office: Khanij Bhavan, 10-3-311/A, Castle Hills, Masab Tank, Hyderabad – 500 028, CIN: L13100TG1958GOI001674; Phone: +91 040-23538757; E-mail: ims@nmdc.co.in
Website: https://www.nmdc.co.in/

NOTICE TO SHAREHOLDERS

OPENING OF SPECIAL WINDOW FOR TRANSFER AND DEMATERIALISATION OF PHYSICAL SECURITIES

Pursuant to SEBI Circular No. SEBI/HO/38/13/11(2) 2026-MIRSD-POD/I/3750/2026 dated January 30, 2026, shareholders of NMDC Limited are hereby informed that a one year special window has been opened to facilitate the transfer and dematerialisation ("demat") of physical securities sold or purchased prior to April 1, 2019 and also cover transfer requests that were submitted earlier but were rejected, returned or remained unattended due to incomplete documentation, process deficiencies or other reasons.

- The special window will remain open for a period of one year from February 05, 2026 to February 04, 2027
- All such transfers of securities shall be mandatorily credited to the transferee, only in dematerialised form
- Securities so transferred shall be subject to a lock-in period of one year from the date of registration of transfer. Such securities shall not be transferred, pledged or lien-marked during the said lock-in period.

Investors are encouraged to take this opportunity to submit their share transfer requests along with requisite documents to the Company's Registrar and Transfer Agent, M/s Aarthi Consultants Pvt Ltd, 1-2-285, Domalguda, Hyderabad-500029, Telangana. Contact: 040-27638111, 27634445, Fax: 040-27632184, Email: info@aarthiconsultants.com

Details of this notice and list of requisite documents are available on the website of NMDC Limited www.nmdc.co.in under Investors section – Dividend and Shares.

For NMDC Limited
Sd/-
Aniket Kulshreshtha
Company Secretary

Place: Hyderabad
Date : 7th September 2026



తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
ఫారం-VII
(రూఢీ ప్రకటన యొక్క ప్రచురణ)

భూసేకరణలో పారదర్శకత, పునరావాసం మరియు న్యాయబద్ధమైన నష్టపరిహారానికి హక్కు చట్టం, 2013 (కేంద్ర చట్టం 30/2013) మరియు రాష్ట్ర నిబంధన 25(1) యొక్క సెక్షన్ 19(1) దాని యొక్క

కలెక్టర్ ఫైల్ నెం. G2/467/2026 తేది: 07.09.2026
RDO ఫైల్ నెం. B/1612/2026 తేది: 03.09.2026
గెజిట్ నెం. 145 తేది: 07.09.2026

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, రావిర్యాల (ఇమరత్ కంచా) గ్రామంలో ఎక.16-17 గుంటలు మొత్తం కొలత భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం, భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం, 2013లో న్యాయబద్ధమైన నష్టపరిహారానికి మరియు పారదర్శకత యొక్క ఛాప్టర్-II & III యొక్క దృష్ట్యా ఈ ప్రాజెక్ట్ మినహాయింపుతో 04.09.2024 తేదీ WP.No. 11883/2024 లో గౌరవనీయ హై కోర్టు మరియు SLP (C) No. 16393-16394/2025లో తేదీ: 15.04.2026 గౌరవనీయ సుప్రీంకోర్టు ఉత్తర్వులు యొక్క వర్తింపు అనుగుణంగా రీసెర్చ్ సెంటర్ ఇమరత్ (RCI)/DRDO పేరిట ప్రజా ప్రయోజనం నిమిత్తం భూసేకరణకు ప్రకటన జారీ చేయబడినది.

అందువలన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం యొక్క రావిర్యాల గ్రామంలో మొత్తం ఎక. 16-17 గుంటలు సదరు భూమి రీసెర్చ్ సెంటర్ ఇమరత్ (RCI)/DRDO నిమిత్తం అవసరమైనందున సేకరణ కొరకు ఇందుమూలముగా రూఢీ ప్రకటన జారీ చేయబడినది.

| క్రమ సంఖ్య | సర్వే నం. | వర్గీకరణ | భూమి స్వభావం | సేకరణ క్రింద ఏరియా (ఎకరాలలో) | ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | తూర్పు | పడమర | దక్షిణం | చెట్లు: రకము | సంఖ్య | కట్టడాలు: రకము | మొత్తం ఏరియా | రిమార్క్సు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 (పట్టా నం. 449) | సర్కారీ | మెట్టు | 16-17 | సయ్యద్ మొహమ్మద్ పాజుద్దీన్ తండ్రి సయ్యద్ మొహమ్మద్ నయీముద్దీన్ | సర్వే నం. 1/1 యొక్క మిగిలిన భూమి | సర్వే నం. 1/1 యొక్క మిగిలిన భూమి | సర్వే నం. 1/1 యొక్క మిగిలిన భూమి | సర్వే నం. 1/1 యొక్క మిగిలిన భూమి | - | - | - | - | - |
| మొత్తం | | | | 16-17 | | | | | | | | | | |

రంగారెడ్డి జిల్లా (సెంట్రల్ చట్టం, 30/2013) సెక్షన్ 15 క్రింద భూమి సేకరణ యొక్క అభ్యంతరాల పరిశీలన అనుసరించి రూఢీ ప్రకటన జారీ చేయబడింది. మహేశ్వరం మండలం యొక్క రావిర్యాల గ్రామం (ఇమరత్ కంచా)లో ఎక.16.17 గుంటలు యొక్క మొత్తం ఏరియా గుర్తించబడింది.

భూసేకరణ పునరావాసం మరియు పునరావాస చట్టం 2013లో న్యాయబద్ధమైన నష్టపరిహారం మరియు పారదర్శకతకు హక్కు యొక్క సెక్షన్ 16తో ప్రకారం మరియు డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ T&AP సర్కిల్ సికిందరాబాద్ వారిచే దాఖలైన అభ్యర్థనపై ఆధారపడి ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ (కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి) యొక్క పర్యవేక్షణ క్రింద, సేకరణలో కలిసివున్న భూముల ప్రభావిత కుటుంబాల సంబంధిత సాంఘిక ఆర్థిక ప్రాజెక్ట్ సర్వే నిర్వర్తించబడి, వారు పునరావాస మరియు పునరావాస (R&R) ప్యాకేజీ కొరకు అర్హులు కారనీ నిర్ధారించబడింది.

సేకరించడానికి ప్రతిపాదించిన భూముల ప్రణాళిక, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గానీ, లేదా కందుకూరు డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో గానీ, ఏ పనిదినంలోనైనా కార్యాలయ వేళల్లో తనిఖీ కోసం అందుబాటులో ఉంటుంది.

సం/-. తహసిల్దార్ మహేశ్వరం మండలం. | సం/- భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి కందుకూరు డివిజన్ | సం/-. అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) రంగారెడ్డి జిల్లా | సం/-. జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా

DIPR RO.NO: 834/LA/PP/Advt/Pub/2026-27


# పోరాటం కమ్యూనిస్టులది.. పరిష్కారం కాంగ్రెస్‌ది

## సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

### కేంద్రం, బిజెపి వైఖరిపై తీవ్ర విమర్శలు

**హైదరాబాద్ (చిక్కడపల్లి) సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** కమ్యూనిస్టుల పోరాటాలపై తనకు ఎంతో అభిమానం ఉందని, రైతు కూలీల సమస్యలపై వారు నిరంతరం పోరాడారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన రైతాంగ పోరాట యోధుడు సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అధ్యక్షతన జరిగిన సభలో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కమ్యూనిస్టులు లేవనెత్తిన సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే పరిష్కారం చూపిందని సీఎం గుర్తుచేశారు. 'దున్నేవాడికే భూమి' సూత్రాన్ని అమలు చేసి, అసైన్డ్ భూము లకు పట్టాలు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని పేర్కొన్నారు. 'పోరాటం కమ్యూనిస్టులది.. ఆ పోరాటానికి పరిష్కారం చూపడం కాంగ్రెస్ పార్టీది' అని వివరించారు. వ్యవసాయ రంగంలోని ప్రతీ అంశంపై నిశితమైన అవగాహన కలిగిన వాకింగ్ ఎన్‌సైక్లోపీడియాగా సారంపల్లిని అభివర్ణించారు. భూమి సారం, నీరు, విత్తనం, పెట్టుబడి, గిట్టుబాటు ధర నుంచి మార్కెటింగ్ వరకు రైతుల సమస్యలను లోతుగా విశ్లేషించడంలో ఆయనతో ఎవరూ పోటీ పడలేరని అన్నారు. అలాంటి గొప్ప రైతు నాయకుడిని కోల్పోవడం తెలంగాణ రైతాంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో హోదా, గుర్తింపు కోరుకోకుండా శ్రమజీవుల కోసం జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు మల్లారెడ్డి అని సీఎం అన్నారు. వామపక్షాలు ప్రజా సమస్యలపై పోరాటాలు చేసిన ప్రతిసారీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు స్పందించి చట్టాల రూపంలో పరిష్కారాలు చూపిస్తాయని గుర్తుచేశారు. ఇందులో ప్రధానంగా రైతు కూలీ సంఘాల పోరాట ఫలితంగానే కనీస వేతన చట్టం అమల్లోకి వచ్చింది. దున్నేవాడికే భూమి చెందాలిఖి అనే నినాదంతో వచ్చిన ల్యాండ్ సీలింగ్ యాక్ట్ ద్వారా దళితులు, గిరిజనులు, ఆదివాసీలకు 24.56 లక్షల ఎకరాల భూమి పట్టాలు అందాయన్నారు. నిరుపేదల నీడ కోసం వామపక్షాలు లేవనెత్తిన డిమాండ్లతో ఇందిరమ్మ ఇండ్ల పథకం, కూలీలకు పని కల్పించేలా జాతీయ ఉపాధి హామీ చట్టం వచ్చాయి. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు స్వామినాథన్ కమిషన్‌ను నియమించడంతో పాటు కరువు తీర్చేందుకు ఆహార భద్రత చట్టాన్ని తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉపాధి కోసం వలస వెళ్లిన వారి ఓట్లను లోపాల పేరుతో తొలగించే యత్నాలు జరుగుతున్నాయని, ఎస్ఐఆర్ వ్యవహారంలో ఎవరూ ఓటు హక్కు కోల్పోకుండా అప్రమత్తంగా ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. ఆరు దశాబ్దాల పాటు మారుమూల గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయి వరకు రైతులు, రైతు కూలీలు, కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాన్ని సర్వం ధారపోసిన మహోన్నత నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి అని అన్నారు. ఈ సభలో రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, సీపీఎం అగ్రనేతలు ప్రకాశ్ కారత్, ఎమ్మెల్యేలు రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగా రెడ్డి, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, సీపీఎం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, సీపీ ఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య, టి. జ్యోతి, ఆర్ఎస్పి రాష్ట్ర కార్య దర్శి జానకి రాములు, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, సీపీఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాదన్న, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోతు రంగారావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.వి. చలపతి రావు, ఎస్‌సీపీ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వనం సుధాకర్, ఎస్‌యుసిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మురహరి పాల్గొంటారు. దివంగత నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి సేవలకు తగిన గౌరవం దక్కేలా, రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతానికి ఆయన పేరు పెట్టే అంశంపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.




సోమవారం రవీంద్రభారతిలో నిర్వహించిన సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, చిత్రంలో మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్, సిపిఎం అగ్రనేత ప్రకాశ్‌కరత్ తదితరులు

# లండన్‌లో ఉద్యోగాలు, వీసాల ఆశతో భారతీయ యువతకు శఠగోపం

## శంషాబాద్ విమానాశ్రయంలో యూట్యూబర్ నందన అరెస్టు

### ఎపిలోని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగింత

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** లండన్ సహా బ్రిటన్‌లోని పలు నగరాలలో మంచి వేతనాలతో కూడిన ఉన్నత ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఇప్పటికే బ్రిటన్‌లో వున్న వారి వీసాలను సుదీర్ఘకాలం పొడిగించే విధంగా చూస్తానని భారతీయ యువతను నమ్మించి వంద కోట్ల రూపాయల కు పైగా వసూలు చేసి బోర్డు తిప్పేసిన లండన్‌కు చెందిన ప్రముఖ యూ ట్యూబర్ ఎన్ఆర్ఐ రమా నందన అలియాస్ నందు, ఊరఫ్ నందూ స్‌ను సోమవారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల కు చెందిన వందలాది మంది నిరుద్యోగులను ఆమె మోసం చేసినట్లు ఆరోపణలు వుండగా దీనిపై ఎపిలోని ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదయ్యింది. ఈ కేసు దరిమిలా ఆమెపై లుకవుట్ నోటీసు జారీ కాగా ఆమె లండన్ నుంచి ఉదయం శంషాబా ద్ విమానాశ్రయానికి వచ్చింది. హైదరాబాద్‌తో పాటు ఎపిలో కొన్ని రోజులు వుండేందుకు వచ్చిన ఆమెను ఇమిగ్రేషన్ అధికారులు లుకవుట్ నో టీసులు వున్న నేపథ్యంలో వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అయితే తనను ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకోవడంపై నందన తీ వ్ర అభ్యంతరం తెలిపారు. తాను ఎవరిని మోసం చేయలేదని, తనపై లేనిపోని అబాండాలు వేస్తున్నారని ఆమె చెప్పగా దీనిని అధికారులు ప ట్టించుకోలేదు. అనంతరం ఆమెను నిర్బంధించి దీనిపై ఎపిలోని ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడి పోలీసు లు వెంటనే శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని, నిబంధనలు పూర్తి చేసి నందనను తమవెంట రోడ్డు మార్గంలో ఎపికి తరలించారు. కాగా నందన అరెస్టుపై పోలీసులు మీడియాతో మాట్లాడుతూ ఎపి, తెలంగాణ సహా అనేక రాష్ట్రాలకు చెందిన యువతను బ్రిటన్‌లో ఉద్యోగాల పేరిట మోసం చేసిందని తెలిరు. ఒక్కో నిరుద్యోగి నుంచి 15 లక్షల రూపాయలు మొదలుకొని 20 లక్షల రూపాయల వరకు వసూలు చేసిందని, ఇదే సమయంలో వీసా పొడిగింపు పేరిట 25 లక్షల రూపాయల వరకు తీసుకుందని పోలీసులు తెలిపారు. ఇందుకోసం నందూస్ యూ ట్యూబ్ పే రిట ఓ ఛానల్‌ను తెలివిగా వాడుకుందని వారు తెలిపారు. అయితే ఎవరికీ ఉద్యోగాలు రాకపోవడంతో పాటు వీసా పొడిగింపు కూడా జరగలేద ని వారు తెలిపారు. దీనిపై గట్టిగా నిలదీసిన వారికి లక్ష నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇచ్చి ఇంతకు మించి ఇచ్చేది లేదని బెదిరించే దని పోలీసులు తెలిపారు. నందనతో పాటు ఆమె భర్త జాగర్లమూడి మధుకర్ కలిసి ఈ గోల్‌మాల్ వ్యాపారాన్ని లండన్ కేంద్రంగా నిర్వహిస్తు న్నారని పోలీసులు తెలిపారు. డెస్టినీ కన్సల్టన్సీ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేసి నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన డబ్బులను లండన్‌లోని సంస్థ బ్యాంకు ఖాతాకు మళ్లించే వారని పోలీసులు తెలి పారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో న మోదైన కేసులో ఎ1గా మధుకర్ ఎ2గా నందన, ఎ3గా వీరి అనుచరుడు మోహన్ రావు వున్నాడని పోలీసులు వెల్లడించారు. పోలీసు కేసు నే పథ్యంలో లండన్‌లో వుంటున్న వీరిని భారత్‌కు రమ్మని కోరగా బేఖాతరు చేశారని, ఈ నేపథ్యంలోనే లుక వుట్ నోటీసు జారీ అయ్యిందని పో లీసులు తెలిపారు. లుకవుట్ నోటీసు నేపథ్యంలో నందన లండన్ నుంచి హైదరా బాద్‌కు రాగా అరెస్టు చేయడం జరగిందని వారు వివరించారు . నందన బాధితుల ఫిర్యాదులపై విచారణ సాగుతోందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నందన భర్తతో పాటు వారి అనుచరులు మోహన్ రావు పట్టుబడాల్సి వుందని పోలీసులు వెల్లడించారు.



పోలీసులు అరెస్టు చేసిన యూట్యూబర్ నందన

# అసెంబ్లీ ముట్టడికి బిజెవైఎం నేతల యత్నం..

## అరెస్టు చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** భూ వివాదాలకు దారితీసిన 22ఎ తో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు కోరుతూ బిజెవైఎం నేతలు సోమవారం ఉదయం అసెంబ్లీని ముట్టడించేందుకు యత్నించా రు. అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఉదయం పది గంటలకు మొదలవ గా అంతకు పది నిమిషాల ముందు గా బిఆర్ఎస్ ఎంఎల్ఎలు నల్ల టి షర్టులు ధరించి అసెంబ్లీలోకి వెళ్లేందుకు యత్నించడం, ఈ సందర్భం గా ఇరువర్గాల మధ్య తోపులాల జరగడంతో అరగంట పాటు శాసనసభ వద్ద ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీంతో బిఆర్ఎస్ ఎంఎల్ఎలనందరిని పోలీ సులు అరెస్టు చేసి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఇది ముగిసిన తరువాత కాసేపటికి ఉదయం 11 గంటలకు బిజెవైఎం నేతలు నాలుగు విడతలుగా అసెంబ్లీ క్యాంటీన్ మార్గంలో గల ప్రవేశ ద్వారం గుండా అసెంబ్లీ లోపలికి దూసుకు



పోయేందుకు యత్నించారు, అయితే బి జెవైఎం నేతలు వచ్చిన వారిని వచ్చినట్లే పోలీసులు అరెస్టు చేసి పాతబస్తీలోని డబీర్‌పురా పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బి జెవైఎం నేతలు పోలీసులతో గొడవకు దిగారు. 40 లక్షల మంది విద్యార్థులకు సర్కారు 15 వేల కోట్ల రూపాయలకు పైగా పీజులు చెల్లించలేదని ఆ పార్టీ నేతలు విమర్శించారు. విద్యా శాఖ మంత్రి లేని ఏకైక రాష్ట్రం తెలంగాణయేనని వారు దుయ్యబట్టారు. ఈ శాఖను సిఎం సొంతం గా చూస్తున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని బిజెవైఎం నేతలు విమర్శించారు. విద్యార్థుల సమస్యను వెంటనే పరిష్కరించాలని. 22 ఎను రద్దు చేయాలని, సర్కారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# జూబ్లీహిల్స్ కారాకారా పబ్ ఘటనపై మూడు కేసులు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), సెప్టెంబరు 7, ప్రభాత వార్త:** జూబ్లీహిల్స్ కారా కారా పబ్‌లో అర్థరాత్రి రెండు వర్గాల మధ్య ఘర్షణకు సంబంధించి పోలీ సులు మూడు కేసులు నమోదు చేశారు. పబ్‌లో గొడవకు సంబంధించి ఒక కేసు, దాడిచేసి గాయ పరిచిన ఘటనపై మరో కేసు, నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా పబ్ నిర్వహించడంపై మూడో కేసు నమోదైంది. ఈ నెల 6న తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో కారాకారా పబ్‌లో రెండువర్గాలు పరస్పరం అసభ్య పదజాలంతో దూషించుకుంటూ గొడవ పడుతున్నట్లు పబ్ మేనేజర్ హరీశ్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పెట్రోలింగ్ సిబ్బంది అక్కడికి చేరుకుని వాగ్వాదానికి దిగిన రెండు వర్గాలను గుర్తించి చెదరగొట్టారు. వాసీం ఖాన్, అఫ్సర్ ఖాన్, సులేమాన్ తదితరులు ఒక వర్గంగా, పవన్, సందీప్ తదితరులు మరో వర్గంగా ఉన్న ట్లు పోలీసులు తెలిపారు. పరిస్థితి మరింత ఉద్రిక్తం కాకుండా ఇరువర్గాలను జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వాసీం ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పవన్, సందీప్, మరికొందరిపై మరో కేసు నమోదైంది. సెప్టెంబర్ 6న తెల్లవారుజామున 3 గంటల సమయంలో దసపల్లా హోటల్ పార్కింగ్ ప్రాంతంలో తమ కారును అడ్డగించి పార్కింగ్ కోన్‌లతో ధ్వంసం చేశారని, తనను, అఫ్సర్ ఖాన్‌ను కారులో నుంచి బయటకు లాగి చేతులతో, కోన్‌లతో దాడి చేశారని వాసీం ఖాన్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో అఫ్సర్ ఖాన్ ముఖానికి రక్తగాయాలతో పాటు తమకు ఇతర శరీర భాగాల్లో గాయాలయ్యాయని, నిందితులు దూషిస్తూ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరించారని తెలిపారు. ఇదిలా ఉండగా, కారాకారా పబ్ నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా నిర్వహించడంపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. పబ్ 8వ అంతస్తులో నిర్వహిస్తున్న ఈ సంస్థ అనుమ తించిన పని వేళలు దాటిన తర్వాత కూడా కొనసాగుతున్నట్లు పోలీసులు తనిఖీల్లో గుర్తిం చారు. దీంతో జనరల్ మేనేజర్ హరీశ్‌తో పాటు పబ్ యజమాని/నిర్వహణ సంస్థపై కేసు నమోదు చేశారు. నిర్ణీత వేళలను ఉల్లంఘించి పబ్‌ను నిర్వహించడం ద్వారా ప్రజాశాంతికి భంగం కలిగే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.

# ప్రణాళికా సంఘం వైస్‌చైర్‌పర్సన్‌గా విజయలక్ష్మి బాధ్యతలు

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్‌పర్స న్‌గా, కేబినెట్ మంత్రి హోదాతో గద్వాల విజయలక్ష్మి శ్రీ సోమ వారం ప్రజాభవన్‌లో పదవీబాధ్యతలు స్వీకరించారు. సోమవారం ప్రజా భవన్ కు విచ్చేసిన గద్వాల విజయలక్ష్మికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఫైల్‌పై విజయలక్ష్మి సంతకం చేశారు. అనంతరం సీఎం ప్రజావాణి హాల్ ను పరిశీలించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరును ఆమె విశ్లేషించారు. ఈ సందర్భంగా గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కానీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కానీ రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్ పర్సన్ పదవికి ఇప్పటి వరకు ఒక మహిళకు అవకాశం లభించలేదని, తొలిసారిగా ఒక మహిళకు ఈ బాధ్యత అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. ఈ అవకాశం నాకు వ్యక్తిగతంగా వచ్చిన గౌరవంగా మాత్రమే చూడటం లేదు. రాష్ట్రంలోని మహిళలకు, ముఖ్యంగా బీసీ మహిళలకు లభించిన గుర్తింపుగా, ప్రోత్సాహంగా భావిస్తున్నాను. పరిపాలనలోనూ నిర్ణయాలు తీసుకునే స్థాయిలోనూ మహిళలకు మరిన్ని అవకాశాలు రావా లనే బలమైన సందేశాన్ని ఈ నియామకం ఇస్తోంది అని తెలిపారు. రాష్ట్రంలో మూడు కీలకమైన పదవుల్లో మహిళలకు, ముఖ్యంగా బీసీ మహి ళలకు అవకాశం కల్పించడం మహిళా సాధికారతకు, సామాజిక న్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. ఈ పదవిని గౌరవంగా కాకుండా బాధ్యతగా భావిం చి ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తానని వివరించారు. విజయలక్ష్మి పదవీ బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ కే కేశవరావు, వి. హనుమంతరావు, మహ్మద్ అలీ షబ్బీర్, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, డాక్టర్ రోహిన్ రెడ్డి, మధుయాస్కిగౌడ్, రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి, పీ. అనిల్‌కుమార్ యాదవ్, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్స్ ఈరవత్రి అనిల్, మెట్టు సాయికుమార్ ప్రభృతులు పాల్గొన్నారు.



రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న గద్వాల విజయలక్ష్మి.


SIR
Special Intensive Revision
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్
(ప్రత్యేక సమగ్ర సవరణ)
జూన్ 25, 2026 నుండి
భారత ఎన్నికల సంఘం

తెలంగాణ ముసాయిదా ఓటర్ల జాబితా
17.08.2026న ప్రచురించబడింది.
క్లెయిమ్‌లు & అభ్యంతరాలు స్వీకరణ దశ ప్రారంభమైంది.
మీ పేరు & వివరాలు జాబితాలో పరిశీలించండి.

ఓటు
V.O.T.E

క్లెయిమ్‌లు & అభ్యంతరాలు
స్వీకరణ దశ 07-10-2026
వరకు పొడిగించబడింది.
ముందు ప్రకటించిన తేదీలు :17.08.2026 -16.09.2026

స్పెషల్ క్యాంపెయిన్
రెండవ దశ: 12-13 సెప్టెంబర్ 2026
మీ బిఎల్‌ఓలు అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు

ఫారం-6 : నూతన ఓటర్‌గా నమోదుకు మరియు డిక్లరేషన్
ఫారం-7 : తొలగింపులకు
ఫారం-8 : సవరణలకు

తుది ఓటర్ల జాబితా ప్రచురణ: 09-11-2026

మీ సందేహాలకు 07.10.2026 లోపు
బూత్ లెవెల్ ఆఫీసర్ (BLO)/ AERO/ERO ని సంప్రదించండి.

Scan here for
ecinet.eci.gov.in
Website: https://voters.eci.gov.in / https://ecinet.eci.gov.in / https://www.eci.gov.in
వివరాలకు: బూత్ లెవల్ ఆఫీసర్‌ను సంప్రదించండి (BLO)/AERO/ERO
CEOTelangana CEOTelangana ChiefElectoralOfficerTelangana CEO_Telangana
వివరాలకు, టోల్‌ఫ్రీ 1950
ఉ: 10:30 - సా:5:00 వరకు

మీ ఓటు.. మీ బాధ్యత.
ఓటర్ల జాబితాలో మీ వివరాలను అప్‌డేట్ చేసుకోండి-పటిష్టమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి

వార్త

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం, అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి.

- బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

# మరణ మృదంగం!

వామ్మో! 'చెవులు బద్దలైపోతున్నాయి. ఇక ఆపుతారా'! అనే మాటలు తరచు వినే రోజులొచ్చేసాయి. శబ్ద వ్యాప్తిలో ఇదో కొత్త తతంగం. పక్కవాడు ఏమనుకుంటాడో అనే మర్యాదకూడా ఉండదు. ఎవడెలా పోతే నాకేంటి? అనే ధోరణి వచ్చేసింది. అదే ధోరణి ఇప్పుడు ఓ నిండుప్రాణాన్ని మింగేసింది. పట్టణాల్లో ఏ పండుగో, మతపరమైన వేడుకలో జరిగినప్పుడు డిజె సౌండ్‌లు విపరీతంగానే వినిపిస్తుంటాయి. నిజానికి ఇలాంటి కాలుష్యాన్ని అరికట్టే పరిధి పోలీసులకే ఉన్నందున పోలీసుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. మళ్లీఇప్పుడు వినాయక చవితి సందర్భంగా పందిళ్లు, సందళ్లు, తప్పవు. కొంత మంది వీటిని ఆహ్లాదంతో ఆహ్వానించినా, మరికొంత మంది శబ్దకాలుష్యాన్ని భరించలేక చెవులు మూసుకుంటారు. ఈ శబ్దకాలుష్యానికి పరిమితులుంటాయి. వీటిని పబ్లిక్ న్యూసెన్స్‌గా భావించే పరిస్థితి రానీయకూడదు. ఎంతో మంది అనారోగ్యానికి గురవకుండా ఆపడానికి ఇలాంటి విపరీత శబ్దసంకేతాలు మనిషి ఆరోగ్యానికి చేటు తెస్తుంటాయని వైద్య నిపుణులు చెబుతుంటారు. ఒక్కొక్కప్పుడు గుండెపోటుకు దారి తీస్తుంది. తాజాగా అలాంటి సంఘటన జరిగింది. నిజానికి ఆ శబ్దాలు విన్నంతసేపూ ఎవరికీ అవి మరణ మృదంగపు శబ్దాలు కాకూడదని ఆశిద్దాం. కానీ ఎక్కడైనా ప్రాణం పోయిన ఉదంతాలు తారసపడినప్పుడు మాత్రమే ఆ శబ్దాల భయంకర వికృత స్వభావం అర్థమౌతుంది. జనాన్ని ఒక్కోసారి ఆనందడోలికల్లోముంచెత్తే శబ్ద భావతరంగాల వికృత రూపం సామాజిక స్పృహకు అందని విషయం. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో డిజె ధ్వని ఒకరిని గుండెపోటుకు బలి చేసింది. శనివారం రాత్రి సిటీలోని రాంనగర్ వద్ద నిర్వహించిన గణేష్ ఆగమన్ కార్యక్రమంలో 18ఏళ్ల యువకుడు ఉన్నట్టుండి కుప్పకూలాడు. జనం ఉత్సాహభరితంగా ఊగిపోతూ పక్కన హఠాత్తుగా పడిపోయిన ఆ యువకుడ్ని పట్టించుకోలేకపోయారు అటు తన్మయత్వంలో గంతులేస్తూ పక్కన జరిగే విషయాలను పట్టించుకోలేని సామాజిక చైతన్యం మనది. కమ్మని గొంతుతో శృతియుక్తంగా పాడే పాటలు ఎన్నైనా ఎంత సేపయినా వినవచ్చునేమో! కానీ కర్ణకఠోరం గా ఉండే డ్రమ్ముల బీభత్సాన్ని వాటి నుంచి జనించే ధ్వనిని తట్టుకోవడం పెద్ద తరానికి అంత వీలైన పరిస్థితి కాదు. ఆధునిక సంగీత వాయిద్యాలు, పాశ్చాత్య పోకడలు జతకూడి 'శబ్దహింస'కు పాల్పడుతున్నాయంటే అతిశయోక్తి కానేరదు. డ్రమ్ముల మోతే కాదు మైకుల హోరు టపాసుల జోరు, యువకులు చిందులు వేస్తూ గోల చేయడం ఇవన్నీ శబ్దతీవ్రతను పెంచేవే. ఆయా మండపాల చుట్టుపక్కల ఉండే నివాస భవనాల్లో జీవిస్తున్న వారు ఈగగ్గోలు వినలేక చెవులు మూసు కున్నా తలపులు వేసుకున్నా రాత్రిళ్లు నిద్రపట్టే పరిస్థితి లేదు. డిజెసౌండ్ సిస్టమ్స్ మోత మరీ ఇబ్బంది కలిగిస్తోందనుకుంటే ఆ వెనుక వాయిద్యాల గోల మరింత చీకాకు కలిగిస్తోంది. ఇలాంటి ఆటపాటలకు, వినిపిస్తున్న శబ్దాలకు కూడా పరిమితులున్నాయి. వాటిని పాటించకపోవడం వలనే కొంత అసౌకర్యం కలుగుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో నిబంధనల మేరకు పాఠశాలలు, పారిశ్రామికవాడలు, జనావాస ప్రాంతాలు, ఆసుపత్రులు ప్రార్థనాస్థలాల వద్ద 'ధ్వని' ఏ మేరకు ఉండవచ్చో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలున్నా పాటించేటట్లు చూడాల్సింది స్థానిక పోలీసులే. వారు ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా 'డిజె' కార్యక్రమ నిర్వాహకులు ఆడింది ఆట, పాడింది పాటే. ఎన్ని నిబంధనలున్నా ప్రస్తుత సిటీల్లో రెట్టింపు ధ్వని కాలుష్యం జనాన్ని బెంబేలెత్తిస్తోంది. 'డిజె'ల వాయిద్యాల నుంచి 100డిసిబెల్స్ వరకు ధ్వని వెలువడచ్చు కానీ 150 నుంచి 200 డెసిబెల్స్ వరకు ధ్వని తరంగాలు జనం మీద ప్రభావం చూపిస్తున్నాయి. బోనాలు, గణేష్, దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఈ బాపతు కార్యక్రమాలు జరుగుతుండటం పరిపాటి. కానీ వాటిని నిర్దేశిత రూపంలో పరిమితంగా పాటించడంలోనే అసలు ఇబ్బంది తలెత్తుతోంది. ఇలాంటి పరిస్థితులు ఒక్క హైదరాబాద్ సిటీకే కాదు దేశమంతటా ఉన్నాయి. పల్లెటూర్లకి వ్యాపించాయి. అయితే గ్రామాల్లో అయితే పెద్దలు,పెత్తందార్ల నియంత్రణ ఉంటుంది. కనుక కాస్త ఫర్వాలేదు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నివాసప్రాంతాల్లోపగటి పూట 55 డెసిబుల్స్, రాత్రిపూట 45 డెసిబుల్స్ మించకూడదు. వైద్యశాస్త్ర ప్రకారం 85 డెసిబుల్స్ దాటితే వినికిడిలోపం వస్తుంది. 100 డెసిబుల్స్ దాటితే గుండె వేగం పెరుగుతుంది. రక్తపోటు, బ్రెయిన్ స్ట్రోక్‌కు కూడా అవకాశముంది. పసిపిల్లలు, వృద్ధులు,హృద్రోగస్తులకు ప్రాణాంతకమే. ఆ మధ్య ఉత్తరప్రదేశ్‌లో 140 కోళ్ల డిజె శబ్దానికి గుండెపోటుతో చనిపోయాయని పోస్ట్ మార్టం నివేదికలో తేలింది. మూగజీవాలకు కూడా కీడు తెచ్చే శబ్దాన్ని మనుష్యులు తట్టుకోగలరనుకుంటే అది హాస్యాస్పదమే అవుతుంది. రాత్రి పది గంటల తర్వాత భక్తి పారవశ్యంతో చేసే భజనలకూ నియంత్రణ ఉంది. మామూలు లౌడ్‌స్పీకర్లు వాడకూడదు. పక్కనే చంటాడు గుక్కపెట్టి ఏడుస్తున్నా చీకాకుపడే మనం అంతంత ధ్వని కాలుష్యాన్ని ఎలా తట్టుకోగలంఅనే ఉద్దేశంతోనే ఇలాంటి కార్యక్రమాలకు అనుమతి అంశం పోలీసులకు అప్పగించారు. 100 డెసిబెల్స్ కన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న డిజె సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం తప్పనిసరి. 'డిజె' శబ్దాలు వినోదపు హద్దులుదాటి అంతిమయాత్రకు ఆహ్వానం పలుకుతోందని గుర్తించినప్పుడు వాటి నియంత్రణ, నిషేధంపై పూర్తి అధికారం పోలీసులకు ఇవ్వడం సర్వ మానవ శ్రేయస్సుకే. సంప్రదాయ వాయిద్యాలతో చేసుకునే వేడుకల్ని ప్రోత్సహించడం సర్వసమ్మతం కాగలదు.

మంచి ధానుష్కుడు వదిలిన బాణం ఒకర్ని చంపుతుంది. కాని అరాచక రూపంలో ఉన్న మేధావి ఆలోచన దేశాన్నంతటిని నాశనం చేస్తుంది.



చాణుక్యుడు

శాస్త్రంలో అపార పరిజ్ఞానంగల మేధావి కఠిన పదాలను అతి తక్కువగా ప్రయోగిస్తాడు. అల్పజ్ఞాని మాత్రం అలాంటి పదాలపై మక్కువ చూపుతాడు.



హెర్మన్ మెల్‌విల్

## ప్రజావాక్కు



### మొక్కలకు ప్రాధాన్యతను ఇద్దాం!

ప్రస్తుతం నేటి ఆధునిక యుగంలో ప్రతీరోజూ కాలుష్యంతో పోరాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అనుభవిస్తూ, మొక్కల అవసరం తెలిసి కూడా వాటిని విచక్షణారహితంగా కొట్టేస్తున్నారు. రోడ్లువేస్తున్నారని, కాలువలు కడుతున్నారని, ఇతరత్రా అభివృద్ధి పనుల పేరిట వృక్షాలను నరికివేసున్నారు. వాటిస్థానంలో మరో చోటనైనా కొత్త మొక్కలు నాటడం లేదు. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితి రావడానికి కూడా ఇదే కారణం అని నిపుణులు చెబుతున్నారు. మనకు, భవిష్యత్తు తరాలకు మొక్కల అవసరం ఉందన్న సంగతి గ్రహించాలి. పచ్చదనం లేకపోతే మనుగడ లేదన్న విషయాన్ని అందరం గుర్తించి మొక్కలు నాటడానికి ప్రాధాన్యం ఇద్దాం.

- దాసం వెంకటరెడ్డి,బెంగుళూరు

### పెరిగిపోతున్న అత్యాచారాలు

ఆడవారు కనిపిస్తే చాలు,కనీసమానవత్వం కూడా లేకుండా కొందరు అత్యాచారాలకు పాల్పడుతున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా కూడా చూడకుండా ఇలాంటి దారుణాలకు పాల్పడటం చాలా బాధాకరం. ఈ మధ్య అర్ధరాత్రి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న మానసిక వికలాంగురాలిపై అత్యాచారం చేయబోయిన వ్యక్తిని కుక్కలు అడ్డుకుని ఆమెను కాపాడాయి. కనీసం మూగజీవాలకు ఉన్న సంస్కారంకూడా ఇలాంటి పనులకు పాల్పడేవారికి లేకపోవడం సిగ్గుచేటు. ఆడవారిని తల్లిలా, సోదరిలా భావించే మనస్తత్వం ప్రతి ఒక్కరిలో పెరగాలి. చిన్నప్పటి నుంచే ఆడవారిని గౌరవించే సంస్కారం పెరగాలి. ఆడవారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. సమాజంలో ఇలాంటి ఘటనలు తగ్గాలంటే ప్రతి ఒక్కరూ తమ ఆలోచనల్లో, ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు!

2026-27 ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో భారత ఆర్థికవ్యవస్థ వృద్ధిరేట్ 7.8శాతం అనిప్రభుత్వం చెపుతున్నవేల భారత ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేసిన సుభాష్ చంద్ర గారూ అది అంత వట్టిదే అని చెప్పడం ఆర్థికవ్యవస్థలో,లెక్కలోఉన్న డొల్లతనం బయటపడినట్టు అయింది. గతంలో పోయిన ఏడాది మొదట 86 లక్షల కోట్లు అని ఇదే కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఆ 86 కాస్త 80కి తగ్గిపోయింది.

-భారత అవినాష్, జనగామ

### బానిస ఉద్యోగాల సృష్టి మానుకోవాలి

రాష్ట్ర సచివాలయాలలో క్రియాశీలక పదవులలోనున్న ఐ.ఏ.ఎస్.అధికారులు దిగువస్థాయిలో అత్యంత హీనాతిహీనమైన, అవమానకరమైన ఉద్యోగాలు చేస్తున్నకాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల బాగోగులు అస్సలు పట్టించుకోరు. వారికి రావలసిన జీత భత్యాలు సకాలంలో విడుదల చేయరు, వారికి హక్కులేమీ లేకుండా నిబంధనలు తయారు చేస్తుంటారు. వారుకూడా అందరితో సమానంగా సమయపాలనలోగాని మరియేయితరమైన విషయాలలోగాని బితుకుబితుకుమంటూ పనులు చేస్తుంటారు. కాని తోటిరెగ్యులర్ ఉద్యోగులకుగాని, పై అధికారులకుగాని కనీస కనికరంకూడా ఉండదుకదా! బానిసలుగా చూస్తుంటారు. అంతేకాకుండా ఈఉద్యోగాలు కల్పించి తక్కువ వేతనంతో ఎక్కువ పనులు చేసుకోవచ్చుననే సలహాలు రాజకీయ నాయకులకు ఇచ్చేవారు కూడా ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లవడం బాధాకరం. ఈపోస్టులకు నిరుద్యోగులలో పోటీ పెట్టి దిగువస్థాయి అధికారులు పై అధికారుల పేరు చెప్పి లంచాలు దండుకోవడం కూడా చేస్తున్నారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### నిత్యానందను ఇప్పుడైనా అరెస్ట్ చేయండి

మన ప్రభుత్వాలకు నేరస్తులను పట్టుకోవటంచేతకాదు. చాలా మంది ఆర్థిక నేరస్తులు ప్రజాధనం లూటీ చేసి ఇతరదేశాలకు మకాం ఎత్తేస్తున్నారు. ఆదేశం చట్టాలకు లోబడి ఈనేరస్తులను మనదేశానికి తీసుకరావటం మనవాళ్ళు చేయలేకపోతున్నారు. అందువలన ఆర్థిక నేరస్తులు,అత్యాచారం, హత్యలు చేసినవాళ్లు ఇతరదేశాలకు పారిపోతున్నారు.అలాంటి వారిలో నిత్యానందస్వామి ఒకడు. గతంలో కొన్నికేసుల్లో అరెస్ట్ కాబడ్డాడు.అయితే ఒక మైనర్ బాలికను రేప్‌చేసిన కేసులో అరెస్ట్ కాబడకుండా, దేశంనుండి పారిపోయి ఒక చిన్న ద్వీపం కొనుక్కొని, సపరేట్ దేశంగా సృష్టించుకొని, అక్కడే కొంతకాలం నుండి ఉంటున్నాడు. వీడిని మనవాళ్ళకు అరెస్ట్ చెయ్యటం చేత కాలేదు. మరి ఇపుడైనా ఆ నేరస్తుడిని అరెస్ట్ చేస్తారా !

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### ఆసుపత్రి సిబ్బంది స్పందించాలి

వివిధ రకాల అనారోగ్య సమస్యల దృష్ట్యా ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులను ఆసుపత్రి సిబ్బందిసకాలంలో స్పందించి వెంటనే వైద్యం అందేలాచూడాలి. కొన్ని ఆసుపత్రులలో కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యపు సమాధానాల వలన రోగులు చనిపోయే అవకాశాలున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల వైపునడిచేరోగులకు అందించే వైద్యంలో నిర్లక్ష్యం చేయవద్దు.

-మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన వి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్ (e-mail: editpage@vaartha.com)

# సర్! ఇదెక్కడి న్యాయం?

ప్రజలల్లో నలుగుతున్న అసలు సమస్యలు 'సర్' మాదిరి పరిష్కరించటానికి పూనుకుంటే ఎంత బాగుండేది? చట్టసభలల్లోని ప్రజా ప్రతినిధులు నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తున్నారా? ఏమో తెలియని పరిస్థితి. ఇదివరకు శాసన సభలో, పార్లమెంటు సమావేశాలూ కనీసం 'అబ్బా ఇన్ని రోజులా' అన్నట్లు జరిగేవి! ఇప్పుడు సమావేశాలు చిటికెలోనే అయిపోతున్నాయా అనుకొనే పరిస్థితి వుందని బుద్ధిజీవులు అంటున్నారు! ప్రస్తుతం సర్ నోటీసుల పర్వం సాగుతున్నది! 60లక్షల మందికి నోటీసులు అందటంతో హైద్రాబాద్ లాంటి నగరంలో కొన్నిచోట్ల నుంచి 'ఏనామలి లిస్ట్' బయట పెట్టాలనే ఆందోళన పెరుగుతున్నది! లిస్టులు బయటపెట్టే ఆందోళన కొంతమేర తగ్గవచ్చు! దానితో లిస్టులు తీసుకొనేవారు (బియల్ఓలు ఇస్తారు) ఏయే కారణాల చేత నోటీసులు ఇస్తున్నారు అని తెలుసుకొనే అవకాశం వుంది! ఆ మధ్య ఒక పెద్ద మనిషి 'జోక్'గా 'ఈ నోటీసులు విడాకుల నోటీసులు ఇచ్చినట్లు వుంది' అని అన్న జోక్ వెనక బాధ గూడుకట్టుకొని వుంది.



రావులపాటి సీతారాంరావు

ఈ దేశంలో పుట్టి, బ్రిటిష్ వారి పాలన నుంచి విముక్తి కావాలని పరితపించిన ఈ దేశ ప్రజలు స్వాతంత్ర్యం తెచ్చుకున్న తర్వాత, 'ఓటు మా హక్కు' అని భావించి, ఎన్నికలు జరిగిన మొదటి సంవత్సరాలలో పండుగ వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకొని నిజమైన ప్రజాస్వామ్యానికి పురుడు పోసారు! ఆ ఫలాలు అనుభవిస్తున్న తరుణంలో పాలకులు తాము ఎన్నుకున్న ప్రజా ప్రతినిధులు చట్టాలు తమను సంప్రదించో, సంప్రదించకుండానో చేసినా పట్టించుకోలేదు! ఓటును రామబాణంగా, అయిదేళ్ళకొకసారి వినియోగించుకుంటున్నారు! పుట్టిన తర్వాత చట్టాలు పెట్టిన గడువు తర్వాతనే ఓటర్లు అయ్యారు! ఆ ఎన్నికల మొదటి రోజుల్లోనే ప్రజాస్వామ్య పరిధిలో ప్రభుత్వాలు నడుపుతున్న పాలకులూ అధికారులే, నిజమైన ఓటర్లుగా తమను గుర్తించారు! ఇన్నేళ్ళ తర్వాత 'సర్' అంటూ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)మా ఓటును మేమే కాపాడుకోవాల్సిన పరిస్థితిని ఏర్పరిచారు! దొంగ ఓట్లు వున్నవాళ్ళను, లొసుగులతో ఓటు హక్కు పొందిన వారిని, ఒకటికి మించి ఓట్లు వున్నవారిని,దేశంలో అనేక చోట్ల ఓట్లు వున్నవారిని, ప్రక్క దేశాల్లోంచి వచ్చి మోసం చేసి ఈ దేశ ఓటర్లుగా నమోదు కాబడ్డ వారిని ఏరేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది,ఎలక్షన్ అధికారులది! దానికోసం మేము నిజమైన ఓటర్లం ఎన్నో ఎన్నికలలో ఓట్లు వేసి గర్వంగా ఈ దేశ ఓటర్ని అని తలెత్తుకొని తిరుగుతున్న మేము ఇప్పుడు మీరు అందజేసిన ఫారాలను నింపి మేము నిజమైన ఓటర్లమని మీ ముందు నిరూపించుకోవాల్నా? ఇదెక్కడి న్యాయం? దాబుసరిగా పాలనా వ్యవస్థలను ఎన్నో పెట్టుకొని సర్,సర్ మా ఓటు నిర్ధారించండి సార్! అని మీ చుట్టూ తిరగాల్నా? మేము కట్టిన పన్నులతో మమ్మల్నే 'ఓటు దారు'గా నిరూపించుకోమని నిబంధనలు పెట్టారా? మీ 2002 సం॥తో మాకేం సంబంధం! ఆ తర్వాత జరిగిన అయిదు ఆరు జనరల్ ఎన్నికలలో అసలు సిసలైన ఓటర్లుగా వచ్చి మా ఓటు మేము వేసుకున్నాం కదా! నిందితులను, నేరస్థులను ఏదైనా నేరంలో పట్టుకొని మీరిచ్చిన ఈ సూచనతో పోలీసు వారు ఏ నిబంధననో ఉటంకిస్తూ (ఇప్పటికీ చేస్తునే వున్నారు) మమ్మల్ని క్యూలల్లో పోలీసు స్టేషన్ల ముందు నిలబెట్టి ఏదో నేరం నెపంతో ఫారాలు ఇచ్చి వివరాలు నమోదు చేసుకొనే వెసులుబాటు చిద్విలాసంగా వాడుకోవచ్చు గదా! ఈ ప్రభుత్వాలూ ఈ అధికారులూ ఎందుకు? వారు సేకరించాల్సిన వివరాలు మేము యివ్వాల్నా? ఇదేమి పాలన? మరి మీరెందుకు? కేవలం మామీద లేనిపోని చట్టాలను ఉటంకిస్తూ మామీద అధికారం చెలాయించటానికా? 'సర్' చక్కగా కుదిరింది! మేము మీ చుట్టూ 'సర్, సర్' అంటూ తిరగాలనే కదా మేము జీతాలు ఇస్తూ మా మీద పెత్తనం కోసం మిమ్మల్ని అధికారులుగా, పాలకులుగా చేసింది! చట్టాలు మా సౌకర్యం కోసం చేసారు! చేసేవాళ్ళు వాళ్ళ సౌకర్యాలు చూసుకోవటం లోనే నిమగ్నులయ్యే పరిస్థితిని మేమే కల్పించాం! మాకు భలేగా బుద్ధి చెబుతున్నారు! ఓటు లేకపోతే మాకు పూట గడవకుండా ఏమీ వుండదు! ఓటు



మాకెందుకు అని అసలైన ఓటర్లకు చిరాకు తెప్పించే ప్రయత్నంలో వున్న మేము ఏమీ అనలేం! మీరు చట్టబద్ధంగానే పనిచేస్తున్నామని ఒక సెక్షన్ చూపిస్తారు! కోర్టులు గూడా ఆ చట్టాలు వున్నాయి కదా! దాని ప్రకారం నడవండి అని 'న్యాయం'గా తీర్పు చెప్తారు! అంతేగా! అయితే చట్టాల వెనుక 'స్పిరిట్' ను చూసి మాట్లాడే కొందరు మాజీ ఎలక్షన్ కమీషనర్లు వున్నారు. వారిలో అశోక్ లావాసా అనే మాజీ ఎలక్షన్ కమీషనర్ ఏదో సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో విషయాలు ఈ సందర్భంగా విశ్లేషించారు! ఆయన చిన్న వాక్యంలో పెద్దమాట చెప్పారు. 'సర్' చట్ట సమ్మతంగానే చేస్తుండొచ్చు కానీ ఇది మాత్రం న్యాయం కాదు! ఆ ఒక్క మాట చాలు దేశంలోని నిజమైన ఓటర్ల బాధ ఘోష బహిర్గత పర్చేందుకు! అంతేకాదు ఇప్పుడు జరుగుతున్న ఈ 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' బలమున్నవాడిదే హక్కుగా ఉదహరించవచ్చు అని గూడా నిక్కచ్చిగా చెప్పారు! స్టాట్యుటరీ ఇనిస్టిట్యూషన్లు, రాజ్యాంగ సంస్థలు, ప్రభుత్వాలు సడెన్గాగా 'బలమున్న వాడిదే రాజ్యం' అన్న ధోరణి ప్రదర్శించటం వల్ల సామాన్యులు కలవరపడే పరిస్థితి ఏర్పడింది!. చట్టాలు అమలు పర్చాల్సిన సంస్థలు, ప్రస్తుత పరిస్థితులలో వారు అమలు చేస్తున్నదే చట్టం అని చెబుతుంటే సామాన్యుడు ఏం చేయగలడు? దానికి ఉదాహరణ ఈ 'సర్' అమలు చేసే విధానమే! స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ధర్మబద్ధంగా అమలు విధానాన్ని రూపొందించుకోకుండా వారిష్టమొచ్చిన ప్రొసీజర్ను అవలంబిస్తూ లక్షల కొద్ది ఈ దేశ జనాలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు ఆ ప్రొసీజర్ను జ్యుడిషియరీ ఒప్పుకోవటంతో నిజమైన, ధర్మ బద్ధంగా ఓటు హక్కును ఏనాడో పొందినవారు ఆ అధర్మ ప్రొసీజర్ను పాటించలేక సతమతమవుతున్నారు. పైగా కొందరు రాజ్యాంగం పేరుతో రాజకీయులనే సపోర్టు చేస్తున్నప్పుడు ఎవరు ఏం చేయగలరు? చట్టాన్ని ప్రజలకనుకూలంగా అన్వయిస్తూ చెప్పేదే న్యాయంగా భావించే మేధావులూ,పాలకులూ న్యాయాధీశులు కనుమరుగవుతున్నారా? కేవలం చట్టంలోని అక్షరం అమలు చేయటం కాదు చట్టం వెనుకవున్న 'స్పిరిట్'ను అర్థం చేసుకొని అమలు చేసేదే న్యాయం! సామాన్యులు దానినే ధర్మంగా భావిస్తారు! 13 కోట్ల పేర్లు ఓటర్ల లిస్టులోంచి తొలిగించటం గమనించిన వారు ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించటం మానరు! వారిని ఎందుకు ఇలా తీసేస్తున్నారో ఎవరూ చెప్పేప్రయత్నం చేయటం లేదుకదా! ప్రస్తుతం 33శాతం ప్రజలు ఓటువేసే పరిస్థితి లేదు! 'సర్' పేరుతో అనవసరపు ఆదుర్దాను ఎలక్టోరల్ రోల్స్ సరిచేసే పేరుతో ఎన్నో ఏళ్ళ నుంచి ఈ నికార్సయిన ఓటర్లుగా వున్నవారికి కూడా బి.పి. తెప్పించే పరిస్థితి ఎందుకు దాపురించింది? ఓట్ల రివిజన్ కొత్తేమీ గాదు! స్వతంత్రం తర్వాత ఒకటి రెండుఎన్నికల తర్వాత రివిజన్లు ప్రభుత్వాలు, ఎలక్షన్ కమీషన్లు జరిపేవి! రాజకీయాలు అప్పట్లో నేరుగా వుండేవి, రాజకీయ నాయకుల ధోరణి సామరస్యంగా వుండేది! ఇప్పుడు మార్పులు సంభవించటం మంచికో చెడుకో సహజమే కదా! ప్రజలల్లో నలుగుతున్న అసలు సమస్యలు 'సర్' మాదిరి పరిష్కరించటానికి పూనుకుంటే ఎంత బాగుండేది? చట్టసభల్లోని ప్రజా ప్రతినిధులు నిజాయితీగా తమ విధులు నిర్వహిస్తున్నారా? ఏమో తెలియని పరిస్థితి. ఇదివరకు శాసన సభలో, పార్లమెంటు సమావేశాలూ కనీసం 'అబ్బా ఇన్ని రోజులా' అన్నట్లు జరిగేవి! ఇప్పుడు సమావేశాలు చిటికెలోనే అయిపోతున్నాయా అనుకొనే పరిస్థితి వుందని బుద్ధి జీవులు అంటున్నారు! ప్రస్తుతం సర్ నోటీసుల పర్వం సాగుతున్నది! 60లక్షల మందికి నోటీసులు అందటంతో హైద్రాబాద్ లాంటి నగరంలో కొన్నిచోట్ల నుంచి 'ఏనామలి లిస్ట్' బయట పెట్టాలనే ఆందోళన పెరుగుతున్నది! లిస్టులు బయటపెట్టే ఆందోళన కొంతమేర తగ్గవచ్చు! దానితో లిస్టులు తీసుకొనేవారు (బియల్ఓలుఇస్తారు) ఏయే కారణాల చేత నోటీసులు ఇస్తున్నారు అని తెలుసుకొనే అవకాశం వుంది! ఆ మధ్య ఒక పెద్ద మనిషి 'జోక్'గా 'ఈ నోటీసులు విడాకుల నోటీసులు ఇచ్చి నట్లు వుంది' అని అన్న జోక్ వెనక బాధ గూడుకట్టుకొని వుంది. ●

# ప్రతి పౌరుడు బాధ్యతతో మెలిగితే అంతా అభివృద్ధివైపే

వై. సంజీవ కుమార్

సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు మాత్రమే కృషి చేస్తే సరిపోదు. దేశంలోని ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, నిజాయితీగా నిర్వర్తించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ఒక కుటుంబం బాగుపడటానికి కుటుంబ సభ్యులందరి సహకారం అవసరమైనట్లే, ఒక సమాజం, ఒక రాష్ట్రం, ఒక దేశం అభివృద్ధి చెందడానికి ప్రతి ఒక్కరి బాధ్యతాయుతమైన ప్రవర్తన అవసరం. ప్రస్తుతం మనిషి జీవితంలో స్వార్థం పెరుగుతోంది. 'నేను బాగుండాలి, నా కుటుంబం మాత్రమే బాగుండాలి, నాకు మాత్రమే ప్రయోజనం కలగాలి' అనే ఆలోచనలతో కొంతమంది తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం తప్పుడు మార్గాలను ఎంచుకుంటున్నారు. చిన్న స్థాయిలో జరిగే ఈ తప్పులు ఒక్కొక్కటిగా పెద్ద సామాజిక సమస్యలుగా మారుతున్నాయి. అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం, దురలవాట్లు, ప్రజా ఆస్తులపట్ల నిర్లక్ష్యం వంటి వాటి ప్రభావం చివరకు సమాజం మొత్తం పైన, దేశంపైన పడుతుంది. బాధ్యత అనే భావన చిన్నతనం నుంచే పిల్లల్లో పెంపొందాలి. తల్లిదండ్రులుపిల్లలకు కేవలం చదువు, ఉద్యోగం, ఆస్తి సంపాదన గురించి మాత్రమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణ, నిజాయితీ, ఇతరుల పట్ల గౌరవం,సమాజం పట్ల బాధ్యతవంటి అంశాలను నేర్పాలి. తల్లిదండ్రులు పిల్లలకు ఆదర్శంగానిలవాలి. పెద్దలు ఎలా ప్రవర్తిస్తారో పిల్లలు కూడా అదే విధానాన్ని అనుసరించే అవకాశం ఎక్కువ. అందుకే కుటుంబంలోనే బాధ్యతాయుతమైన జీవన విధానానికి పునాది వేయాలి. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. విద్యార్థులకు పాఠ్యాంశాలనుబోధించడం మాత్రమే ఉపాధ్యాయుల బాధ్యత కాదు. వారిలో మంచి ఆలోచనా విధానం, క్రమశిక్షణ,సామాజిక బాధ్యత, మానవతా విలువలను పెంపొందించడం కూడాఅవసరం. వైద్య వృత్తి మానవ జీవితంతో ముడిపడి ఉంటుంది. రోగికి సరైన వైద్యం అందించడం, అవసరమైన సమాచారాన్ని తెలియజేయడం, రోగి పరిస్థితిని అర్థం చేసుకోవడం,మానవతా దృక్పథంతో వ్యవహరించడం వైద్యులప్రధానబాధ్యత. వైద్య సేవలను కేవలం వ్యాపారంగాకాకుండా సేవా దృక్పథంతో అందించినప్పుడు వైద్య రంగంపై ప్రజల విశ్వాసం మరింత పెరుగుతుంది.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేప్రతి పౌరుడి సమస్యను అధికారులు బాధ్యతగా స్వీకరించాలి. ప్రజల వినతులను అనవసరంగా ఆలస్యంచేయకుండా, నిబంధనల ప్రకారం సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేయాలి.ఇచ్చిన ఫిర్యాదులో లోపాలుంటే వారికి వెంటనే తెలియజేయాలి. ఒక చిన్నఅధికారి తీసుకునేసరైన నిర్ణయం ఒక కుటుంబానికి ఎంతో మేలుచేయవచ్చు. ఒకరి బాధ్యతాయుతమైన ప్రవర్తన చుట్టూ ఉన్న పది మందిని ప్రభావితం చేయవచ్చు.బాధ్యతే అభివృద్ధికి పునాది దేశాభివృద్ధి అనేది కేవలం పెద్ద పెద్ద భవనాలు, రహదారులు, పరిశ్రమలు నిర్మించడమే కాదు, ప్రజల ఆలోచనా విధానం మారడం యువతలో క్రమశిక్షణ పెరగడం, సమాజంలో పరస్పర గౌరవం పెరగడం కూడా అభివృద్ధిలో భాగమే. ●

# అక్షరంతోనే అందమైన ప్రపంచం ఆవిష్కృతం



సుంకవల్లి సత్తిరాజు

చదువును మూడవ నేత్రంగా మన పెద్దలు అభివర్ణించేవారు. చదువుకోవడానికి నాడు అడుగడుగునా ఎన్నెన్నో అవాంతరాలు ఎదురయ్యేవి. చిన్న చిన్న వృత్తులు చేసుకుంటూ బ్రతుకును భారంగా వెళ్ళదీసే నాటి రోజులు పోయాయి. నోట్లో అక్షరం ముక్కలేకపోయినా ఏదో ఒకవిధంగా బ్రతికే రోజులు గతించాయి. అక్షరమే సమస్తంగా మారిన వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో అక్షరం అందరికీ అత్యవసరంగా మారింది. ఈ ఆధునిక ప్రపంచ గమనంలో అక్షరం లేకపోతే మనుగడ సాగించే రోజులుపోయాయి. అక్షరమే ప్రపంచాన్ని నడిపించే నిజమైన ఇంధనం. అక్షరం విలువ తెలుసుకుని, అక్షరాలు దిద్ది, పుస్తకాలను చదివి, కలం చేత బట్టి, సమాజాన్ని అవగతం చేసుకుని, వివిధ రంగాలను అభివృద్ధి చేస్తూ, బ్రతుకు దెరువుకు, సమాజ వికాసానికి ఉపయోగపడుతున్న విద్యావంతులను, యువతను ఈ సందర్భంగా ప్రశంసించాలి. అక్షర జ్ఞానం లేని రోజులను తలచుకోవడం కంటే గతాన్ని వదలి, వర్తమానంలోజీవిస్తూ, సౌకర్యవంతమైన, అర్థవంతమైన, వివేకవంతమైన ప్రపంచ నిర్మాణానికి విద్యావంతులు కృషి చేయాలి. అక్షర జ్ఞానం పెరిగి, మేథస్సు వికసించి, సాంకేతిక విప్లవం కొంగొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో ప్రపంచమే ఒక చిన్న గ్రామంగా మారిపోయింది. సుదూర తీరాలు మన చెంతకు చేరుతున్న అనుభూతి కలుగుతున్నది. ఎన్నో కష్టాలను అవలీలగా అధిగమిస్తున్నాం. అటవిక సంస్కృతి నుండి ఆధునిక సంస్కృతి వరకు పరివర్తన చెందిన మానవ గమనంలో 'అక్షరం' కీలక పాత్ర వహించింది. అజ్ఞానాన్ని తరిమింది. ఆధునిక ప్రపంచాన్ని ఆవిష్కరించింది. అక్షరమనే శక్తివంతమైన ఆయుధాన్ని వినియోగించి,ఇంకా అభివృద్ధికి దూరంలో ఉన్న వెనుకబడ్డ దేశాలను, ప్రాంతాలను ముందుకు నడిపించాలి. అక్షరంలోనే అనంత విశ్వం ఇమిడి ఉంది. ప్రపంచం పలురంగాల్లో వేగంగా దూసుకుపోతున్న వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో ప్రతీ ఒక్కరికీ అక్షర జ్ఞానం ఆవశ్యకం. ఉపాధిని చూపించే విద్య అవసరం. అక్షరంతోనే అవగాహన సాధ్యపడుతుంది. అందుకే అక్షరాస్యత నేడు అధిక ప్రాధాన్యత సంతరించుకున్న అంశంగా మారింది. ప్రపంచ పరిణామాలను అవగాహన చేసుకోవడానికి అనుగుణంగా ప్రతీ ఒక్కరూ లింగ, వయోభేదం లేకుండా అక్షర బాట పట్టాలి. 'అక్షరాస్యత' అంటే కేవలం అక్షరాలను దిద్దుకుని, చదవడం, వ్రాయడం మాత్రమే కాదు, సమాజాన్ని అవగతం చేసుకోవాలి. రాజకీయ, సాంస్కృతిక, ఆర్థికపరమైన అంశాల్లో కనీస పరిజ్ఞానాన్ని సంపాదించి, మోసాలకు గురికాకుండా తమను తాము కాపాడుకోవాలి. ప్రతీ చిన్న విషయానికీ ఇతరులపై ఆధారపడకుండా 'అక్షరాస్యత' ఉపయోగపడాలి.యునెస్కో ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ గణాంకాల ప్రకారం ప్రపంచంలో నేటికీ 739 మిలియన్ల మంది వయోజనులకు చదవడం, రాయడం రాదు. ప్రపంచ జనాభాలో 15 సంవత్సరాలు దాటిన వారిలో నిరక్షరాస్యత సుమారు 13శాతంగా ఉంది. నిరక్షరాస్యుల్లో మహిళలశాతం అధికంగా ఉన్నట్టు అంచనా. యునెస్కో గ్లోబల్ మానిటరింగ్ అంచనాల ప్రకారం దిగువ సెకండరీ పాఠశాల విద్యార్థుల్లో డ్రాప్ అవుట్ శాతం అధికంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 64 మిలియన్ల మంది బాలలు వివిధకారణాల




రీత్యా చదువుకు అర్థాంతరంగా స్వస్తి వాక్యం పలుకుతున్నారు. అభివృద్ధి చెందిన దేశంగా పేర్కొంటున్న అమెరికాలో ఈనాటికీ 50 మిలియన్ల మందికి పైగా నిరక్షరాస్యులైన వయోజనులున్నారు. చాద్, దక్షిణ సూడాన్ దేశాలు అక్షరాస్యత విషయంలో అత్యంత వెనుకబడి ఉన్నాయి. అక్షరాస్యతలో పలు దేశాలు ఇంకా వెనుకబడి ఉండడానికి ఆయా దేశాల్లోని పేదరికం, అవగాహనారాహిత్యం, ఛాందస వాదం వంటివి కారణాలుగా పేర్కొనవచ్చు. ప్రపంచంలో 15 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల పురుషుల్లో నిరక్షరాస్యత 10శాతంగా ఉంటే, మహిళల్లో 17 శాతం నిరక్షరాస్యత ఉంది. సౌత్ సహారన్ ఆఫ్రికాలో అక్షరాస్యత తక్కువ. ఉజ్బెకిస్థాన్, ఉత్తరకొరియా, నార్వే,తువాలు,రష్యా వంటి కొన్ని దేశాలు దాదాపుగా సంపూర్ణ అక్షరాస్యత గల దేశాలుగా రూపాంతరం చెందాయి.భారత్‌లో కూడా 7సంవత్సరాలు వయసుదాటిన వారిలో అక్షరాస్యతా శాతం 80.9గా నమోదు కాబడింది. సమీప భవిష్యత్తులో భారత్‌లో అక్షరాస్యత మరింతపెరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. భారత దేశంలో 5నుండి 14సంవత్సరాల వయస్సు గలప్రతీ ఒక్కరూ చదువుకోవాలనే నిర్బంధవిద్యాచట్టం అమల్లోఉంది. అయినప్పటికీ పేదరికం వలన, చదువు పట్ల కనీస అవగాహన లేకపోవడం వలన ఇంకా బాలకార్మిక వ్యవస్థ పూర్తి స్థాయిలో అంతం కాలేదు. రాబోయే రోజుల్లో అక్షరాస్యత విషయంలో ఇప్పుడున్న పరిస్థితులు మారి,మెరుగుపడడానికి, కృషిచేయాలని ఐక్యరాజ్య సమితి భావిస్తున్నది. విద్యారంగంలోని పరిస్థితులపై చర్చించడానికి ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో 1965లో జరిగిన యునెస్కో భాగస్వామ్య దేశాల విద్యామంత్రుల సదస్సు అక్షరాస్యతకున్న ప్రాధాన్యతకు గుర్తింపుగా ప్రపంచ వ్యాప్తంగా అక్షరాస్యతా దినోత్సవం జరపాలని సూచించింది. ఐక్యరాజ్య సమితిలో ఒక భాగమైన 'యునెస్కో'.ఇందుకు స్పందించి,1966 సం॥లో జరిగిన సభ్యదేశాల సమావేశంలో ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 8వ తేదీన 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరపాలని తీర్మానించింది. అప్పటినుంచి ప్రతీ ఏటా అంతర్జాతీయ దినోత్సవం జరుపుకోవడం పరిపాటి.మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు కోవిడ్ సమయంలో రెండు సం॥ల పాటు ప్రపంచవ్యాప్తంగా విద్యారంగం సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఈ దుష్ప్రభావం నుండి ప్రపంచం బయట పడినా, వాటి దుష్ఫలితాలను ఇంకా చవిచూస్తూనే ఉన్నాం. కోవిడ్ వలన ఇ లెర్నింగ్, డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం పై దృష్టి సారించడానికి ఒక మహత్తర సదవకాశం లభించింది. అయితే పేదరికం కారణంగా చాలా దేశాల్లో డిజిటల్ విద్యా వ్యవస్థ అసాధ్యంగా మారింది. సాంకేతిక పరికరాలు అందుబాటులోకి వచ్చినా ఉపాధ్యాయులకు కూడా దీనికి సంబంధించిన శిక్షణ అవసరం. ప్రస్తుతం ప్రపంచంలోని ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడమే విద్యారంగంలో సాంకేతిక పరిజ్ఞానం జోడించడానికి పెను అవరోధం.'డిజిటల్ ప్రపంచంలో అక్షరాస్యత' సుసాధ్యం కావడానికి కృషి జరగాలి. అక్షరాయుధాలే అభివృద్ధికి మూలాధారాలు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కదం తొక్కుతున్న నేపథ్యంతో ఇంకా పలు దేశాలు నిరక్షరాస్యతలో మగ్గిపోవడం దురదృష్టకరం.'అక్షరం' లక్ష్యసిద్ధికి సోపానం.విద్యతో సాధించలేనిదంటూ ఈ ప్రపంచంలో ఏదీలేదు. ఆటవిక ప్రవృత్తి నుండి ఆధునిక నాగరికతవైపు నడిపించింది కేవలం మానవుని జిజ్ఞాస. గతంలో యునెస్కో 'లిటరసీ ఫర్ ఆల్, వాయిస్ ఫర్ ఆల్' అనే అంశం ఆధారంగా కొన్నిలక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేసింది. అయినప్పటికీ క్రియారూపంలో ఇవన్నీ సాధ్యపడలేదు. భావవ్యక్తీకరణ, స్వాతంత్ర్యం, సాంకేతిక విద్యను ప్రోత్సహించడానికి, ప్రజలను చైతన్యపరచడానికి ఐ.రా.స ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నది. ముఖ్యంగా అక్షరాస్యతా శాతం పెంచడం విషయంలో ప్రపంచమంతా ఒకే త్రాటిపైకి రావాలి. అక్షరాలను దిద్దాలి. అజ్ఞానాన్ని పారదోలాలి. అక్షరాస్యత ఆధునిక ప్రపంచ నిర్మాణంలో కీలక భూమిక వహిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ●

# గ్యాస్ బుకింగ్‌కు గడువు ఇక 25 రోజులే



## దేశవ్యాప్తంగా పట్టణాలు, గ్రామాల్లో ఒకే విధానం

### తాజా మార్పులను ప్రకటించిన కేంద్రమంత్రి సురేష్ గోపి

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 7:** దేశవ్యాప్తంగా దేశీయ ఎల్పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్‌కు 25 రోజుల సమాన వ్యవధిని వెంటనే అమలు చేయాలని చమురు మార్కెటింగ్ కంపెనీలను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు రీఫిల్ బుకింగ్‌కు ఎక్కువ రోజులు వేచి చూడాల్సి వచ్చిన గ్రామీణ ప్రాంతాల ఎల్పీజీ వినియోగదారులకు కూడా 25 రోజుల తర్వాతే తదుపరి సిలిండర్‌ను బుక్ చేసుకునే అవకాశం లభించనుంది. పట్టణ ప్రాంత వినియోగదారులతో సమానంగా గ్రామీణ వినియోగదారులకు కూడా బుకింగ్ గడువు అందుబాటులోకి రానుంది. ఎల్పీజీ సరఫరాపై ఒత్తిడి నెలకొన్న సమయంలో కేంద్రం పట్టణ, గ్రామీణ ప్రాంతాల వినియోగ దారులకు వేర్వేరు బుకింగ్ వ్యవధులను అమలు చేసింది. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల తర్వాత రీఫిల్ బుక్ చేసుకునే అవకాశం ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు ఉండేది. ప్రస్తుతం దేశీయ ఎల్పీజీ సరఫరా పరిస్థితి గణనీయంగా మెరుగుపడటంతో పాటు, పెండింగ్లో ఉన్న రీఫిల్ బుకింగ్‌ల సంఖ్య కూడా తగ్గిందని సురేశ్ గోపీ తెలిపారు. దీంతో ఈ వ్యత్యాసాన్ని తొలగిస్తూ అన్ని ప్రాంతాల వినియోగదారులకు 25 రోజుల బుకింగ్ వ్యవధిని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మధ్యప్రాచ్యంలో కొనసాగిన ఘర్షణల కారణంగా సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఏర్పడి దేశంలో ఎల్పీజీ లభ్యతపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో సరఫరాను నిర్వహించేందుకు రీఫిల్ బుకింగ్ పరిమితులు విధించి, పట్టణ–గ్రామీణ ప్రాంతాలకు వేర్వేరు గడువులను కేంద్రం అమలు చేసింది. ప్రస్తుతం ఎల్పీజీ సరఫరా గణనీయంగా మెరుగుపడటంతోపాటు రీఫిల్ బుకింగ్‌ల బ్యాక్‌లాగ్ కూడా తగ్గిందని మంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని గతంలో విధించిన పరిమితులను సడలించినట్లు తెలిపారు. వెంటనే అమలు చేయాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. రీఫిల్ బుకింగ్‌కు 25 రోజుల వ్యవధిని దేశ వ్యాప్తంగా అమలు చేయాలని పెట్రోలియం మంత్రిత్వ శాఖ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సూచించింది.

ఈ మార్పును ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ వోఎంసిలకు పంపిన లేఖ ప్రతిని కూడా సురేశ్ గోపీ తన ఫేస్‌బుక్ పోస్టులో పంచుకున్నారు. తాజా నిర్ణయంతో దేశీయ ఎల్పీజీ వినియోగదారులందరికీ, వారు పట్టణంలో ఉన్నా గ్రామీణ ప్రాంతంలో ఉన్నా, 25 రోజులకోసారి రీఫిల్ బుక్ చేసుకునే అవకాశం కలగనుంది.



# భారత్ తరహాలోనే అమెరికాలో కూడా 'సర్'!

**వాషింగ్టన్, సెప్టెంబరు 7:** భారత్‌లోని సర్ తరహాలోనే అమెరికాలో ఓటర్ జాబితాలను నిశితంగా పరిశీలించడాన్ని ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రారం భించారు. ఇందుకోసం సుమారు రూ.125 కోట్ల నిధులను విడుదల చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా ఓటర్ జాబితాలను పరిశీలించి జాతీయ ఓటర్ డాటా బేస్‌ను సిద్ధం చేస్తారు. ఈ ప్రక్రియలో అమెరికాలో నివసిస్తున్న 26 లక్షల మంది భారత సంతతి ఓటర్లలో 10 లక్షల మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే ముప్పు ఉందని అంచనా వేస్తున్నారు. నవంబర్‌లో జరిగే మధ్యంతర ఎన్నికల్లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొన్నది. ఈప్రక్రియ నిర్వహణను ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ)కి ట్రంప్ అప్పగించారు. ఈ ప్రక్రియలో 50 రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించి, అప్‌డేట్ చేస్తారు. ఓటర్ల సమాచారాన్ని వివిధ ప్రభుత్వ రికార్డులతో సరి చూస్తారు. ఓటర్ల జాబితాలను కంప్యూటర్లు ఇమ్మిగ్రేషన్, ఇతర రికార్డులతో సరి చూస్తాయి. ఒక పేరు లేదా సమాచారం రికార్డులతో సరిపోలకపోతే, ఆ ఓటర్ వివరాలను పునఃతనిఖీ చేస్తారు. అలాంటి వాళ్ల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించే ప్రమాదముంది. న్యూయార్క్, న్యూజెర్సీ, కాలిఫోర్నియా, టెక్సాస్ లాంటి రాష్ట్రాల్లో భారత సంతతి ఓటర్లు, వారి రాజకీయ ప్రభావం చెప్పుకోదగ్గ ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఓటర్ల వెరిఫికేషన్, నమోదు ప్రక్రియ నిబంధనలు ప్రతి రాష్ట్రానికీ వేర్వేరుగా ఉన్నాయి. అయితే తాజా ప్రక్రియలో రికార్డులను పరిశీలిస్తుం డటంతో భారత సంతతి ఓటర్లు కూడా స్క్రూటినీ చేయబడతారు. భారతసంతతి ఓటర్ల ఓటింగ్ సరళిని కూడా తాజా ప్రక్రియలో పర్యవేక్షించవచ్చని తెలుస్తున్నది. అయితే ఎంత మంది పేర్లను వాస్తవంగా తొలగిస్తారనేది ప్రక్రియ పూర్తయిన తర్వాతే తెలుస్తుంది. మరోవైపు ఓటర్ గుర్తింపు కార్డును దేశవ్యాప్తంగా అమలు చేయాలని ట్రంప్ సర్కార్ భావిస్తున్నది. అమెరికన్ ఓటర్ అర్హత చట్టం ప్రతిపాదిత బిల్లు ద్వారా ఓటర్ల రిజిస్ట్రేషన్, ఓటింగ్ నిబంధనలను కఠినం చేయాలని యోచిస్తున్నది.

## ప్రైవేటీకరణ ప్రచారం అపోహాలు మాత్రమే

### ఇస్రో ఛైర్మన్ స్పష్టీకరణ

**బెంగళూరు, సెప్టెంబరు 7:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ప్రైవేటీకరణ కాదని సంస్థ ఛైర్మన్ డాక్టర్ వి.నారయణన్ స్పష్టం చేశారు. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో, ఇస్రో ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఇస్రో చీఫ్ నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. తాము ఇస్రో ఉద్యోగుల్లో ఆందోళనల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంతరిక్ష రంగ సంస్కరణలు ఆరేళ్ల క్రితమే ప్రారంభమయ్యాయని, ప్రైవేట్ రంగానికి మార్గనిర్దేశం చేయడం, భారత అంతరిక్ష వ్యవస్థను మరింత విస్తరించడం సంస్కరణల లక్ష్యమని ఆయన వివరించారు. స్పేస్ ఇండస్ట్రీలో ప్రైవేట్ పరిశ్రమ కొత్తది కాదని, రాకెట్ల తయారీలో ఇప్పటికే వందలాది భారతీయ కంపెనీలతో కలిసి ఇస్రో పనిచేస్తుందని తెలిపారు.

## డాక్టర్లపై దాడి తీవ్రమైన అంశం

### ఆ నాయకుల్ని అరెస్ట్ చేయండి

### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ:** డాక్టర్లపై రాజకీయ నాయకులు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్న ఘటనలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మహారాష్ట్రలో వైద్యులపై దాడులకు పాల్పడే రాజకీయ నేతలను వెంటనే అదుపులోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాంటి వ్యక్తులను స్వేచ్ఛగా తిరగనివ్వొద్దని స్పష్టం చేసింది. వైద్య నిపుణులపై పదేపదే జరుగుతున్న దాడులను ఖండిస్తూ, "ఇలాంటి వారు వీధుల్లో తిరిగేందుకు అర్హులు కార్న" అని సుప్రీంకోర్టు పేర్కొంది. "పరిస్థితులు మరింత దిగజారుతున్నాయ్" అని హెచ్చరిస్తూ, సమాజంలోని ఇతరులను నిరుత్సాహపరిచేందుకు గట్టి సందేశంపంపాలని పేర్కొంది. జులైలో థానే ఆసుపత్రి వైద్యులపై దాడి చేసిన ఆరోపణలు ఎదుర్కొంటున్న శివసేన కార్పొరేటర్ రమేష్ మహాత్రేకు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై ఆయన నుంచి స్పందన కోరుతూ జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై మహాత్రేకు నోటీసు జారీచేసి, మూడు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ధర్మాసనం కోరింది. తదుపరి విచారణను సెప్టెంబరు 28కి వాయిదా వేసింది.

## నవంబరు 30కల్లా నివేదికివ్వండి

### ఆరావళి కమిటీకి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఆరావళి కొండలు మరియు శ్రేణుల నిర్వచనం, పరిరక్షణపై తన పరిశీలనను పూర్తి చేయడానికి వచ్చే యేడాది ఫిబ్రవరి వరకు సమయం కోరిన ఉన్నత స్థాయి కమిటీ (హెచ్‌పిసి)పై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. నవంబరు 30 లోగా తన తుది నివేదికను సమర్పించాలని ఆ కమిటీని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్‌లు జయమాల్య బాగ్చీ, వి. మోహనలతో కూడిన ధర్మాసనం, ఆగస్టు 31తో ముగిసిన ఈ కమిటీకి ఇకపై ఎలాంటి పొడిగింపు ఇవ్వబోమని స్పష్టంచేసింది. విచారణ సందర్భంగా, ఫిబ్రవరి 28, 2027 వరకు సమయం కావాలని కమిటీ కోరడం అంటే, తన పదవీ విరమణ తర్వాత తేదీని కోరడమేనని సిజెఐ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు."ఈ కమిటీ ప్రాథమికంగా నా పదవీ విరమణ వరకు వాయిదా కోరింద్ని" అని సిజె సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. పొడిగించిన గడువులోగా కమిటీ ఈ ప్రక్రియను పూర్తి చేయలేకపోతే, ప్యానెల్‌ను పునర్వ్యవస్థీకరించడాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. నవంబరు 30లోగా తనపనిని పూర్తి చేయాలని, అవసరమైతే గడువును చేరుకోవడానికి 'పగలు రాత్రి పని చేయాల్ని' ధర్మాసనం కమిటీని ఆదేశించింది.

## 'కేంద్రం వైఖరి ఏమిట్ని?

### వైవాహిక అత్యాచారానికి సంబంధించిన పిటిషన్లపై సుప్రీం కోర్టు ప్రశ్న

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలనే అంశానికి సంబంధించిన పిటిషన్ల సమూహంపై సుప్రీంకోర్టు సెప్టెంబరు 9న విచారణ చేపట్టనుంది. జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిని కోరింది. సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ ఈరోజు కోర్టులో ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, "నవంబరులో విచారణ కోసం ఒక నిర్దిష్ట తేదీని కోరుతున్నాన్న" అని ధర్మాసనానికి తెలిపారు. ఇప్పటివరకు పిటిషన్లకు సంబంధించిన లిఖితపూర్వక వాదనలు పరస్పరం మార్చుకోలేదని కూడా కోర్టుకు తెలియజేశారు. వివిధ పిటిషన్ల తరపున హాజరైన సీనియర్ న్యాయవాదులు కరుణా నంది మరియు సిద్ధార్థ్ దవే చేసిన వాదనలనుకూడా కోర్టు విన్నది. "ఈ అంశం బుధవారం జాబితా చేయబడింది.. కేంద్రం స్పందన ఏమిటో చూద్దాం..బుధవారం మీ అందరితో చర్చించిన తర్వాత విచారణ తేదీని ఖరారు చేస్తాం్న" అని జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

## డిఎంకె హాయాంలో పెచ్చుమీరిన అవినీతి!

### ఇఎంఐలుగా లంచాలు వసూలుచేసిన డిఎంకె

### శాసనసభలో సిఎం విజయ్ ఫైర్

**చెన్నై, సెప్టెంబరు 7:** తమిళనాడు సిఎం విజయ్, అసెంబ్లీలో డీఎంకేపై విరుచుకుపడ్డారు. డీఎంకే అవినీతి చేసిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం ప్రతిపక్ష డీఎంకేతో పాటు మాజీ సీఎం స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్‌లను టార్గెట్ చేస్తూ ఫైర్ అయ్యారు. డీఎంకే ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టర్ల నుంచి పార్టీ ఫండ్ పేరుతో కాంట్రాక్ట్ మొత్తంలో 7.5శాతం నుంచి 10 శాతం వరకు లంచంగావసూలు చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పత్రాలను ఉటంకిస్తూ ఆరోపించారు. కాంట్రాక్టర్ల నుంచి ఒకేసారి పెద్ద మొత్తంలో కాకుండా, రుణాలకు ఈఎంఐలు చెల్లించినట్టుగా విడతల వారీగా వసూలు చేశారని విజయ్ ఆరోపించారు. ముఖ్యంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వాటర్ సప్లై శాఖ పరిధిలోని ప్రభుత్వ పనుల కాంట్రాక్టర్ల నుంచి పార్టీ ఫండ్ పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు. తాను చేస్తున్నవి వ్యక్తిగత ఆరోపణలు కాదని స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్‌లు అనుమానిత ప్రత్యక్ష లబ్ధిదారులుగా ఈడీ పేర్కొన్న విషయాన్ని విజయ్ సభలో ఆరోపించారు. టాస్మాక్ వ్యవహారంలో ఈడీ ప్రస్తావించిన కరూర్‌గ్యాంగ్ అంశాన్ని కూడా విజయ్ లేవనెత్తారు. మాజీ ఎక్సైజ్ మంత్రి వి. సెంథిల్ బాలాజీ, ఆయన అనుచరులు కరూర్, కోయంబత్తూరు తదితర ప్రాంతాల్లోని బార్ యజమానులనుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఈడీ పత్రాలను ఉటంకిస్తూ విజయ్ ఆరోపించారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలు ఒక వ్యవస్థీకృత విధానంలో జరిగిందని, ఇదొక శాస్త్రీయ విధానంలో జరిగిన అవినీతి అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.

# ఇజ్రాయెల్‌పై దాడులకు ఇరాన్ సిద్ధం!

### హామాస్, హౌతీ, హెజ్బొల్లాలపై ఇజ్రాయెలీల్లో పెరుగుతున్న ఆందోళన



**టెల్ అవీవ్,సెప్టెంబరు 7:** ఇజ్రాయెల్‌లో అక్టోబరు ఏడోతేదీ జరిపిన మారణహోమం, నరమేధం వంటి సంఘట మరోసారి పునరావృతం కానుండటంతో ఇజ్రాయెల్ ఆందోళన పడుతోంది. ఈసారి మరింత పెద్దరూపంలోవస్తే ఎలా ఉంటుందన్న భయం నెలకొంది. హామాస్ ఒక్క వైపు నుంచి దాడి చేసిన ఆ రోజు ప్రపంచాన్ని కుదిపేసింది. ఇప్పుడు ఇరాన్‌కు అనుకూలంగా ఉన్న అనేక సాయుధ గ్రూపులు ఒకేసారి కదిలే వ్యూహం అమలవుతోంది. ఇజ్రాయెల్ చుట్టూ ఉన్న నాలుగు దిశలు ఒకేసారి యుద్ధభూములుగా మారే ముప్పు ఎదురవుతోంది. ఉత్తరాన లెబనాన్‌లో హిజ్బుల్లా ఉంది. దక్షిణాన గాజాలో హామాస్ ఉంది. సముద్రం అవతల యెమెన్‌లో హౌతీలుఉన్నారు. మరోవైపు ఇరాక్‌లో ఇరాన్‌కు అనుకూలంగా ఉన్న సాయుధ గ్రూపులు ఉన్నాయి. ఇవన్నీ ఒక్కొక్కటిగా కదిలితే అత్యంతప్రమాదమేనని ఇజ్రాయెల్‌కు భావిస్తోంది. అక్టోబర్ 7న ఏం జరిగిందో ప్రపంచం చూసింది. ఒకే దిశనుంచి వచ్చిన ఆకస్మికదాడి ఎంతటి విధ్వంసాన్ని సృష్టించగలదో ఆ రోజు నిరూపించింది. ఇప్పుడు ఆ అనుభవాన్ని ఇరాన్ తన మిత్ర సాయుధగ్రూపులతోకలిసి మరింత విస్తరించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు ఉన్నాయి. హిజ్బుల్లా కమాండర్లతో ఇరాన్ కుద్స్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతున్నట్టు హౌతీలు, ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల గ్రూపులతో కూడా సమన్వయం జరుగుతున్నట్టు నివేదికలు వెలువడుతున్నాయి. ఒక వైపు గాజా.. మరో వైపు లెబనాన్.. దూరంగా యెమెన్.. ఇరాక్ వైపు నుంచి మరో ముప్పు ఇలా ప్రతి దిశలో ఒక యుద్ధపు నీడ నిలబడితే ఇజ్రాయెల్ మధ్యలో చిక్కుకునే పరిస్థితి ఏర్పడొచ్చు. అదే సమయంలో అమెరికా, ఇరాన్ మధ్యకూడా మళ్లీ మంటలు రేగుతున్నాయి. హార్ముజ్ జలసంధిలో నౌకలపై దాడులు జరుగుతున్నాయి. ఇరాన్ చమురురవాణాపై ఒత్తిడి పెరుగుతోంది. ప్రపంచానికి కీలకమైన సముద్ర మార్గంకూడా యుద్ధపు నీడలోకి వెళ్లిపోయింది. ఇరాన్ తన క్షిపణులు, డ్రోన్లసామర్థ్యాన్ని తిరిగి పెంచుకుంటున్నట్టు సమాచారం. ఇజ్రాయెల్ మాత్రం తన చుట్టూ ఉన్న ప్రతి కదలికను గమనిస్తోంది. ఎందుకంటే ఒక రాత్రి ఆకాశంలో ఒక క్షిపణి కనిపించడం ఒక విషయం అదే సమయంలో ఉత్తర సరిహద్దు నుంచి కాల్పులు మొదలై దక్షిణం నుంచి రాకెట్లు వస్తే పరిస్థితి భీకరంగా మారడం మరో విషయం. అదే సమయంలో సముద్రం వైపు నుంచి డ్రోన్లు దూసుకొచ్చి, మరో వైపు నుంచి సాయుధ గ్రూపులు రంగంలోకి దిగితే ఇజ్రాయెల్ కాపాడుకోడం కష్టమేనని తెలుస్తోంది. అక్టోబర్ 7 ప్రపంచాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. ఇప్పుడు అదే జ్ఞాపకం మరోసారి ఇజ్రాయెల్ గుండెల్లో భయంగా మారుతోంది. ఎందుకంటే ఈసారి భయం ఒక అక్టోబర్ 7 మళ్లీ వస్తుందన్నదాని కంటే పెద్దది ఒకే రోజు నాలుగు వైపుల నుంచి ఒకేసారి విరుచుకుపడితే ఏమవుతుందన్నదే ఇజ్రాయెల్ వాసుల గుండెల్లో భయాందోళనలు పీడిస్తున్నాయి.

# గుజరాత్ అనామక పార్టీలకు రూ.1700 కోట్ల విరాళాలు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** అవి పేరుకే నమోదైన రాజకీయ పార్టీలు. ప్రజలకు పెద్దగా తెలిసినవి కావు. అయినప్పటికీ పేరున్న జాతీయ, ప్రాంతీయ పార్టీలను మించి విరాళాలు రాబడుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గుజరాత్‌కు చెందిన ఆరు చిన్న పార్టీలకు విరాళాల రూపంలో రూ.1,700 కోట్లు అందిననట్టు ఓ మీడియా సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. ఇవేవీ చురుకైన రాజకీయ కార్యకలాపాలు నిర్వహించడం లేదని తేలింది. దీంతో ఈ విరాళాల అసలు లబ్ధిదారులు ఎవరన్నది తెలియాల్సి ఉంది. ఆమ్ జన్మత్ పార్టీకి రూ.620 కోట్లు, సత్యవాది రక్షక్ పార్టీకి రూ.330.55 కోట్లు, స్వతంత్రత అభివ్యక్తి పార్టీకి రూ.219.69 కోట్లు, న్యూ ఇండియా యునైటెడ్ పార్టీకి రూ.200.69 కోట్లు, భారతీయ నేషనల్ జనతాదళ్‌కు రూ.191.61కోట్లు, గరీబ్ కల్యాణ్ పార్టీకి రూ.138 కోట్లు చొప్పున విరాళాలుఅందాయి. 2024 ఎన్నికల్లో ఇవన్నీ కలిసి పేరుకు 15 లోక్‌సభ స్థానాల్లోనే అభ్యర్థులను నిలబెట్టాయి. రూ.620 కోట్ల విరాళాలు అందుకున్న ఆమ్ జన్మత్ పార్టీ, రూ.330 కోట్లు స్వీకరించిన సత్యవాది రక్షక్ పార్టీ అయితే ఒక్కో అభ్యర్థినే పోటీకి దింపడం మరీ విచిత్రంగా ఉంది. మరీ ముఖ్యంగా ప్రస్తుతం బీజేపీ బీహార్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఉన్న అనామిక పాశ్వాన్ ఆధ్వర్యంలోనే ఆమ్ జన్మత్ పార్టీని 2020లో పట్నాలో స్థాపించారు. ఆమ్ జన్మత్‌పార్టీని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు మార్చినప్పుడే అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్టు ఆమె స్పష్టం చేశారు. 2022-23లోనూ ఈ పార్టీకి రూ.216 కోట్ల విరాళాలు వచ్చాయి.

ఇక, 2023-24లో కాంగ్రెస్‌కు రూ.281. 48 కోట్ల విరాళాలు అందినట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. సిపిఎంకు రూ.7.64 కోట్లు, ఆప్‌కు రూ.10.15 కోట్ల విరాళాలు రాగా.. ప్రాంతీయ పార్టీలైన బిఆర్ఎస్‌కు రూ.85 కోట్లు, డీఎంకేకు రూ.15.24 కోట్ల చొప్పునే రావడంగమనార్హం. గుజరాత్‌కు చెందిన ఈ ఆరు పార్టీల్లో నాలుగింటికి చిరునామా అహ్మదాబాద్.ఇందులో సత్యవాది రక్షక్ పార్టీ తనకు వచ్చిన రూ.330కోట్లలో రూ.316 కోట్లను సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేసినట్టు వెల్లడించింది. రూ.8.48 కోట్లను లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి వినియోగించినట్టు ఎన్నికల సంఘానికి సమర్పించిన ఆడిట్ నివేదికలో వెల్లడించింది. ఎన్నికల్లో పెద్దగా ఉనికేలేని, అనామక పార్టీలకు ఇంత భారీ మొత్తంలో విరాళాలు ఎందుకు వస్తున్నాయి అవి ఎవరికి చేరుతున్నాయి అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## మైక్రో ఇన్‌ఫ్లూయెన్సర్లకు వలవేస్తున్న రాజకీయ పార్టీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** రాజకీయ పార్టీలకు సంస్థ, క్యాడరే ప్రధాన బలం. ఇప్పుడు వారితోపాటు కంటెంట్ క్రియేటర్లు, మైక్రో ఇన్‌ఫ్లుయెన్సర్లతో కూడిన డిజిటల్ ఆర్మీ ఉద్భవిస్తున్నది. వారివద్ద ఎటువంటి పార్టీ పదవి లేదా జెండా లేదు. కానీ వారికి వేలాది, లక్షలాది స్క్రీన్‌లను చేరుకోగల సామర్థం ఉన్నది. ఒక రీల్, మీమ్ లేదా షార్ట్ వీడియో కొన్ని గంటల్లోనే లక్షలాది మంది యువతకు చేరువవుతున్నది.

ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికల ముందు, పార్టీలు 10,000 నుంచి 50,000మంది ఫాలోవర్లుఉన్న స్థానికఇన్‌ఫ్లూయెన్సర్ల నెట్‌వర్క్ లను రూపొందించడానికి పనిచేస్తున్నాయి. డిజిటల్ క్యాంపెయిన్ లతో ఉన్న వ్యక్తుల వివరాల ప్రకారం చిన్న, మధ్య తరహా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఏ ఒక్క రాజకీయ పార్టీతోనూ శాశ్వతంగా సంబంధం కలిగి ఉండరు. వేర్వేరు సమయాల్లో వారు బిజెపి, కాంగ్రెస్, ఆప్ లేదా ఇతర పార్టీల కోసం పనిచేయవచ్చు. రాజకీయ రీల్ కోసం క్రియేటర్లకు రూ. 15వేల నుంచి రూ. 50వేల వరకు, పోస్ట్ కోసం రూ. 15వేల నుంచి రూ. 20వేల వరకు చెల్లిస్తున్నారనే వాదనలు ఉన్నాయి.

# ఢిల్లీ సత్యనికేతన్ భవన యజమాని అరెస్టు



### మున్సిపల్ కార్పొరేషన్‌లో ఐదుగురి సస్పెన్షన్

### కఠిన చర్యలకు ఆదేశించిన సిఎం రేఖా గుప్తా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** సత్యా నికేతన్ బిల్డింగ్ ఓనర్ హరిరామ్ గుప్తాను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్‌లోని భివాండిలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఢిల్లీలో ఆదివారం పిజి హాస్టల్ కూలిన ఘటనలో పోలీసులు హరిరామ్ గుప్తాను విచారిస్తున్నారు. అయిదు అంతస్తుల బిల్డింగ్‌లో బాయ్స్ పిజి హాస్టల్ నడిపిస్తున్నారు. ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలో ఈ బిల్డింగ్ ఉన్నది. అయితే రిపేర్ వర్క్ జరుగుతున్న సమయంలో బిల్డింగ్ కూలింది. ఆ ఘటనలో ఏడుగురు మృతిచెందారు. ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బిల్డింగ్ కండీషన్‌తో పాటు రిపేర్ వర్క్ జరిగిన తీరును కూడా విచారిస్తున్నారు. దక్షిణ ఢిల్లీలోని సత్యానికేతన్‌లో పిజి హాస్టల్ బిల్డింగ్ కూలిన ఘటనలో ఢిల్లీ మున్సిపల్ శాఖ అయిదుగురు అధికారులపై సస్పెన్షన్ విధించింది. దక్షిణ జోన్ డిప్యూటీ కమీషనర్ రాకేశ్ కుమార్‌తో పాటు నలుగురు ఇంజినీర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. పిజి హాస్టల్ కూలిన ఘటనలో మృతుల సంఖ్య ఏడుకు చేరుకున్నది. 12 మంది విద్యార్థులు గాయపడ్డారు. సూపరెంటెండింగ్ ఇంజినీర్ రన్‌వీర్ సింగ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(బిల్డింగ్) లలిత్ కుమార్ గోయల్, అసిస్టెంట్ ఇంజినీర్(బిల్డింగ్) సునీల్ చౌహాన్, జూనియర్ ఇంజినీర్(బిల్డింగ్ ఆశిశ్ కుమార్ వేటు పడినవారిలో ఉన్నారు. ఢిల్లీ మున్సిపాల్టీకి చెందిన విజిలెన్స్ శాఖ సస్పెన్షన్ ఆదేశాలు ఇచ్చింది. విజిలెన్స్ ఆఫీసర్ నంద కిషోర్ ఆ దేశాలు ఇచ్చారు. ఢిల్లీ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ సమీపంలోని విద్యార్థులు నివసించే ఈ భవనం ఆదివారం మధ్యాహ్నం కుప్పకూలింది. ఘటన అనంతరం బన్సాల్‌తో పాటు మరికొందరిపై సౌత్ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసారు.

## రష్యా పోలీసుల అదుపులో యుపి ఇంజినీర్



**మాస్కో, సెప్టెంబరు 7:** ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇంజినీర్ చందన్‌గుప్తాను రష్యాలో అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు ఆయన భార్య ఆరోపించారు. వర్క్ వీసాపై రష్యాకు వెళ్లిన తన భర్తను అక్కడి సైన్యంలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. తన భర్తను, తనను సురక్షితంగా స్వదేశానికి తిరిగివచ్చేలా చూడాలని ప్రధాని మోడీ, యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆమె ఓ విడియో పోస్ట్ చేశారు.కాన్పూర్‌కు చెందిన చందన్ గుప్తా కొన్నేళ్ల క్రితం కంపెనీతరఫున ఉద్యోగరీత్యా వర్క్ వీసాపై రష్యాకు వెళ్లారు. అక్కడే భార్య స్నేహ, 10యేళ్ల కుమారుడితో కలిసి నివసిస్తున్నారు. ఇటీవల తనభర్త చందన్ గుప్తాను మాస్కోపోలీసులు అదుపులోకి తీసుకున్నారని స్నేహ పేర్కొంది. తనకు రష్యన్ భాష రాకపోవడంతో ఆయనను ఎందుకు అరెస్టు చేశారో తెలుసుకోలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. రష్యా సైన్యంలో సిబ్బంది కొరత ఉండడంతో.. విదేశీయులను తమ సాయుధ దళాల్లోకి చేర్చుకునేందుకు కొంతకాలంగా అక్కడి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే తన భర్తను అదుపులోకి తీసుకున్నారని.. సైన్యంలో చేరాలని ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. తన కుటుంబం సురక్షితంగా భారత్‌కు తిరిగి వచ్చేలా చూడాలని ఆమె ప్రధాని మోడీని కోరారు. ఈ విడియో సోషల్ మీడియాలోలో వైరల్‌గా మారడంతో మాస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఈ విషయాన్ని స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. అలాగే చందన్ గుప్తా భార్య స్నేహ గుప్తాతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది.

# సంక్షిప్త వార్తలు

## మళ్లీ బద్దలైన అగ్నిపర్వతం



**జకార్తా, సెప్టెంబరు 7:** ఇండోనేసియాలోని సుందా జలసంధిలో ఉన్న అనక్ క్రాకటా అగ్నిపర్వతం మరోసారి బద్దలయ్యింది. దాని నుంచి భారీ ఎత్తున బూడిద వెలువడుతుండటంతో ఆ సమీప ప్రాంతంలో విమానాల రాకపోకలకు అంతరాయం కొనసాగుతోంది. శుక్రవారం నుంచి క్రియాశీలకంగా ఉన్న ఈ అగ్నిపర్వతం మొదట ఆదివారం తెల్లవారుజామున బద్దలైంది. అర్ధరాత్రి సమయంలో కూడా మరో రెండుసార్లు అందులో పేలుళ్లు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. దట్టమైన పొంగ, బూడిద కమ్మేయడంతో దేశవ్యాప్తంగా 8 విమానాశ్రయాలను మూసివేశారు. దీంతో 1.7 లక్షల మంది ప్రయాణికులపై ప్రభావం పడింది.

## రన్‌వే నుంచి దూసుకెళ్లిన కార్గో విమానం



**మియామి, సెప్టెంబరు 7:** అమెరికాలోని మియామి అంతర్జాతీయ విమానాశ్రయంలో అమెజాన్ కార్గో విమానం కూలింది. రన్‌వేపై ల్యాండ్ అవుతున్న సమయంలో ఆ విమానం పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో అయిదుగురు మృతి చెందారు. మరో అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. రన్‌వేపై దిగిన తర్వాత ఆ విమానం సమీపంలో పార్క్ చేసిన కార్లవైపు దూసుకెళ్లిన విడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. ప్రమాద ఘటన పట్ల దర్యాప్తు చేపట్టినట్లు అమెజాన్ సంస్థ పేర్కొన్నది.

## టివికె నేత కన్నన్ దారుణ హత్య

**చెన్నై, సెప్టెంబరు 7:** తమిళనాడులో అధికార టివికె పార్టీకి చెందిన నేత హత్య కలకలం సృష్టిస్తోంది వాంతురైలో టివికె నేత కన్నన్ దారుణ హత్యకు గురయ్యారు. 45 యేళ్ల కన్నన్‌ను దుండగులు వెంటాడి కొడవళ్లతో విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్ర గాయాలతో మృతి చెందారు. గతంలో అన్నా డిఎంకే 174వ వార్డు కార్యదర్శిగా పనిచేసిన కన్నన్ ఇటీవలే టివికెలో చేరారు. కన్నన్ టివికెలో చేరడమే హత్యకు కారణమని ఇప్పటివరకు పోలీసులు నిర్ధారించలేదు.

## మసీదు కూల్చివేత ప్రాంతంలో కాంగ్రెస్ నేత అరెస్ట్

**లక్నో, సెప్టెంబరు 7:** ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్‌ను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సహరాన్‌పూర్ కలెక్టరేట్ ప్రాంగణంలోని మసీదు కూల్చివేతతో ప్రభావితమైన మసీదు కమిటీ సభ్యులు, స్థానికులను పరామర్శించేందుకు సహరాన్‌పూర్ వెళ్తుండగా ఆయనను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నట్లు కాంగ్రెస్‌నేతలు తెలిపారు.రాయ్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలనుకూడా పోలీసులు అడ్డుకుని లక్నోలోని పోలీస్ లైన్స్‌కు తరలించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## డ్రగ్స్‌కేసులో ఈజిప్టు టివి యాంకర్‌కు మరణశిక్ష



**బీరూట్, సెప్టెంబరు 7:** డ్రగ్స్ కేసులో ఈజిప్ట్ టివి ప్రెజెంటర్ సారా ఖలీఫాకు మరణశిక్ష పడింది. ఆమెతో పాటు మరో 11 మంది నిందితులకు కూడా మరణశిక్ష విధిస్తూ ఈజిప్టు కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ కేసులో మరో తొమ్మిది మందికి జీవిత ఖైదు విధించగా ఏడుగురిని నిర్దోషులుగా కోర్టు ప్రకటించింది. భారీ స్థాయిలో మాదకద్రవ్యాల తయారీ, అక్రమ రవాణా చేస్తున్నట్లు రుజువు కావడంతో ఈ మేరకు తీర్పు వెలువరించింది.

# కంటతడి పెట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



**స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలు బాధాకరం**

**అసెంబ్లీలో ప్రసంగిస్తూ మంత్రి సీతక్క భావోద్వేగం**

**మండలి చైర్మన్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫిర్యాదు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 7:** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. మధు వ్యాఖ్యలతో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీవ్రమనస్తాపానికి గురయ్యారు. అసెంబ్లీలో మంత్రి సీతక్క ప్రసంగి స్తుండగా.. ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. కంటనీరు పెటుకున్నారు. అటు సీతక్క సైతం భావోద్వేగానికి గురయ్యారు. ప్రసాద్‌కుమార్ తల్లిని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని సీతక్క డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, అత్యంత అవమానీయంగా మాట్లాడడం బాధాకరమ న్నారు. ఇద్దరు సభ్యులు తాత మధు ఇంకొకరు నవీన్ మాట్లాడిన మాటలు దారుణంగా ఉన్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని, ఊర్లలో, విధుల్లో ప్రవర్తించే లాగా అసెంబ్లీ ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నరేళ్లు అసెంబ్లీకి రాకుండా ఫార్మ్ హౌస్ కే పరిమితం అయ్యారు, అలాగే పరిమితం అయ్యారా అంటే, సీఎంకి సంస్కారం లేదని తప్పుడు మాటలు మాట్లాడి, వాళ్ళ సభ్యులకు ఎలాంటి సంస్కారం నేర్పించి పంపాడనేది ఇది స్పష్టంగా కెసిఆర్ డైరెక్షన్ అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అంటేనే దురహంకారంతో ఉన్న పార్టీ, గతంలో దళితులు వేదాలు వింటే చెవుల్లో సీసం పోశారు.. నాలుకలు కోశారు అలాంటి భావజాలం ఉన్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. బ్యాడ్ లాంగ్వేజ్ కి బ్రాండ్ అంబస్సా డోర్ కెసిఆర్ అని, దళితులు అంటే వారికి నచ్చదు అని చెప్పారు. గతంలో బట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా ఉంటే, ఆ పదవి నుండి తీసే వరకు ఊరుకోలేదు, ఒక దళిత మహిళను ఏ విధంగా లాక్ అప్ డెత్ చేసారో తెలుసు అని చెప్పారు. నేరెళ్లలో దళితులను ఎం చేశారో తెలుసు,రాజయ్యను రాత్రికి రాత్రికి ఎందుకు తీసేశారో ఇప్పటికీ తెలీదు అని పేర్కొన్నారు. సతీమణి చనిపోయినపుడు మేము బాధ పడ్డాం, మీకు రాఖీ కట్టాను అధ్యక్షా. మీరు నన్ను సోదరి అని సంబోధిస్తారు, లేని అమ్మను మనల్ని కన్నందుకు ఆ తల్లి ఏం నేరం చేసింది, అధ్యక్షా అని అన్నారు. వాళ్ల కు రాజకీయ డ్రామాలు కావాలి, గతంలో జగదీశ్వర్‌రెడ్డి, స్పీకర్‌ను ఉద్దేశించి నీ సొత్తు కాదు అని మాట్లాడారు, సంస్కారహీనంగా మాట్లాడేవారు, సిఎం గురించి మాట్లాడుతారు, మేము చదువుకున్నామని వీరవీగు తున్నారు కానీ మీ సంస్కారం ఎక్కడ ఉంది అని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధ స్థానంలో ఉన్న స్పీకర్ పట్ల దుర్మార్గంగా మాట్లాడిన వారిని సస్పెండ్ చేయాలి, చర్యలు తీసు కోవాలి అని డిమాండ్ చేశారు. కాగా, స్పీకర్‌పై తాతా మధు అనుచిత వ్యా ఖ్యలు చేసిన విడియోను సిఎంఒ విడుదల చేసింది. ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు బాధాక రంగా ఉన్నాయని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. శాసన సభలో మంత్రి సీతక్క కన్నీళ్లు పెట్టుకోవడం



తనను తీవ్రంగా కలిచివేసిందని తెలి పారు. సీతక్క మాట్లాడుతున్న సమయంలో తనకు తెలియకుండానే కన్నీళ్లు వచ్చాయని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నిర్వహించిన చిట్ చాట్‌లో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీతక్క తనకు ఐదేళ్లుగా రాఖీ కడుతున్నారని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యల అంశాన్ని శాసనసభలో చర్చించి తీర్మానం చేయనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలి పారు. అనంతరం ఆ తీర్మానాన్ని కౌన్సిల్‌కు పంపుతామని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే తాతా మధుపై చర్యలకు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సిద్ధమవుతున్నట్లు తెలు స్తోంది. సభ నుంచి తాతా మధును బహిష్కరించే యోచ నలో చైర్మన్ ఉన్నారు. కాగా, అంతకుముందు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాత మధుపైన చర్యలు తీసుకోవాలని, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు.

## మీడియా పాయింట్

### కెసిఆర్ అసెంబ్లీకి వచ్చి, స్పీకర్‌కు క్షమాపణలు చెప్పాలి

**ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్**



**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** కేసీఆర్‌గారు... ఎమ్మెల్యేలకు ఇచ్చే డైరెక్షన్ ఇదేనా? మీ నేతలు సభ్యతలేని భాష స్పీకర్ గారిపట్ల వాడారు. ఇంట్లో కూర్చొని కేసీఆర్ నల్లికుట్లోని లెక్క కుట్రలను పన్నుతున్నారు. దళిత సమాజంపై గౌరవం ఉంటే కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి, తాతా మధు స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. మండలి చైర్మన్ గారు తాత మధుపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. బిఆర్ఎస్ పార్టీ బూతు రాష్ట్ర సమితి అయ్యింది. దళితుడిని సిఎం చేస్తానని, వారికి మూడె కరాల భూమి ఇస్తామని చెప్పి కెసిఆర్ మోసం చేశారు. దళితుల త్యాగాలపై తెలంగాణ వచ్చింది. బిఆర్ఎస్ బూతు రాజకీయాలను యావత్తు దళిత సమాజం గమనించాలి.

**బజార్లో బట్టలు విప్పుకొని చిల్లర వేషాలు: ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

అసెంబ్లీ సమావేశానికి నల్ల చొక్కాలు వేసుకొని వచ్చి, తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నారు. పోలీసులను కొట్టిన చరిత్ర బి.ఆర్.ఎస్ నాయకులది. బీజేపీ, బిఆర్.ఎస్ నేతలు చీకటి ఒప్పందాలతో బయట ఒకరు, లోపల ఒకరు ఆటలాడుతున్నారు. తోడు దొంగల్లా బజార్లో బట్టలు విప్పుకొని చిల్లర వేషాలు వేస్తున్నారు.

**నల్లచొక్కాలతో కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పోవాలి: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

నల్ల చొక్కాలతో రావాల్సింది అసెంబ్లీకి కాదు. 1,000 రోజుల నుండి అసెంబ్లీకి రాని కేసీఆర్ ఫామ్‌హౌస్ పోవాలి బి.ఆర్.ఎస్ నేతలు. 22ఎ షార్ట్ డిస్కషన్ పెడదామని అన్నా రెండు పార్టీలు సమస్యలు పరిష్కారం కాకూడదని బీజేపీ, బిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. బీజేపీ, బిఆర్ఎస్ రెండూ ఒక్కటే. 2023 ఎన్నికల్లో ప్రజలు మీ బట్టలు అప్పుడే చింపేశారు.

**తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

స్పీకర్‌ను దూషించినందుకు తాతా మధు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. లేదంటే కెసిఆర్ కావాలనే ఇలా మాట్లాడించారని అనుకోవాల్సి వస్తుంది. తక్షణమే తాతా మదుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. తక్షణమే సభ నుండి తాతా మధును సస్పెండ్ చేయాలి. క్షమాపణ చెప్పకపోతే జరిగే పరిణామాలకు కెసిఆర్, కెటిఆర్ బాధ్యతవహించాలి.

**2028లో మళ్లీ మీ బట్టలు ఊడదీయడం ఖాయం: ఎమ్మెల్యే సత్యం**

పదేళ్లు మీరు చేసిన అవినీతిపై ఎన్ని రోజులైనా చర్చకు సిద్ధం. మీరు బట్టలు ఇప్పడం కాదు, 2028లో మళ్ళీ తెలంగాణ ప్రజలు మీ బట్టలు వూడదీయడం ఖాయం. రెండున్నర సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో చేయని పని చేశాం. గత ప్రభుత్వం కన్నా ఎక్కువ రైతు భరోసా ఇవ్వడం జరిగింది. 6000 ఇళ్లు ప్రతి నియోజకవర్గంలో నిర్మిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ నాయకులు ఒక్క ఇళ్లైనా కట్టారా? ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బిఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ కాళేశ్వరంపై సీబీఐ ఎంక్వరీ వేస్తలేరని ఇక్కడున్న బీజేపీ నేతలు అడుగుతలేరు? సభను కావాలని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

**కాళేశ్వరంపై సిబిఐ విచారణకు బిజెపి ఎందుకు అడుగదు? :ఎమ్మెల్యే విజయరమణారావు**

ప్రభుత్వం అన్ని అంశాలపై చర్చకు సిద్ధంగా ఉన్నా కావాలని అసెంబ్లీ సమావేశాలు జరగకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. 22ఎ పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నల్ల చెక్కలతో అసెంబ్లీకి రావడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధం. బీజేపీ నేతలు ఎందుకు కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరపాలని కేంద్రాన్ని అడుగరు?

**ధైర్యముంటే కెసిఆర్ సభకు వచ్చి చర్చించాలి: ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్**

పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలపై జులుం చూపించి, ఇప్పుడు అధికారం పోయి పోలీసులపై జులుం చూపిస్తున్నారు. 22ఏ ముందు పెట్టీ సభను జరగకుండా చేయాలని చూస్తున్నారు బి.ఆర్.ఎస్, బీజేపీ నేతలు. భూ భారతి, ధరణి, 22ఏ పై చర్చకు సిద్ధంగా ఉన్నా నాటకాలకు తెరలేపుతున్నారు. దమ్ము, ధైర్యం ఉంటే కేసీఆర్ గారు చట్టసభకు వచ్చి చర్చించాలి. వ్యక్తిగత ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో ఎలా పెడుతారు? రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదు. 22ఎ వల్ల 50 లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. 22ఏ జాబితాలో ఉన్న భూములను తొలగించాలి. 22ఏ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారు.

**ప్రజల సొమ్ముతో సభలు పెట్టి కెసిఆర్‌ను తిడుతున్నారు: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

అసెంబ్లీలో బూతుల పర్వం నడుస్తున్నది. ఈసారైనా నెల రోజులపాటు అసెంబ్లీ నిర్వహించాలని స్పీకర్, శాసనసభ వ్యవహారాల మంత్రిని



కోరుతున్నాము. ప్రజల సొమ్ముతో బహిరంగ సభలు పెట్టి ప్రజలను కేసీఆర్‌ను తిడుతున్నారు. ఎందుకు కాళేశ్వరం నుండి నీళ్లు ఎత్తడం లేదు? కేసీఆర్ ఇచ్చిన కరెంటు కూడా ఇవ్వలేని పరిస్థితి తీసుకువచ్చారు. 9 గంటల కరెంటు మాత్రమే రైతులకు ఇస్తున్నారు. యూరియా కొరత ఎందుకు వచ్చింది? ఎందుకు 22ఏ జాబితా తీసుకొచ్చారు. భూములు జేబులో వేసుకోవడానికి 22ఏ పెట్టారా? నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్లు ఏవని ప్రశ్నిస్తున్నారు? ప్రభుత్వ రెవెన్యూ ఎందుకు పెంచలేకపోతున్నారు. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు అన్ని రంగాలు కుదేలయ్యాయి? ప్రశ్నిస్తే అసెంబ్లీలో మైకులు కట్ చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి ఎక్కువ సమయం మాట్లాడానికి అవకాశం ఇవ్వాలి. ఎందుకు మా చుట్టూ మార్షల్ పెడుతున్నారు? ఎందుకు రాష్ట్రంలో క్రైమ్ రేట్ పెరిగిపోయింది?

## నీటి కష్టాలకు ఓవైపు ఎల్‌నినో మరోవైపు కెసిఆర్ వైఫల్యాలు

**బిఆర్ఎస్ పాలనలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుచేసినా పూర్తికాని ప్రాజెక్టులు**

**రాజకీయ భాషా ప్రమాణాలను దిగజార్చింది కెసిఆర్ : మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న నీటి సమస్యకు ఒకవైపు ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతున్న ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు కారణమైతే, మరోవైపు గత బీఆర్ఎస్



ప్రభుత్వ హయాంలో సాగు నీటి రంగంలో చోటు చేసుకున్న వైఫల్యాలు ప్రధాన కారణమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభ లాబీల్లో సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిట్ చాట్ నిర్వహించారు. ప్రకృతి సృష్టించిన ప్రతికూల పరిస్థితులకు గత ప్రభుత్వ అసమర్థ సాగునీటి విధానాలు తోడవడంతోనే రాష్ట్రంలో నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చిందన్నారు.'తెలంగాణ రైతులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇద్దరే కారణం, ఒకరు మిస్టర్ ఎల్‌నినో, మరొకరు మిస్టర్ కేసీఆర్' అని ఆయన వ్యాఖ్యానించారు. నీటి లభ్యత తగ్గే అవకాశాలను ముందుగానే అంచనా వేసిన ప్రభుత్వం, నీటి వసతి అనిశ్చితంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు పలుమార్లు సూచించిందన్నారు .తెలంగాణ రాజకీయాల్లో భాషా ప్రమాణాలు దిగజారడానికి కేసీఆరే కారణమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. 'కేసీఆర్‌కు ముందు రాజకీయ నాయకులు ఈ తరహా భాషను ఉపయోగించేవారు కాదు. ఒకప్పుడు వీరత్వంగా ప్రచారం చేసుకున్న మాటలే ఇప్పుడు రాజకీయ సంభాషణను కలుషితం చేశాయి' అని పేర్కొన్నారు. అయితే బీఆర్ఎస్‌పై తమ ప్రధాన విమర్శ రాజకీయ భాషకు మాత్రమే పరిమితం కాదని, సాగునీటి రంగంలో ఆ ప్రభుత్వం ప్రదర్శించిన ఘోర వైఫల్యమే అసలు అంశమని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగంపై సుమారు రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పుకున్నప్పటికీ, రాష్ట్ర ఆవిర్భావ సమయానికి పెండింగ్‌లో ఉన్న ప్రధాన ప్రాజెక్టులలో ఒక్కదానినీ సంపూర్ణంగా పూర్తి చేయలేకపోయారని మంత్రి ఉత్తమ్ విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రచారాన్ని మంత్రి ఉత్తమ్ తీవ్రంగా తప్పుబట్టారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి అనేక సాగునీటి ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసిన బీఆర్ఎస్‌కు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.డిండి, గౌరవెల్లి, సీతారామ ప్రాజెక్టులకు సంబంధించిన కీలక అనుమతులు, ప్రధాన పనులను గత ప్రభుత్వం పరిష్కరించలేకపోయిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీ జనసమీకరణకు కేసీఆర్ సిద్ధమవుతున్నారనే ప్రచారాన్ని మంత్రి ఉత్తమ్ ఎద్దేవా చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయి, ప్రాజెక్టు నిర్మాణ భద్రతే ప్రశ్నార్థకంగా మారిన పరిస్థితుల్లో అక్కడికి ప్రజలను తీసుకెళ్లి ఏం చూపిస్తారని ప్రశ్నించారు. ప్రాజెక్టులను పదేపదే రీడిజైన్ చేస్తూ అంచనా వ్యయాలను పెంచిన బీఆర్ఎస్ ప్రభుత్వం, అందుకు అనుగుణంగా సాగునీటి సామర్థ్యాన్ని మాత్రం సృష్టించలేకపోయిందని విమర్శించారు.

## సింగరేణిలో 'మారుపేర్ల సమస్య'

**పరిష్కారానికి మానవీయ కోణంలో పరిశీలన**

**శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** సింగరేణిలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల సమస్యను మానవీయ కోణంలో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, ఆ కమిటీ ఇచ్చే సిఫార్సుల ఆధారంగా స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ఆయన వెల్లడించారు. శాసనమండలి సమావేశాల్లో సింగరేణి అంశంపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలపై ఆయన సమాధానమిస్తూ .. ఇది ఇటీవల ఉత్పన్నమైన సమస్య కాదని, 1990వ దశకంలో అనగా 1997 నుంచే సింగరేణిలో కొనసాగుతున్న పాత (లెగసీ) సమస్య అని వివరించారు. అధికారిక రిజిస్టర్‌లో ఒకరి పేరు ఉంటే, వారి స్థానంలో మరొకరు వచ్చి విధుల్లో పనిచేస్తున్న పరిస్థితులు ఉండేదన్నారు. చట్టప్రకారం ఒకరి పేరు మీద మరొకరు ఉద్యోగం చేయడం తీవ్రమైన నేరపూరితమైన అంశమైనప్పటికీ, కార్మికుల పరిస్థితిని అర్థం చేసుకొని సింగరేణి యాజమాన్యం గతంలో మానవీయ కోణంలో పరిష్కరించేందుకు ప్రయత్నించిందని గుర్తుచేశారు. అయితే, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ ఆసమయంలో 45 మంది అధికారులతో పాటు సంబంధిత వ్యక్తులపైనా చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సింగరేణిలో ప్రస్తుతం దాదాపు 90 వేల మంది ఉద్యోగులు పనిచేస్తుండగా, ఈ మారుపేర్ల సమస్యను ఎదుర్కొంటున్న వారి సంఖ్య కేవలం 128 మాత్రమేనని భట్టి విక్రమార్క తెలిపారు. ఇది భారీ సంఖ్యలో ఉన్న పెద్ద సమస్య కాకపోయినప్పటికీ, చట్టపరమైన చిక్కులు ఉన్నందున అధికారులు ఈ సమస్యను పరిష్కరించేందుకు భయపడుతున్నారని చెప్పారు. ఒకవైపు నిబంధనల ప్రకారం భవిష్యత్తులో చర్యలు ఉంటాయనే అధికారుల భయం, మరోవైపు ఈ



సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిడిని ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించిందని తెలిపారు. కార్మికులు చాలా ఏళ్లుగా అక్కడ పనిచేస్తున్నందున, ఏ ఒక్క అధికారిపైనా భారం పడకుండా కమిటీ ద్వారా మానవీయ కోణంలో సమగ్రంగా పరిశీలించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే నియమించిన కమిటీ నుంచి నివేదిక రాగానే సదరు 128 మంది మారుపేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు.

## ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి



**సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి శాసనసభలో బిల్లు ప్రవేశపెడతాం**

**మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌వెంకట్‌స్వామి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి వివేక్‌వెంకట్‌స్వామి తెలిపారు. ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి కీలక సమావేశం నిర్వహించారు. ఆటో డ్రైవర్లు, కార్మిక సంఘాలు తమ సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకురాగా.. ఆయా అంశాలపై మంత్రులు, ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు. గత ఆగస్టు 23న జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను కూడా సమీక్షించారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈవీ ఆటోలను ప్రవేశపెట్టి లాస్ట్ మైల్ కనెక్టివిటీ పాలసీ తీసుకురానున్నట్లు జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అలాంటి విధానంపై ఎలాంటి చర్చ జరగడం లేదన్నారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుపై కార్మిక శాఖతో కలిసి ప్రాధాన్యతా ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ అంశాన్ని కేబినెట్‌లో చర్చించి శాసనసభలో ప్రవేశపెట్టేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. 2012 తర్వాత ఆటో ఛార్జీలను పెంచలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఆటో ఛార్జీలను పెంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఎంత మేర ఛార్జీలు పెంచాలనే అంశాన్ని కమిటీ నిర్ణయించి ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా త్వరలో ఛార్జీల పెంపును అమలు చేస్తామని మంత్రి తెలిపారు. అగ్రిగేటర్ల ద్వారా వైట్ ప్లేట్ వాహనాల వినియోగంపై ఆటో సంఘాలు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించిన అగ్రిగేటర్ పాలసీలో ద్విచక్ర వాహనాలను ఉపయోగించుకునే అవకాశం ఉందని, దీనివల్ల నిరుద్యోగ సమస్యను కొంతవరకు తగ్గించే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో అగ్రిగేటర్ పాలసీపై రవాణా శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి, పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.
హైదరాబాద్ నగరంలో డీజిల్, పెట్రోల్ ఆటోల స్థానంలో పర్యావరణహిత వాహనాలను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచన ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ప్రపంచస్థాయి పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు ఆహ్వానాలు పంపాలి

**గ్లోబల్ సమ్మిట్ సన్నాహకాలపై సిఎస్ సంజయ్‌జాజు సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు7:** రానున్న ఇన్వెస్ట్ తెలంగాణ - తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026 నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించి సన్నాహకాలను సమీక్షించారు. గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి ప్రముఖులు, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు, సీఈఓలు, సీఎక్స్ఓలు, దౌత్యవేత్తలు తదితరులను పెద్ద సంఖ్యలో ఆహ్వానించేలా చర్యలు చేపట్టాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు హాజరుకావాల్సిందిగా ప్రముఖులకు ఈమెయిల్స్ ద్వారా అధికారిక ఆహ్వానాలు పంపే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని సూచించారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆహ్వానితుల జాబితాను సిద్ధం చేసి, ఆహ్వానాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో నిర్వహించనున్న ఈ గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాలను ప్రపంచానికి విస్తృతంగా పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా మరింతగా ప్రతిష్ఠించేందుకు కృషి చేయాలని సీఎస్ పేర్కొన్నారు. తెలంగాణలోని ఫ్యూచర్ సిటీ, ఐటీ, ఏఐ, ఫార్మాస్యూటికల్స్, డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ, అధునాతన తయారీ రంగాలు, మౌలిక వసతులు, ఆవిష్కరణలు తదితర రంగాల్లో ఉన్న అవకాశాలను సమ్మిట్ ద్వారా ప్రపంచ పెట్టుబడిదారులకు సమర్థవంతంగా ప్రదర్శించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.గ్లోబల్ సమ్మిట్‌ను ప్రతిష్టాత్మకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో సమయపాలనతో కూడిన కార్యాచరణను అమలు చేయాలని సీఎస్ స్పష్టం చేశారు.

## ఆయుష్ ఎకో సిస్టమ్ బలోపేతంపై 8న నీతిఆయోగ్ జాతీయస్థాయి వర్క్‌షాప్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 7:** దేశంలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఆయుష్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేయడానికి హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనంలో నీతి ఆయోగ్ ఈనెల 8వ తేదీన జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆయుష్ శాఖ డైరెక్టర్ ఐషా మస్రత్ ఖానం వెల్లడించారు. ఈ జాతీయ వర్క్ షాప్‌కు కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ కార్యదర్శి రాజేష్ కోతేచ, రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు లు హాజరవుతారని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## జగదీశ్‌రెడ్డిని పరామర్శించిన కెటిఆర్, బిఆర్ఎస్ నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** అసెంబ్లీ వద్ద సోమవారం ఉదయం జరిగిన తోపులాటలో అస్వస్థతకు గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ. రామారావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ వద్ద గాయపడిన అనంతరం పోలీసులు అరెస్ట్ చేసి తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డిని దింపారు. ఆయన బిపి 185 కు పైగా ఉన్న పోలీసులు బయటకి పంపించకపోవడంతో... పార్టీ సీనియర్ నేతల ఆందోళనతో నిమ్స్‌కి తరలించారు. అక్కడ జగదీష్ రెడ్డి చికిత్స తీసుకుంటున్నారు. కేటీఆర్‌తోపాటు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నేతలు జగదీష్ రెడ్డిని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

# మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**రూ.2,893 కోట్ల బడ్జెట్‌తో పథకాల రూపకల్పన**

**విద్య, సామాజిక-ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం**

**శాసన మండలిలో మంత్రి మహమ్మద్ అజహరుద్దీన్**

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మైనారిటీ సంక్షేమ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తెలిపారు. మైనారిటీల విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు.మైనారిటీ సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులు, విడుదల, వ్యయానికి సంబంధించిన వివరాలను శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ అంశంపై పూర్తి వివరాలను ఇప్పటికే సభకు లిఖితపూర్వకంగా అందజే సినట్లు తెలిపారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ సంక్షేమానికి రూ.2,256 కోట్లు కేటాయించగా, అందులో రూ.2,122.74 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. విడుదలైన నిధుల్లో రూ.961.54 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. అదేవిధంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2,844 కోట్లు కేటాయించగా,



రూ.2,317.65 కోట్లు విడుదల అయ్యాయని, ఇప్పటివరకు రూ.1,010.63 కోట్లు వ్యయం చేసినట్లు మంత్రి వెల్లడించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాలో మైనారిటీలు 14.27 శాతం ఉన్నారని అయితే కేవలం జనాభా శాతాన్ని ప్రాతిపదికగా తీసుకుని మైనారిటీ సంక్షేమ నిధులను కేటాయించడం జరగదని స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో అందుబాటులో ఉన్న నిధులు, మైనారిటీ వర్గాల అవసరాలు, వివిధ సంక్షేమ పథకాల అమలు, వాటి పరిధి తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకుని పథకం వారీగా నిధులను కేటాయిస్తున్నామని మంత్రి వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి మైనారిటీ సంక్షేమ పథకాల కోసం రూ.2,893.26 కోట్లను కేటాయించినట్లు వెల్లడించారు. మైనారిటీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. పెంచిన బడ్జెట్ కేటాయింపులతో మైనారిటీలకు విద్యా అవకాశాలు, సామాజిక భద్రత, ఆర్థిక సాధికారత, సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.నిధులను సమర్థ వంతంగా వినియోగిస్తూ, మైనారిటీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తుం దని అజారుద్దీన్ శాసనమండలికిహామీ ఇచ్చారు.



## అసెంబ్లీలో దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్‌హాల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** ఐటీ, పరిశ్రమలు, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తండ్రి దుద్దిళ్ల శ్రీపాదరావు పేరుతో పార్లమెంట్ తరహాలో అసెంబ్లీలో సెంట్రల్ హాల్‌ను ఏర్పాటు చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి 'దుద్దిళ్ల శ్రీపాదరావు సెంట్రల్ హాల్'ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. తర్వాత డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు ఛాంబర్లను ప్రారంభించారు.

## పోలీసులపై కెటిఆర్ చేయిచేసుకున్నట్లు కనిపించింది : మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** బీఆర్ఎస్ సభ్యులు, పోలీసుల మధ్య వాగ్వాదంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. ఉమ్మడి రాష్ట్రంలోనూ పోలీసులపై ఎన్నడు ఇలాంటి ఘటనలు జరగలేదనన్న మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ సిబ్బందిని గొంతు పిసుకుతున్నట్లు కనిపించిందని తెలిపారు. సీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న వ్యక్తి పోలీసులపై దాడి చేశారని, ఓ శాసనసభ్యుడు యూనిఫామ్‌లో ఉన్న పోలీస్ కాలర్ పట్టుకున్నారని ఆరోపించారు. సోమవారం సాయంత్రం ఆయన సిఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పోలీసులపై దాడి చేయడాన్ని మీడియా ఛానళ్లలో స్పష్టంగా కనిపించిందని, పోలీసులపై కేటీఆర్ చేయి చేసుకున్నట్లు కనబడుతోందని వెల్లడించారు. పోలీసులపై దాడి చేస్తే అధికారంలోకి వస్తామని తామెప్పుడూ అనుకోలేదని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు హుందాగా ప్రవర్తించాలని హితువు పలికారు. బీఆర్ఎస్ సభ్యుల తీరు చాలా దారుణంగా ఉందన్న మంత్రి బ్యాడ్జీలు తీసుకురాకూడదని గత బీఆర్ఎస్ ప్రభుత్వమే రూల్స్ రూపొందించిందని, టీషర్టుపై నినాదాలు ఉంటే అనుమతించకూడదని నిబంధన ఉందని గుర్తు చేశారు.

## ఘనంగా భారత్ జోడో ఐదో వార్షికోత్సవం

**హైదరాబాద్,సెప్టెంబరు 7,ప్రభాతవార్త :** గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర బోయ కమ్యూనిటీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ బోయ నాగేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర 5వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సచిన్ సావంత్, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, మున్నూరుకాపు కోఆపరేటివ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అల్లం భాస్కర్, టపిసిసి జనరల్ సెక్రటరీలు లక్ష్మణ్ యాదవ్, శ్రంభుల శ్రీకాంత్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిరెడ్డి శివ చరణ్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,ఎమ్మెల్సీ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షులు, పిసిసి కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్రం నుంచి భారతీయుడు యాత్రలో పాల్గొన్న బెల్లయ్య నాయక్ , కేతూరి వెంకటేష్, కార్పొరేషన్ చైర్మన్ ను, వైస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీలు, సెక్రటరీలు, యువజన కాంగ్రెస్ నాయకులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు భారత్ జోడో యాత్ర అందించిన ఐక్యత, శాంతి, సామాజిక సామరస్య సందేశాన్ని గుర్తు చేసుకున్నారు.



## దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు

### 12 మంది మృతి, మరికొందరికి తీవ్రగాయాలు

**బీరూట్, సెప్టెంబరు 7:** దక్షిణ లెబనాన్‌పై మరోసారి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యా యి. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. క్ఫార్ రొమ్మానే ప్రాంతంలో జరిగిన రెండు వేర్వేరు దాడుల్లో ఈ మరణాలు సంభవించాయి. మరోవైపు ఈ దాడుల్లో ఒక పారామెడిక్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ సైన్యం మాత్రం దక్షిణ లెబనాన్‌లోని హిజ్బొల్లాకు చెందిన మౌలిక వసతులపై, ఆయుధాలను తరలిస్తున్న పలువురు ఉగ్రవాదులపై దాడులు చేసినట్లు తెలిపింది. తమ సైనికులపై ఆక్రమిత ప్రాంతం నుంచి డ్రోన్ దాడి జరిగిన నేపథ్యంలో ప్రతీకార చర్యగా ఈ దాడులు చేపట్టినట్లు పేర్కొంది. గత మూడు రోజుల్లో దక్షిణ లెబనాన్‌లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో కనీసం 27 మంది మరణించినట్లు లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దాడుల తీవ్రత పెరుగుతుండటంపై లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవున్ ఆందోళన వ్యక్తం చేశారు.

## కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో ప్రమాదం

### నలుగురు కార్మికులకు తీవ్రగాయాలు

**మందమర్రి, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** మందమర్రి డివిజన్ పరిధిలోని కాసిపేట టూ ఇంక్లైన్ గనిలో సోమవారం మిడిల్ షిఫ్ట్ లో మిస్ ఫైర్ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో నలుగురు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. 18 ఎక్స్ 23 లెవెల్ నార్త్ లో మ్యాన్ హోల్ కోసం బ్లాస్టింగ్ జరుపుతున్న సందర్భంలో ఈ సంఘటన చోటుచేసుకున్నట్లు కార్మికులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన వారిలో కోల్ కట్టర్ రమేష్, రాజ్ కుమార్, సపోర్ట్ మెన్ క్రాంతి, శ్రీనివాస్ గాయపడినట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం రమేష్ కు కరీంనగర్ కు తరలించినట్లు మిగిలిన ముగ్గురికి బి జోన్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స ను అందిస్తున్నారు.

**గాయపడిన కార్మికులను పరామర్శించిన హెచ్‌ఎంఎస్ నాయకులు**

సంఘటన సమాచారం తెలుసుకున్న కాసిపేట టూ ఇంక్లైన్ హెచ్‌ఎంఎస్ ఫిట్ సెక్రటరీ భూక్యా పరశురాం, అసిస్టెంట్ బిట్స్ సెక్రటరీ శశికిరణ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించి సంఘటన గురించి తెలుసుకోవడం జరిగింది. గాయపడిన కార్మికులకు మెరుగైన చికిత్స అందించాలని తెలపడం జరిగింది.

**యాజమాన్యం ఒత్తిడి వల్లే ఈ ప్రమాదం**

యాజమాన్యం ఒత్తిడి వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు కార్మికులు ఆరోపిస్తున్నారు. నాసిరకమైన పేలుడు మందు సప్లై చేయడంవల్ల ప్రమాదానికి ప్రధాన కారణమని కార్మికులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యం కూడా కార్మికులకు మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. కార్మికుల భద్రతను యాజమాన్యం పట్టించుకోవడంలేదని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని కార్మికులు అంటున్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ , కార్మికులను భయభ్రాంతులను గురి చేస్తూ వేధింపులకు పాల్పడుతున్నట్లు కార్మిక వర్గాలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.

# ప్రజాస్వామ్యం ముసుగులో కాంగ్రెస్ నిరంకుశ పాలన

### విద్యార్థుల భవిష్యత్తును తాకట్టుపెట్టి.. బారికేడ్ల వెనుక దాక్కుంటారా!

### 22ఎ భూదందాపై విచారణ జరిపేదాకా బిజెపి పోరాటం ఆగదు : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రజాస్వామ్య పాలన అందిస్తామని గొప్పలు చెప్పుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ప్రజా సమస్యలపై గొంతెత్తితే అరెస్టులు, ప్రశ్నిస్తే నిర్బంధాలు, నిరసన తెలిపితే లాఠీలతో సమాధానం చెబుతుందని, ఇదేనా కాంగ్రెస్ చెప్పిన ప్రజాపాలన? ఇదేనా రాహుల్ గాంధీ పదేపదే మాట్లాడే ప్రజాస్వామ్యం? అంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో దాదాపు 40 లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన రూ.15 వేల కోట్ల ఫీ రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వివాదాస్పద 22ఏ జాబితాలో చేర్చిన అమాయక ప్రజల ప్రైవేటు భూములకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ వైపు శాంతియుతంగా వెళ్తున్న బిజెపి నాయకులు, కార్యకర్తలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల గొంతుకగా నిలబడేందుకు బిజెపి తరపున ఉద్యమబాట పట్టిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావుని అసెంబ్లీ వద్ద బలవంతంగా లాక్కెళ్లి అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. పార్టీ నాయకులు, బిజెవైఎం కార్యకర్తలను ఎక్కడికక్కడ నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వంలో పెరుగుతున్న అసహనానికి, అభద్రతకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వానికి ఇంత భయమెందుకు? విద్యార్థుల తరఫున ప్రశ్నిస్తే భయమా?.. 22ఏ భూముల గురించి నిలదీస్తే భయమా?.. ప్రతిపక్ష నాయకులు అసెంబ్లీ వైపు వస్తేనే ప్రభుత్వానికి ఎందుకంత ఉలికిపాటు? సభ లోపల బిజెపి ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా అడ్డుకోవడం.. సభ బయట ప్రజల తరఫున గొంతెత్తుతున్న బిజెపి నాయకులను పోలీసులతో అరెస్టు చేయించడం.. ఇది ప్రజాస్వామ్య పాలన కాదు. పక్కా నియంతృత్వం... ధర్నాచౌక్‌లో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వరన్నారు. నిర్బంధాలకు వెనక్కి తగ్గేది లేదు. లాఠీలకు తలవంచేది లేదు. విద్యార్థులకు న్యాయం జరిగేదాకా.. 22ఏ బాధితులకు న్యాయం జరిగేదాకా.. ప్రజల పక్షాన బిజెపి పోరాటం ఆగదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగా అణచివేయాలని ప్రయత్నిస్తే.. అంతకంటే బలంగా ప్రజల గొంతుకై నిలబడతామన్నారు.

# 4 రాష్ట్రాలు, 5 అసెంబ్లీ, ఒక లోక్‌సభ స్థానానికి ఉపఎన్నికలు

### నోటిఫికేషన్ విడుదలచేసిన ఎన్నికల సంఘం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** దేశవ్యాప్తంగా ఆరు స్థానాలకు జరిగే ఉప ఎన్నికల తేదీలను ఎన్నికల సంఘం ప్రకటించింది. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలోని ఐదు అసెంబ్లీ స్థానాలకు, ఒక లోక్‌సభ స్థానానికి అక్టోబర్ 6న పోలింగ్ జరగనుండగా అక్టోబర్ 9న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఎమ్మెల్యేలు, ఎంపీల రాజీనామాల కారణంగా ఈ స్థానాలన్నీ ఖాళీ అయ్యాయి. తమిళనాడులోని మదురాంతకం,ధారపురం పుదుచ్చేరిలోని తట్టంచవాడి, పశ్చిమబెంగాల్‌లోని రాజ్‌నగర్,నందిగ్రామ్ ,అస్సాంలోని నాగాంవ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఉప ఎన్నికల పూర్తి షెడ్యూల్ ఈనెల 9వ తేదీ నోటిఫికేషన్ విడుదలవుతుంది. నామినేషన్ల స్వీకరణకు చివరి ఈనెల 16వ తేదీ చివరిరోజు. 17వ తేదీ నామినేషన్ పత్రాల పరిశీలన, ఉపసంహరించుకోవడానికి 19వ తేదీ చివరి రోజు గా నిర్ణయించారు. పోలింగ్ అక్టోబరు 6న జరుగుతుంది. ఓట్లలెక్కింపు అదేనెల తొమ్మిదో తేదీ జరుగుతుంది, మొత్తం ఎన్నికల ప్రక్రియ 11వ తేదీతో పూర్తవుతుంది. ప్రజాప్రతినిధుల రాజీనామాల కారణంగా ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. నాగావ్ లోక్‌సభ స్థానం నుంచి పార్లమెంట్ సభ్యుడు ప్రద్యుత్ బోర్డోలోయ్ రాజీనామా చేయడంతో అస్సాంలో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. మరో ఐదు అసెంబ్లీ స్థానాల నుంచి కూడా ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. తమిళనాడులోని మదురాంతకం స్థానం నుంచి ఎమ్మెల్యే మరగాతం కుమారవేల్, ధారపురం నుంచి పి. సత్యభామ రాజీనామా చేశారు. పశ్చిమ బెంగాల్‌లోని రేజీనగర్ నుంచి ఎమ్మెల్యే హుమాయున్ కబీర్, నందిగ్రామ్ నుంచి గుజరాత్ సీఎం సువేందు అధికారి రాజీనామా చేశారు. ఇది కాకుండా పుదుచ్చేరిలోని తట్టంచవాడి స్థానం నుంచి ఎమ్మెల్యే ఎన్. రంగస్వామి రాజీనామా చేశారు. దీంత ఉప ఎన్నిక అనివార్యమైంది.

# గుడిసెలు లేని తెలంగాణే లక్ష్యం

### కార్పొరేషన్లలోనూ 'ఇందిరమ్మ టవర్స్'

### దసరా నాటికి 2 లక్షల ఇందిరమ్మ ఇళ్లు పూర్తి

### 20లోగా రెండో విడత మంజూరు

### నియోజకవర్గానికి 2,000 చొప్పున కేటాయింపు

### శాసనమండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నట్లుగానే పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదల సొంతింటి కలను కూడా సాకారం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధాన మిస్తూ.. స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకుని జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ తరహాలోనే నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ తదితర మున్సిపల్ కార్పొరేషన్లలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తామని వెల్లడించారు. గుడిసె లేని తెలంగాణే లక్ష్యంరాష్ట్రంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి, గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు పొదుపు మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష వరకు అడ్వాన్స్ రుణం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్రం నుంచి ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదని పేర్కొన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు గ్రామీణ ప్రాంతాల్లో లక్షలు, రెండు లక్షల ఇళ్లు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణకు మాత్రం ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను తాను, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలుమార్లు కలిసి తెలంగాణకు గృహాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్పందన రాలేదన్నారు.



**దసరా నాటికి 2 లక్షల ఇళ్లు పూర్తి..**

రాష్ట్రంలో తొలి విడతలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. ఇందులో 3,75,750 ఇళ్లకు కలెక్టర్లు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారని, 3,28,070 ఇళ్లు గ్రౌండ్ అయినట్లు వెల్లడించారు. ఇప్పటివరకు 1,97,537 ఇళ్లు పూర్తయ్యాయని, దసరా నాటికి 2 లక్షల ఇళ్లను పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ నెల 20లోగా రెండో విడత ఇళ్ల మంజూరు చేసి నియోజకవర్గానికి 2,000 చొప్పున 2.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి తెలిపారు. త్వరలో రాయితీపై స్టీల్‌పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లకు రూ.230కే సిమెంట్ బస్తాలను రాయితీపై సరఫరా చేస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో పరిశ్రమల శాఖ మంత్రితో కలిసి స్టీల్ పరిశ్రమల యజమానులతో సమావేశం నిర్వహించి, రాయితీపై స్టీల్ అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అసంపూర్తి 2 బీహెచ్‌కే ఇళ్లకు పూర్తిగత ప్రభుత్వ హయాంలో వివిధ కారణాలతో నిలిచిపోయిన అసంపూర్తి 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. ఆయా కాలనీల్లో అవసరమైన మౌలిక వసతులను కూడా కల్పిస్తున్నామని పేదలకు ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదు.. అది ఆత్మగౌరవానికి ప్రతీక. గుడిసె లేని తెలంగాణను నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

# 22ఎపై చర్చ కోసం సభను స్తంభింపచేసిన బిజెపి

### బిఎసిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న స్పీకర్

### వందేమాతరం పూర్తి చరణాలను ఆలపించిన సభ్యులు

### వాడివేడిగా ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,సెప్టెంబరు7:** తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు వాడీవేడి వాతావరణం నడుమ ప్రారంభమయ్యాయి. సభ ఆరంభంలో జాతీయ గేయం వందేమాతరం పూర్తి 6 చరణాలను సభ్యులందరూ భక్తిశ్రద్ధలతో ఆలపించారు. అనంతరం స్పీకర్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ సభా ప్రాంగణంలోకి ఎవరూ ప్లకార్డులు, నిరసన పత్రాలు తీసుకురావడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపక్ష సభ్యులు ఎవరైనా ప్లకార్డులు తెస్తే, వాటిని వెంటనే మార్షల్స్‌కు అప్పగించాలని సూచించారు. సభ సమగ్రతను, మర్యాదను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. రాష్ట్రంలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న సెక్షన్ 22ఏ నిషిద్ధ భూముల వ్యవహారంపై వాయిదా తీర్మానం ఇచ్చిన బిజెపి పక్షం సభలో ప్రశ్నోత్తరాల సమయం కంటే ముందే చర్చించాలని పట్టుబట్టింది. వెల్ కూర్చొని బిజెపి సభ్యులు ప్లకార్డులను ప్రదర్శించారు. చాలా సేపు సభను స్తంభింప చేయడంతో సభను స్పీకర్ వాయిదా వేయాల్సి వచ్చింది. మధ్యాహ్నం తర్వాత సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ బిజెపి సభ్యులు వెల్‌లో కింద కూర్చొని 22ఏ భూముల అంశంపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించేందుకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. ఉదయం కూడా ఇదే తరహాలో నినాదాలు చేయడంతో స్పీకర్ కీలక ప్రకటన చేశారు. శాసనసభా వ్యవహారాల సలహా కమిటీ (బిఏసి) సమావేశంలో చర్చించిన తర్వాతే 22ఏ అంశంపై సభలో ఏ విధంగా చర్చ చేపట్టాలనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. నియమావళికి లోబడి ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలు ఇస్తూనే... సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తామని స్పీకర్ స్పష్టం చేశారు. సాయంత్రం 22ఏపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వనందుకు నిరసనగా బిజెపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

# గుర్తింపు సంఘాల ఎన్నికల తర్వాతే ఆర్టీసి విలీనం

### శాసనమండలిలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం అనేది ఇంకా కార్యాచరణలోకి రాలేదని గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికలు జరిపిన తర్వాతే కార్యాచరణ ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడిన మంత్రి ఆర్టీసీతో ప్రభుత్వం చర్చల్లో గుర్తింపు పొందిన కార్మిక సంఘం కోసం ఎన్నికలు నిర్వహించడం, ప్రభుత్వంలో విలీనం చేసి 11 శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ మేరకు ఆర్టీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కార్మిక శాఖ ప్రత్యేక అధికారిని నియమించడం జరిగిందన్నారు. గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రక్రియ కొనసాగుతోందని ఆర్టీసీ జేఏసీతో జరిగిన చర్చల అంశాల నుంచి ప్రభుత్వం ఎక్కడా పక్కకు వెళ్లడం లేదని ఆర్టీసీ విషయంలో చిత్తశుద్ధితో ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన విలీనంతో అనేక సమస్యలు వచ్చాయని అలాంటి ఇబ్బందులు ఇక్కడ ఉండొద్దనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలు అందరికీ తెలిసిందేనని ..2017 -2024 వరకు 13 వేల మంది రిటైర్డ్ అయ్యారు. వారికి రూ. 1152 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంపై ఎలా అప్పుల భారం మోపిందో ఆర్టీసీ సంస్థపై కూడా అలాగే అప్పుల్లో ముంచిందన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వానికి, సంస్థకు పూర్తి కన్సర్న్ ఉందన్నారు. ఆర్థిక వెసులుబాటును బట్టి చెల్లింపులు చేస్తున్నామన్నారు. మేము అధికారంలోకి వచ్చాక అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని ఆర్టీసీ కార్మికుడు మరణిస్తే రూ.కోటి వరకు ఇచ్చేలా ఇన్సూరెన్స్ ఇస్తున్నామన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వానికి ఆర్టీసీ స్థలాలు ఇచ్చామని అవసరం అయితే ఇంకా కూడా ఇస్తాం అన్నారు. గతంలో ఆర్టీసీ కోసం ప్రభుత్వం తమకు స్థలాలు కేటాయించిందని ఇప్పుడు అవసరం మేరకు ఆర్టీసీ ఇస్తోందని ఇది ప్రభుత్వంతో ఆర్టీసీకి ఉన్న సమన్వయం అన్నారు. పేదల ఇళ్ల కోసం స్థలాలు ఇస్తే నేరం చేసినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రయాణికులకు సేవలు, కార్మికుల సంక్షేమం విషయంలో మా ప్రయత్నం కొనసాగుతోందని దీన్ని ప్రశంసించకపోయినా పర్వాలేదు కానీ విమర్శించి ఆర్టీసీ కార్మికుల నైతికతను దెబ్బతీయవద్దన్నారు.



**విలీనం ఎప్పుడో స్పష్టం చేయాలి:**

**మండలిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సీపీఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శాసనమండలిలో ఆర్టీసీ విలీనంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామని గతంలో ఇచ్చిన హామీ మేరకు చర్యలు ఎందుకు వేగంగా ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. విలీన ప్రక్రియలో జాప్యం కార్మికుల్లో అనిశ్చితికి దారితీస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీని కేవలం రవాణా సంస్థగా కాకుండా ప్రజా సేవా సంస్థగా పరిగణించి దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సంస్థను ఆర్థికంగా పటిష్టం చేయాలని ఆయన కోరారు.



## ముంబై గణపతి ఉత్సవానికి రూ.703.27 కోట్ల బీమా

**ముంబయి, సెప్టెంబరు 7:** ముంబైలోని జీఎస్‌బీ సేవా మండల్ రానున్న గణపతి ఉత్సవం కోసం ఏకంగా రూ.703.27 కోట్ల బీమా కవరేజీ తీసుకుంది. గత ఏడాది రూ.474 కోట్ల బీమా కవరేజీ తీసుకోగా, ఈసారి దానిని భారీగా పెంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవంలో మహాగణపతి విగ్రహాన్ని 66 కిలోలకు పైగా బంగారం, 335 కిలోల వెండి ఆభరణాలతో అలంకరించనున్నట్లు వెల్లడించారు. 10 రోజుల గణపతి ఉత్సవాలు ఈనెల 14న ప్రారంభం కానున్నాయి. ముంబైలో అత్యంత సంపన్న గణేష్ మండళ్లలో ఒకటిగా పేరున్న జీఎస్‌బీ సేవా మండల్ కింగ్స్ సర్కిల్‌లో వేడుకలను నిర్వహిస్తుంది. ఈ ఉత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 14 నుంచి 18 వరకు ఐదు రోజుల పాటు 72వ గణేశోత్సవాన్ని నిర్వహించనున్నట్లు మండల్ తెలిపింది. విగ్రహం తొలి దర్శనాన్ని సెప్టెంబర్ 12 రాత్రి 8 గంటలకు జరిగే "విరాట్ దర్శన్ కార్యక్రమంలో భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ ఏడాది గణేశ ఉత్సవం కోసం రూ.703.27 కోట్ల బీమా కవరేజీ తీసుకున్నాం. బాధ్యతాయుతమైన మండల్‌గా ప్రతి భక్తుడి భద్రత, రక్షణను నిర్ధారించడం మా బాధ్యత" అని మండల్ ప్రతినిధి అమిత్ పై తెలిపారు.

## గణేశ ఉత్సవాలపై పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

### 14న వేడుకలు, 25న తుది నిమజ్జనం

### ఎక్కడా పొరపాట్లకు తావుండకూడదు

### విడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అందరు ఎస్‌హెచ్‌ఒలకు డిజిపి ఆదేశం




**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన రాష్ట్రంలో మొదలుకానున్న గణేష్ వేడుకలకు ఏర్పాట్లు పక్కాగా వుండాలని, ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని డిజిపి ఆనంద్ ఆదేశించారు. ప్రణాళిక బద్దంగా బందోబస్తు వుండాలని, ఈ నెల 25వ తేదీన జరి గే తుది నిమజ్జనం వరకు అంతా సవ్యంగా వుండాలని ఆయన తెలిపారు. సోమవారం నాడు గణేష్ ఏర్పాట్లపై డిజిపి ఆనంద్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో పాటు ఇతర అధికారులతో నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. గణేష్ పండగ రాష్ట్రంలో ముఖ్య మైనదని ఆయన తెలిపారు. ఇందుకోసం మండపాల ఏర్పాటు మొదలుకొని, విగ్రహాల ప్రతిష్టాపన వరకు అంతా సవ్యంగా సాగాలని ఆయన ఆ దేశించారు. దీంతో పాటు వాహనాల ఏర్పాటు సరిగ్గా వుండాలని, అన్నింటికి జియో ట్యాగింగ్ వుండాలని ఆయన తెలిపారు. మండపాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని డిసిపిలు, సిపిలు వీటిని సందర్శించాలని డిజిపి ఆనంద్ ఆదేశించారు. మండపాల వద్ద విద్యు త్ సరఫరాతో పాటు ట్రాఫిక్ సవ్యంగా వుండేలా చూడాలని ఆయన కోరారు. దీంతో పాటు అగ్నిమాపక విభాగ సిబ్బందితో సమన్వయం చేసు కోవాలని ఆయ న కోరారు. సిసి కెమెరాలు సరిగ్గా పనిచేసేలా చూడాలని, మండపాల వద్ద క్యూ లైన్ పద్ధతి వుండేలా జాగ్రత్త వహించాలని ఆ యన ఆదేశించారు. నిమజ్జనం కోసం ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని, ఏ మార్గంలో విగ్రహాలు వెళతాయనే దానిపై ముందుగా స్పష్టత వుండాలని డిజిపి తెలిపారు. పేలుడు పదార్థాల విభాగం సిబ్బందిచేత మండపాల వద్ద తనిఖీలు నిర్వహించాలని డిజిపి ఆదేశించారు. జియో ట్యాగింగ్ వివరాలవు టిజి కాప్ ప్లాట్‌ఫాంలో అప్‌లోడ్ చేయాలని డిజిపి కోరారు. గణేష్ ఉత్సవాలకు సంబంధించి ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీలతో సమావేశాలు నిర్వహించి సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. సోషల్ మీడియాపై నిఘా వుంచాలని, శాంతి భద్రతల కు విఘాతం కలిగించే వారిపై కఠినం గా వుండాలని డిజిపి ఆదేశించారు. ఈ సమావేశంలో టెక్నికల్ సర్వీస్ డిజి శ్రీనివాసరావు, నిఘా వి భాగం ఐజి కార్తికేయ, మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సినీ నిర్మాతల మండలి అధ్యక్షుడిగా సి.కల్యాణ్

### కోర్టులో ఉన్నందున సీల్డ్ కవర్లో ప్రధాన కార్యదర్శి

### ఎన్నికల్లో మన ప్యానెల్ ఘన విజయం

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** చలన చిత్ర నిర్మాతల మండలి (టిఎఫ్‌పిసి) 2026-28 ద్వైవార్షిక ఎన్నికల్లో మన ప్యానెల్ తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. సాధారణ ఎన్నికల వాతావరణాన్ని తలపించిన ఈ పోరులో ప్రోగ్రెసివ్ ప్యానెల్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ, తుది ఫలితాల్లో మాత్రం మెజారిటీ స్థానాలను సొంతం చేసుకుని మన ప్యానెల్ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 1,168 మంది ఓటర్లలో 643 మంది నిర్మాతలు ఓటింగ్‌లో పాల్గొని తమ తీర్పును ఇచ్చారు. ఇప్పటికే సంస్థ అధ్యక్షుడిగా నిర్మాత సి. కల్యాణ్ ఏకగ్రీవంగా ఎంపిక కాగా, తాజాగా వెలువడిన ఓట్ల లెక్కింపులోనూ ఆయన వర్గానికే ఓటర్లు జైకొట్టారు. కాగా మండలిలోని ప్రధాన పదవులకు జరిగిన పోటీలో ఫలితాలు ఆసక్తికరంగా నిలిచాయి. ఇద్దరు వైస్ ప్రెసిడెంట్లలో ఒకరు మన ప్యానెల్ అభ్యర్థి వడ్లపట్ల మోహన్ కాగా, మరొక స్థానాన్ని ప్రోగ్రెసివ్ ప్యానెల్ తరఫున దామోదర్ ప్రసాద్ దక్కించుకున్నారు. చదలవాడ శ్రీనివాసరావు భారీ ఓట్ల తేడాతో ట్రెజరర్‌గా ఘనవిజయం సాధించారు. రెండు జాయింట్ సెక్రటరీ స్థానాలనూ మన ప్యానెల్ అభ్యర్థులు అమ్మిరాజు, తుమ్మలపల్లి రామసత్యనారాయణ కైవసం చేసుకున్నారు. ఇక ఎగ్జిక్యూటివ్ కమిటీలోని 15 స్థానాలకు గానూ 12 స్థానాలు మన ప్యానెల్‌ఖి ఖాతాలో చేరాయి. పద్మిని, ఏషియన్ సునీల్, మోహన్ గౌడ్, శివలెంక కృష్ణప్రసాద్, డీవీవీ దానయ్య, వంశీ నందిపాటి, పల్లి కేశవరావు, శ్రీనివాసరావు, పుల్లారావు, బాపిరాజు, ఆర్కే గౌడ్, నయీం ఎన్నికయ్యారు. ప్రోగ్రెసివ్ ప్యానెల్ నుంచి మైత్రీ రవిశంకర్, నిరంజన్ రెడ్డి, డీఎస్ రావు విజయం సాధించారు. ప్రస్తుతం ప్రధాన కార్యదర్శి పదవికి సంబంధించిన వివాదం న్యాయస్థానం పరిధిలో ఉండటంతో, ఆ ఫలితాన్ని ఎన్నికల అధికారి దుర్గాప్రసాద్ సీల్డ్ కవర్‌లో న్యాయమూర్తికి నివేదించనున్నారు. ఈ నెల 8న కోర్టు సమక్షంలో దీనిపై క్లారిటీ రానుంది. విజయం అనంతరం అధ్యక్షుడు కల్యాణ్ మాట్లాడుతూ దాదాపు 95 శాతం మెజారిటీని కట్టబెట్టి తమపై భారం మోపిన ప్రతి నిర్మాత సంక్షేమానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సొంత పెట్టుబడులతో చిత్రాలు తీసి, విడుదల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్న చిన్న నిర్మాతల సమస్యలను తీర్చడానికే తమ తొలి ప్రాధాన్యమని ప్రకటించారు.

# ఫీజుల రీయింబర్స్‌మెంట్ బకాయిల కోసం చలో అసెంబ్లీ

## హిమాయత్‌నగర్ వై జంక్షన్‌లో అడ్డుకున్న పోలీసులు



అసెంబ్లీ ప్రదర్శన సందర్భంగా హిమాయత్‌నగర్‌లో ఆర్.కృష్ణయ్యను అడ్డుకుంటున్న పోలీసులు

**సైఫాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 14 లక్షల మంది విద్యార్థులకు 8 వేల కోట్ల ఫీజుల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'చలో అసెంబ్లీ' ప్రదర్శన వందలాది మంది విద్యార్థులను పోలీసులు సోమవారం అడ్డుకుని భగ్నం చేశారు. తెలంగాణ బిసి విద్యార్థి సంఘం కన్వీనర్ నిఖిల్‌పటేల్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు నారాయణగూడ నుంచి చలో అసెంబ్లీ ప్రదర్శనకు బయలుదేరారు. హిమాయత్‌నగర్‌లోని వై జంక్షన్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో కొంత మంది విద్యార్థులు రోడ్డుమీదనే బైఠాయించారు. విద్యార్థులు, పోలీసుల మధ్య వాగ్వివాదం, కొద్దిసేపు తోపులాట జరిగింది. ప్రదర్శనలో రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతోపాటు, బిసి సంఘం, బిసి విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద కులాల విద్యార్థులు పస్తున్నదని, ఫీజుల రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి బిసి,ఎస్‌సి,ఎస్‌టి విద్యార్థులపై ఎందుకు వివక్షత చూపిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క చిన్న పథకాన్ని సైతం ప్రవేశపెట్టలేదని, ఉన్న స్కీమ్‌లను కూడా సక్రమంగా అమలు చేయలేకపోతున్నారని ఆరోపించారు. ఈ ఫీజుల బకాయిలు 8 వేల కోట్ల రూపాయలు చెల్లించని ప్రభుత్వానికి ఒక లెక్కకాదని, ఫీజులు చెల్లించకపోవడంతో మూడున్నర సంవత్సరాలుగా విద్యార్థులు పడుతున్న బాధలు చెప్పతరం కాదని, కోర్సులు పూర్తి చేసిన ఆరు లక్షల మంది విద్యార్థులకు కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని దీంతో ఉన్నత విద్యను అభ్యసించడానికి, ఉద్యోగాలు చేసుకోవడానికి ఆటంకం ఏర్పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి ఫీజుల రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల విషయంలో జోక్యం చేసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. లేకపోతే విద్యార్థులు చేపట్టే వివిధ కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో నిఖిల్‌పటేల్, బిసి సంఘం నాయకులు అనంతయ్య, అరుణస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టుకు ముందడుగు

- ప్రతిపాదిత స్థలాలను పరిశీలించిన ఎఎఐ మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం - రన్‌వే, విమానాల అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్‌పై సాంకేతిక అధ్యయనం
- రైల్వే లైన్ వల్ల కలిగే సాంకేతిక అంశాలపై ప్రత్యేక పరిశీలన - సాంకేతిక సాధ్యాసాధ్యాల నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి కీలకమైన ముందడుగు పడింది. విమానాశ్రయ ఏర్పాటుకు గుర్తించిన ప్రతిపాదిత స్థలాల సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) మల్టీ డిసిప్లినరీ సాంకేతిక బృందం రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం జిల్లాకు చేరుకుని మొదటి రోజు క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. ఏఏఐ సభ్యులు భరత్ రెడ్డి, ఎండీ ఏవియేషన్ నేతృత్వంలోని సాంకేతిక బృందం ప్రతిపాదిత విమానాశ్రయ స్థలాలను పరిశీలిస్తూ భూమి లభ్యత, స్థల విస్తీర్ణం, భౌగోళిక పరిస్థితులు, రన్‌వే ఏర్పాటుకు అనుకూలత, విమానాల రాకపోకలకు అవసరమైన అప్రోచ్ ఫన్నెల్, నైట్ ల్యాండింగ్, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను అధ్యయనం చేసింది. జిల్లాలో ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ స్థలాలుగా సుజాతానగర్ మండలంలోని సీతంపేట, సుజాతానగర్, దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం, ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, దమ్మపేట మండలంలోని పాల్వంచ/దమ్మపేట, చండ్రుగొండ మండలంలోని పెనగడప ప్రాంతాలను గుర్తించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజు షెడ్యూల్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో స్థల పరిశీలన, సర్వే మరియు సాంకేతిక అంశాల పరిశీలన కొనసాగుతోంది. ఈ సందర్భంగా సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో ఏఏఐ సాంకేతిక బృందం సమావేశమై ప్రతిపాదిత విమానాశ్రయ ఏర్పాటుకు సంబంధించిన అంశాలపై సమగ్రంగా చర్చించింది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయడం, ఏటీఆర్72 తరహా విమానాలతో పాటు పెద్ద ఎయిర్‌బస్ ఏ320/ఏ321 విమానాల రాకపోకలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై చర్చ జరిగింది. పెద్ద విమానాల రాకపోకలకు అనుగుణంగా సుమారు 2,500 నుంచి 2,700 మీటర్ల రన్‌వే అవసరమయ్యే అవకాశాలను సాంకేతిక బృందం పరిశీలించింది. రన్‌వే ఏర్పాటుకు అవసరమైన భూమి, భవిష్యత్ విస్తరణకు అవకాశాలు, నైట్ ల్యాండింగ్‌కు అవసరమైన సదుపాయాలు, భద్రతా పరికరాలు తదితర అంశాలపై కూడా అధ్యయనం చేస్తున్నారు. ప్రతిపాదిత ప్రాంతానికి సమీపంలో ఉన్న విద్యుదీకరించిన బొగ్గు రవాణా రైల్వే లైన్ కూడా సాంకేతిక బృందం పరిశీలనలో ప్రధాన అంశంగా నిలిచింది. రైల్వే మార్గం విమానాల అప్రోచ్ ఫన్నెల్ పరిధిలోకి వచ్చే అవకాశాల నేపథ్యంలో దాని వల్ల ఏర్పడే సాంకేతిక ప్రభావాలను పరిశీలిస్తున్నారు. అవసరమైతే 'షీల్డింగ్' ప్రక్రియ ద్వారా సాంకేతిక అవరోధాలను అధిగమించే అవకాశాలను కూడా పరిశీలించడంతో పాటు, రైల్వే శాఖ నుంచి అవసరమైన ఎన్ఓసీ పొందే అంశంపై చర్యలు చేపట్టనున్నారు. పరిశీలనలో భాగంగా సంబంధిత అధికారులు సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణం, రెవెన్యూ మ్యాపులు, భౌగోళిక కోఆర్డినేట్లు, స్థల హద్దులు, అప్రోచ్ రోడ్లు, రెవెన్యూ మరియు సాంకేతిక రికార్డులను సిద్ధంగా ఉంచి ఏఏఐ బృందానికి అందుబాటులో ఉంచారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న వివరాలను పరిశీలిస్తూ, రికార్డులతో సరిపోల్చి బృందం సాంకేతిక అధ్యయనం నిర్వహిస్తోంది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని తెలిపారు. పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక రంగాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ఏఏఐ సాంకేతిక బృందం నిర్వహిస్తున్న పరిశీలనకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందన్నారు.

## ప్రపంచ సోదరభావానికి ప్రతీక స్వామినారాయణ్ మందిరం

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** భారత్‌ఫ్రాన్స్ సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయని అన్నారు. ఆదివారం పారిస్‌లో నిర్మించిన స్వామినారాయణ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత్, ఫ్రాన్స్ మధ్య ఉన్న స్నేహం, వ్యూహాత్మక భాగస్వామ్యంతో పాటు సాంస్కృతిక సంబంధాల ప్రాధాన్యతను వివరించారు. ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక, నిర్మాణ పరమైన ప్రాధాన్యత కలిగిన ప్రదేశం మాత్రమే కాదని వసుధైవ కుటుంబం అనే భారతీయ తత్వానికి, ప్రపంచ సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రధాని పేర్కొన్నారు. భారత్, ఫ్రాన్స్ మధ్య సంబంధాలు ఇటీవలి సంవత్సరాల్లో కొత్త స్థాయికి చేరుకున్నాయని ప్రధాని మోడీ అన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తో కలిసి ఇరు దేశాలు ప్రత్యేకమైన గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తున్నాయని తెలిపారు. భారత్‌ఫ్రాన్స్ సంబంధాలకు సుదీర్ఘమైన సాంస్కృతిక, రాజకీయ అనుబంధం బలమైన పునాదిగా ఉందని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఇరు దేశాల భాగస్వామ్యం మరింత విస్తరిస్తోందని చెప్పారు. భారత్, ఫ్రాన్స్‌లు అనేక కీలక రంగాల్లో కలిసి పనిచేస్తున్నాయని ప్రధాని మోడీ తెలిపారు. ముఖ్యంగా సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రక్షణ, అంతరిక్షం, వాతావరణ మార్పులు వంటి రంగాల్లో సహకారం కొనసాగుతోందని చెప్పారు. అలాగే 2026 సంవత్సరాన్ని భారత్‌ఫ్రాన్స్ ఇన్నోవేషన్ ఇయర్‌గా నిర్వహిస్తున్న విషయాన్ని కూడా ప్రధాని ప్రస్తావించారు. రెండు దేశాల మధ్య ఆవిష్కరణలు, సాంకేతిక భాగస్వామ్యం మరింత పెరగడానికి ఇది దోహదపడుతుందని అన్నారు. పారిస్‌లో స్వామినారాయణ ఆలయ ప్రారంభోత్సవం కేవలం ఒక మతపరమైన కార్యక్రమం కాదని ప్రధాని మోడీ అన్నారు. ఇది ప్రాచీన భారతీయ తత్వమైన వసుధైక కుటుంబంతో పాటు ప్రపంచ సోదరభావానికి సజీవ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## భూత్పూర్ వద్ద ఘోర ప్రమాదం : ఇరువురి మృతి, ఒకరికి తీవ్రగాయాలు



భూత్పూర్ ఎన్‌హెచ్-44 ఫ్లైఓవర్‌పై డీసీఎంను ఢీకొన్న కారు

**భూత్పూర్,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త :** కారు-డీసీఎంలు పరస్పరం ఢీకొన్న సంఘటనలో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందగా,ఒకరికి తీవ్రగాయాలైన విషాదకర సంఘటన ఆదివారం అర్ధరాత్రి భూత్పూర్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి-44 ఫ్లైఓవర్ బ్రిడ్జిపై చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే హైదరాబాద్ నుంచి కర్నూల్‌కు కోళ్ల లోడ్‌తో వెళ్తున్న డీసీఎం భూత్పూర్ వద్దకు రాగానే టైరు బ్రస్ట్ కావడతో డీసీఎం ఎన్‌హెచ్-44 ఫ్లైఓవర్ బ్రిడ్జిపై డీసీఎం ఒక్కసారిగా రోడ్డుపై అటూ ఇటూ వెళ్లడందో వెనక వైపు నుంచి వేగంగా వస్తున్న కారు డీసీఎంను ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఆదోని జిల్లా దేవన్నకొండ మండలం బుర్కుంట గ్రామానికి చెందిన హరీష్‌గౌడ్(26),ఇదే కారు వెనక నుంచి వస్తున్న మరో డీసీఎం కారును ఢీకొట్టగా, డీసీఎం డ్రైవర్ గుజ్జాల శేఖర్(30)అక్కడికక్కడే మృతి చెందారు.కారులో ప్రయాణించే కల్యాణ )కి తీవ్రగాయాలయ్యాయి.తీవ్రంగా గాయపడిన కల్యాణిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు భూత్పూర్ పోలీస్ ఎస్సై నాగన్న తెలిపారు.

## రైస్ మిల్లర్లపై దాడులు ఆపాలి

### అక్టోబర్ 29న ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా

### తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లర్లు తీవ్ర భయ భ్రాంతులకు గురవుతున్నారని మిల్లర్లపై నిర్వహిస్తున్న ఫిజికల్ వెరిఫికేషన్ తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అధికారులు రైస్ మిల్లర్ లపై కేసులు పెట్టి జైళ్లకు పంపడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపింది. ఈమేరకు సోమవారం తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నేతలు మోహన్ రెడ్డి, శ్రీనివాస్‌లు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో తమ ఇబ్బందులను ఏకరువు పెట్టారు.మా దగ్గరుంది కేవలం ఒకటిన్నర కోట్ల టన్నుల ధాన్యమేనని దానిని పౌరసరఫరా శాఖకు తిరిగి ఇచ్చేందుకు రెండు మాసాల సమయం ఇవ్వాలని కోరారు. తమలో కొందరు రైస్ మిల్లర్లు గత ప్రభుత్వంతో లాలూచి పడి అక్రమాలకు పాల్పడింది నిజమే అయినప్పటికీ అందరినీ అదే కోవాలో కలుపడం దురదృష్టకరమన్నారు. గతంలో జరిగిన ప్రకృతి వైపరిత్యాలు,వర్షాభావ పరిస్థితులు, రైతాంగం ధాన్యాన్ని ఆరా పెట్టిన విధానం వల్ల ధాన్యం రైస్ మిల్లులకు రావటమే కొత నాణ్యతలోపంగా వచ్చిందన్నారు. తడిసిన ధాన్యం, ముక్కిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకే కొనుగోలు చేయడంతో కొంత నష్టం వాటిల్లిన విషయాన్ని ప్రభుత్వం గుర్తంచాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లర్ల ఆవేదనను ప్రభుత్వానికి తెలిపేందుకు అక్టోబర్ 29న ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నాకు పిలుపునిస్తున్నామన్నాని సమస్యలను మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు.

## రాష్ట్రానికి తక్షణమే హోం మంత్రిని నియమించాలి

### అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

**సైఫాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రోజు రోజుకు శాంతి భద్రతలు క్షిణిస్తున్నాయని, మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపిస్తూ తక్షణమే రాష్ట్రానికి హోం శాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఆనేక మంది ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు సోమవారం 'అసెంబ్లీ ముట్టడి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ ఆందోళనా కార్యక్రమంలో పాల్గొన్నారు. అసెంబ్లీకి చేరుకున్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. అరెస్టుల సందర్భంగా తీవ్రంగా ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. అంతకు ముందు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు హేమాసుదర్శన్ జిల్లోజు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికి హోం శాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటని విమర్శించారు. దీంతో శాంతి భద్రతలు పూర్తిగా క్షిణించాయని, చిన్న చిన్న పిల్లలపైన, మహిళలపైన అత్యాచారాలు, హత్యలు, దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ఇటీవల శిరీషా అనే ఒక నర్సును దారుణంగా హత్య చేయడం జరిగిందన్నారు. మహిళలపై దాడులకు పాల్పడితే నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని, కఠినంగా చర్యలు చేపట్టాలని, తక్షణమే హోం శాఖకు ఒక మంత్రిని నియమించాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతుందని హెచ్చరించారు. శిరీషా కేసును సిబిఐకి అప్పగించాలని, ఆమె కుటుంబానికి 5 కోట్లు నష్ట పరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## భర్తను చంపి పెట్టెలో దాచి కుటుంబ సభ్యులు అదృశ్యం

**అచ్చంపేట,సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** అమ్రాబాద్ మండల కేంద్రం లో ఓ వ్యక్తి అనుమానాస్పద హత్యకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. కొన్ని రోజుల క్రితం జహంగీర్ హత్యకు గురైనట్లు తెలుస్తుండగా, మృతదేహాన్ని గోనెసంచిలో మూటకట్టి ఓ పెట్టెలో కుక్కి గుట్టు చప్పుడు కాకుండా తరలించేందుకు భార్య, కుమారులు ప్రయత్నించినట్లు సమాచారం. అయితే మృతదేహాన్ని తరలించడం సాధ్యం కాక పోవడంతో ఇంట్లోనే వదిలేసి ఇంటికి తాళం వేసి వారు పరారైనట్లు తెలుస్తోంది. కొంతకాలంగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో అనుమానం వచ్చిన చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అమ్రాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని తాళాలు తెరిచి మృతదేహాన్ని గుర్తించారు.

క్లూస్ టీమ్ రప్పించి ఆధారాలను సేకరించారు.కుటుంబ కలహాలే హత్యకు కారణమా హత్యకు దారితీసిన పరిస్థితులు ఏమిటి మృతదేహాన్ని పెట్టెలో కుక్కి తరలించేందుకు ఎందుకు ప్రయత్నించారు అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు అమ్రాబాద్ సిఐ చంద్రయ్య తెలిపారు.

## పెండింగ్ స్కాలర్షిప్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి..

### పాలిటెక్నిక్ జీవో 97 ను వెంటనే రద్దు చేయాలి

### టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**ప్రభాతవార్త సుబేదారి:** పెండింగ్ స్కాలర్షిప్ బిల్లులను వెంటనే విడుదల చేసి చేసి జీవో 97 ను రద్దు చేయాలని కోరుతూ నిరసన ర్యాలీలో పాల్గొన్న టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం రోజు హనుమకొండ జిల్లా అంబేద్కర్ జంక్షన్ వద్ద విద్యార్థుల యొక్క స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని నిరసన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ జంక్షన్ నుండి కాళోజి మార్గం మీదిగా అదాలత్ జంక్షన్ మీదుగా ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ చేరుకోగానే పోలీసులు అడ్డగించడంతో కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన తెలియజేశారు తదనంతరం పోలీసులు నచ్చచెప్పడంతో కలెక్టర్ ని కలిసి విద్యార్థుల సమస్యలపై కలెక్టర్ కి వివరించి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ లోను వెంటనే విడుదల చేసి వారి యొక్క భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ప్రభుత్వం బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. అంతేకాకుండా జీవో నెంబర్ 97 నో రద్దుచేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు అండగా నిలవాలని ఇంటర్ కాలేజ్ వ్యవస్థను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఇప్పటికే చిన్న చిన్న కాలేజీలు స్కాలర్షిప్ల ఫీజు రీయింబర్స్మెంట్ లేక మూతబడినటువంటి పరిస్థితులు ఏర్పడ్డాయని .విద్యావ్యవస్థ కొంటుపట్టే ఆస్కారం ఉందని తెలియజేశారు స్కాలర్షిప్ల చెల్లించకపోవడం వల్ల బాలికల విద్యా వ్యవస్థ పై పెను ప్రమాదం పొంచి ఉందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చర్య తీసుకుని స్కాలర్షిప్లను విడుదల చేసి 97 జీవోను రద్దు చేయాలని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు పాత్ ఫైండర్ విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వరరావు వివిధ సంస్థల విద్యార్థినీ విద్యార్థులు యజమానులు టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ఎఐ కెమెరా కంటికి చిక్కని దుస్తులు!

**బెర్లిన్, సెప్టెంబరు 7:** ఎదురుగా మనిషి నడుచుకుంటూ వెళ్తున్నా.. వారిని గుర్తించలేకపోతే..! అలా సిసిటివిలను ఏమార్చే దుస్తులను జర్మనీకి చెందిన డిజైనర్ సైమన్ వెకెర్ట్ తయారుచేశారు. ఎఐ ఆధారిత విడియో నిఘా వ్యవస్థను తికమకపెట్టే ఉద్దేశంతోనే ఆయన వాటిని రూపొందించారు. దానికి సంబంధించి ఆయన షేర్ చేసిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. జర్మనీ రాజధాని బెర్లిన్ సహా పలు నగరాల్లోని బహిరంగ ప్రదేశాల్లో ప్రజల కార్యకలాపాలను పర్యవేక్షించేందుకు ఎఐ కెమెరాలను అమర్చాలని అధికారులు నిర్ణయించుకున్నారు. అయితే అవి ఏ మేరకు పనిచేస్తాయో చెక్ చేసేందుకు ఒక ప్రత్యేకమైన 'డిజిటల్ కామోఫ్లాజ్' చొక్కాను సైమన్ వెకెర్ట్ డిజైన్ చేశారు. అది ధరించిన వ్యక్తితోపాటు రోడ్డుపై నడుస్తోన్న పలువురు అక్కడ ఏర్పాటు చేసిన ఎఐ కెమెరాలకు చిక్కారు. ఈ డిజైనర్ చొక్కా ధరించిన వ్యక్తిని మినహా మిగతా అందరిని ఆ కెమెరా 'పర్సన్'గా లేబుల్ చేసింది. ఒక వ్యక్తిని గుర్తుపట్టేలా ఆ ఎఐ కెమెరా సిస్టమ్స్ ముందుగానే లక్షలాదిగా మనుషుల చిత్రాలను నేర్చుకుని ఉంటాయి. దాంతో ఆ కెమెరాల ముందు నుంచి ఎవరైనా వెళ్తుంటూ.. మనుషుల శరారాకృతి, రంగులు, దుస్తుల అంచు వంటి వాటి ఆధారంగా తాను లెర్న్ చేసిన దృశ్యాల నుంచి అతడిని గుర్తించే ప్రయత్నం చేస్తాయి. కానీ 'డిజిటల్ కామోఫ్లాజ్' చొక్కా మాత్రం ఎఐని మాయ చేస్తుంది. దానిపై ఉండే ప్రకాశవంతమైన రంగుల్లో మార్పులు, కలిసిపోయినట్లుగా ఉండే ఆకారాలు.. ఎఐ చూపును తికమకపెట్టేస్తాయి. రంగులు దాని కంట్లో పడినా.. కలిసిపోయినట్టుగా ఉన్న ఆకారాల కారణంగా అవుట్‌లైన్ కచ్చితంగా గుర్తించలేకపోతుంది. ఆ గందరగోళం వల్ల తాను చూస్తున్నది ఒకే వ్యక్తినా కాదా? అనే అంచనాకు రాలేకపోతుందని డిజైనర్ షేర్ చేసిన దృశ్యాలను బట్టి తెలుస్తోంది.

## భార్య తలనరికి ఫ్రిజ్‌లో దాచిన శాడిస్టు భర్త



**గువాహతి, సెప్టెంబరు 7:** పెళ్లైన కొన్ని నెలలకే ఒక వ్యక్తి తన భార్యను నరికి చంపాడు. ఆమె చేతి వేళ్లు సగానికి నరికాడు. తెగిన తలను ఫ్రిజ్‌లో దాచి అక్కడి నుంచి పారిపోయాడు. ఆ ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని గమనించిన పొరుగువారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. అస్సాం రాజధాని గువాహతిలో ఈ సంఘటన జరిగింది. కొత్తగా పెళ్లైన జంట ఒక అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నారు. గత రెండు రోజులుగా పొరుగువారికి వారు కనిపించలేదు. ఆ దంపతుల ఫోన్లు కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉన్నాయి. ఈనెల 6న ఆ అపార్ట్‌మెంట్ నుంచి దుర్వాసన రావడాన్ని పొరుగువారు గమనించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. అపార్ట్‌మెంట్ లాక్ బ్రేక్ చేసి లోపలకు వెళ్లి చూశారు. మహిళ మృతదేహం ఛిద్రమైన స్థితిలో కనిపించడంతో షాక్ అయ్యారు. ఆమె చేతి వేళ్లు సగం వరకు నరికి ఉన్నాయి. మృతదేహం కుళ్ళిపోవడం మొదలైంది. తొలుత ఆ మహిళ తల కనిపించలేదు. పోలీసులు ఇంట్లో సోదా చేయగా రిఫ్రిజిరేటర్‌లో దాచిన ఒక పాలిథిన్ బ్యాగ్‌లో ఆమె తల లభించింది. మరోవైపు హతురాలిని 25 ఏళ్ల రియా తాలుక్‌దార్‌గా పోలీసులు గుర్తించారు. తెగిన తలతో సహా ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఆ మహిళ భర్త ఆచూకీ ఎక్కడా లభించలేదు. శుక్రవారం అతడ్ని చివరిసారి చూసినట్లు పొరుగువారు తెలిపారు. అయితే ఆదివారం రాత్రి రియా భర్త పోలీసులకు లొంగిపోయాడు. అతడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలు గానీ, నిందితుడు లొంగిపోవడానికి దారితీసిన పరిస్థితుల గురించి గానీ పోలీసులు ఇంకా వెల్లడించలేదు.

## రిటైర్డ్ డిఎస్‌పి రవి కుమార్ కన్నుమూత



శ్రీరామ్ రవి కుమార్

**చిక్కడపల్లి సెప్టెంబర్ 7 ( ప్రభాతవార్త ) :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి వద్ద ముఖ్య భద్రతాఅధికారిగా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన డిఎస్పీ శ్రీరామ్ రవి కుమార్ (66 ) తీవ్ర అనారోగ్యంతో ఆదివారం రాత్రి బాగ్ లింగంపల్లి లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య సులక్షన, కుమారుడు రఘువరన్ ఇద్దరు కుమార్తెలు రాధికా, రమ్య ఉన్నారు. పోలీస్ ఉన్నతాధికారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి హోమ్ మంత్రి దేవేందర్ గౌడ్ తో పాటు పలువురు మంత్రుల వద్ద విధులు నిర్వహించి సమర్ధవంతమైన అధికారిగా పేరును సంపాదించారు. కాగా అంత్యక్రియలు గోల్నాక స్మశానవాటికలో మంగళవారం జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు. రవి కుమార్ మృతి పట్ల సిపిఐ నగర నాయకుడు బి.వెంకటస్వామి గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. తన స్వగ్రామం అయినా తెల్కపల్లి ప్రాంతానికి చెందిన రవి కుమార్ ఎప్పుడు కలిసిన ఏం లీడర్ ఎంతో ఆప్యాయంగా అండ్ ప్రేమగా పిలిచే వ్యక్తి అని అన్నారు. ఆయన లేని లోటు తీర్చనిదన్నారు. వాకర్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఎస్. మనోహర్ రెడ్డి కూడా తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. డిఎస్పీ గా తనతో పాటు విధులు నిర్వహించిన పలువురు అధికారులు రవికుమార్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

## జిఒ97 రద్దు చేయాల్సిందే

### చర్చలకు పిలిచి విద్యార్థులను బెదిరించడం సరికాదు

### - తెలంగాణ పాలిటెక్నిక్ విద్యార్థి జెఎసి



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ ఎరవెల్లి జగన్, జనార్ధన్, అక్షయ్, విశాల్ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 7,ప్రభాత వార్త:** జీవో 97 పై ఆందోళన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉద్యోగులతో చర్చించేదుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హై లెవల్ కమిటీ విద్యార్థులను చర్చల కోసం పిలిచి వారు లేవనేత్తిన అంశాలకు సరిగ్గా సమాధానాలు చెప్పకుండా బెదిరించడం సరికాదని పాలిటెక్నిక్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ 30 కాలేజీల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రతి తెలంగాణ బిడ్డ పాల్గొన్నట్టే పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉద్యోగులంతా ఈ పోరాటంలో వున్నారన్నారు. జీవో 97 పై మంత్రి వివేక్, విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఆకునూరి మురళి, కమిటీ చైర్మన్ కేకే తలోరీతిలో మాట్లాడుతున్నారని తమ ప్రశ్నలకు సరైన సమాధానం రావడం లేదని తెలిపారు. ముందుగా పాలిటెక్నిక్ విద్యను నాశనం చేసిన నవీన్ మిట్టల్‌ను వెంటనే కమిటీ నుండి తీసివేయాలని డిమాండ్ చేశారు. అలాగే 97 జీవో పై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం కమిటీ పేరుతో కాలయాపన చేయడం సరికాదన్నారు. అసెంబ్లీ సమావేశం ముగిసే లోపు జీవోను రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జేఏసీ నేతలు జనార్దన్, అక్షయ్, విశాల్, విక్కి, సిరి, ప్రణిత, అమూల్య, కీర్తన, జ్ఞానదీప్, దీరజ్, పరమేష్, రాబిన్, సాత్విక 70కి పైగా మంది పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడుగురు మంత్రులు తిరుగుబాటు.. సిజెపి నేతల ఆరోపణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 7:** ఢిల్లీలో విద్యార్థుల నిరసనల తర్వాత దేశంలో రాజకీయాలు వేగంగా మారుతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. అదే సమయంలో ఢిల్లీ నిరసనలకు ముందే కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు ప్రయత్నాలు ప్రారంభించిన ప్రధాని మోడీ ఆ తర్వాత పార్లమెంట్ సమావేశాలపై దీని ప్రభావం పడుతుందని భావించి వెనక్కి తగ్గారు. ఆ తర్వాత కూడా కేబినెట్ ప్రక్షాళనకు వీలుగా ముందుగా బీజేపీ జాతీయ కార్యవర్గంలో మార్పులు చేశారు. రాజ్యసభ పదవీకాలం ముగిసిన కేంద్రమంత్రులకు పొడిగింపు కూడా ఇవ్వకుండా సాగనంపారు. అయినా కేబినెట్ ప్రక్షాళనపై ముందడుగు పడకపోవడం వెనుక కీలక కారణాలున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కేబినెట్ ప్రక్షాళన కోసం ఇప్పటికే ప్రధాని మోడీ, అమిత్ షా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయినా ఈ ప్రక్రియ ముందుకు సాగకపోవడం వెనుక మంత్రుల తిరుగుబాటే కారణంగా కాక్రోచ్ జనతా పార్టీ ఆరోపిస్తోంది. బీజేపీలోని పలువురు మంచి మనసున్న వ్యక్తులు పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.



వంట ఎంత జాగ్రత్తగా చేసినా ఒక్కోసారి కూరలు, వంటకాలు మాడి పోవడం.. వాటి రుచి తగ్గడం.. తెలిసిందే. ఇలాంటప్పుడు చాలామంది ఆయా పదార్థాలను పడేస్తుంటారు.

## మాడు తగ్గే చిట్కా!

అయితే కొన్ని చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే మాడు వాసన రాకుండా జాగ్రత్తపడచ్చంటున్నారు నిపుణులు. ఒక్కోసారి మనం సమయానికే స్టౌ కట్టేసినా.. ఉండే పదార్థం కొద్దిగా మాడి పోతుంటుంది. అలాంటప్పుడు రుచి తగ్గకుండా, మాడు వాసన రాకుండా ఉండాలంటే. అందులో నిమ్మరసం, వినెగర్, టొమాటో ముక్కలు, టొమాటో రసం.. కొద్దిగా జత చేస్తే ఫలితం ఉంటుంది. పైగా కొన్ని పదార్థాలకు వీటి వల్ల అదనపు రుచి వస్తుంది. కూరలు, గ్రేవీ.. వంటి పదార్థాలు మాడిపోయిన ప్పుడు క్రీమ్, వెన్న, పెరుగు అలాగే ఆ పదార్థానికి మరింత చిక్కదనం కూడా వస్తుంది. 7 గ్రిల్ చేసిన పదార్థాల నుంచి కూడా మాడు వాసన రావడం గమనిస్తాం. అలాంటప్పుడు వాటికి సాస్లను జత చేసి తీసుకుంటే.. అందులోని తియ్యదనం, పులుపుదనం.. ఆయా పదార్థాల రుచిని పెంచడంతో పాటు మాడు వాసన రాకుండా చేస్తుంది. బిర్యానీ, పులావ్.. ఉల్లిపాయ అడుగంటిన ప్పుడు.. ఒక నాలుగు ముక్కలుగా తరిగి.. గిన్నెలో నలుమూలలా ఉంచి మూతపెట్టాలి. పావుగంట తర్వాత వీటిని తొలగిస్తే ఫలితం ఉంటుంది. ఒక్కోసారి గిన్నె అడుగు పల్చగా ఉన్నా కూరలు మాడి పోతుంటాయి. కాబట్టి అలాంటి గిన్నెలకు బదులుగా మందపాటి అడుగు ఉన్న గిన్నెల్ని కూర కోసం ఎన్నుకుంటే సమస్య ఉండదు.

## నిద్రకు ముందు 'టీ వద్దు!

ఈ రోజు ఉదయాన్నే టీ తాగలేదు.. అందుకే తలనొప్పి.. ఎన్నిసార్లు వినుంటాం, అనుంటాం? అంతెందుకు తలనొప్పి వచ్చినా, దీన్నే ఆశ్రయిస్తుంటాం. నిజంగానే టీ దాన్ని తగ్గించేస్తుందా? ఉదయాన్నే పనులు చకాచకా అవ్వాలంటే మనల్ని నడిపే ఇంధనం.. చాలావరకూ టీనే! అల్లం, యాలకులు, దాల్చినచెక్క మెత్తగా దంచి వేస్తాం కదా! ఆ ఘుమఘుమకే సంగం ప్రాణం లేచొస్తుంది. ఇక తాగాక తెలియని ఉత్సాహం శరీరంలోకి చేరుతుంది. బయట వాతావరణం చల్లగా ఉన్నా, పనులు ఒత్తిడిలో బుర్ర పని చేయనని మొరాయించినా మనలో చాలామంది చూసేది దానివైపే కదూ! ఆఫీసైనా, పనుల్లో



పడ్డామంటే తిండి సరికదా.. నీళ్లూ గుర్తుండవు మన ఆడాళ్లకు. ఆ డీహైడ్రేషన్ కాస్త తలనొప్పికి దారితీస్తుంది. ఓ కప్పు వేడివేడిగా తీసుకుంటామా..కాస్త నీళ్ల భర్తీ ఉండె అయ్యి ఉపశమనం కలుగుతుంది. అదీకాక ఉదయాన్నే లేస్తాం కదా.. ఆచల్లగాలికీ తలపట్టేస్తుంది. అల్లం, యాలకులతోపాటు టీలో ఉండే కెఫీన్ ఆ సమస్యకు చెక్ పెట్టేస్తాయి. ఇక వాటి సువాసనలైతే ఆరోమా థెరపీలా పనిచేస్తాయి. కాబట్టి, ఉపశమనం దొరుకుతుంది. అయితే ఇంకేం చక్కగా తాగేయొచ్చు అనుకుంటు న్నారేమో! టీ.. ఐరన్, కొన్ని మైక్రో న్యూట్రియంట్లను శరీరం గ్రహించకుండా చేయగలదు. ఆందోళన, కడుపుబ్బరం,నిద్రలేమికీ దారితీయగలదు. వీటి కారణంగానూ తలనొప్పి వస్తుంది. కాబట్టి, తాగండి.. అయితే రెండుసార్లకు మించొద్దు. తలనొప్పి, ఒత్తిడి అంటూ పదే పదే తాగితే మాత్రం అనారోగ్యాలను కొని తెచ్చుకున్నట్టే. ఇంకా ఈ కాలం తప్పక అల్లం, దాల్చినచెక్క వంటివి చేర్చుకుంటే ఆరోగ్యానికీ ప్రయోజనం. అయితే భోజనానికి, నిద్రకు ముందు మాత్రం తీసుకోవద్దు.





అశేష ప్రజానీకం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా

## కుటుంబ విలువలకు జోహార్ విశ్వసుందరి జోహెర్రీ

నిర్వహిస్తున్న వేళ వియత్నాంలో జరిగిన 'విశ్వసుందరి' పోటీలలో వృత్తి రీత్యా ఉపాధ్యాయు రాలైన యువతి ఎంపికవడం విశేషం. ఆమె సామాజిక కార్యకర్త. 'వాయిసెస్ ఆఫ్ టుమారో' అనే సంస్థ ద్వారా వెనుకబడిన వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ విద్యను అందిస్తు న్నారు. ఆమె కమ్యూనిటీ సేవ, విద్యారంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ కిరీటం దక్కింది 73వ మిస్ వరల్డ్ 2026 పోటీలలో ప్రతిష్ఠాత్మక కిరీటాన్ని డొమినికన్ రిపబ్లిక్‌కు చెందిన జోహెర్రీ మోలా డొమింగ్వెజ్ గెలుచుకుంది. 'మిస్ వరల్డ్' కిరీటం మిమ్మలేననలా మెప్పిస్తుంది? అన్న ప్రశ్న 'నా బ్యూటీ విత్ పర్పస్ ముఖ్య ఉద్దేశం... బలహీన వర్గాల పిల్లలకు ఆంగ్లాన్ని బోధించడం. ఎందుకంటే, ఈ భాష వాళ్లకు అనేక అవకాశాలు అందిస్తాయని నమ్ముతాను. అదే మన భావాలను వ్యక్తపరచడానికీ, లక్ష్యాన్ని తెలియజేయడానికీ కావాల్సిన సామర్థ్యాన్ని ఇస్తుంది. అందుకే, నా జీవితంలో ఎంతో ముఖ్యమైన దాన్ని వాళ్లకు అందివ్వగలగడమే మహదానందం ఇది జీవితాంతం వాళ్లతోపాటే ఉండి, ప్రయోజనం చేకూర్చే ఓ మంచి సాధనం అని బదులి చ్చారామె. మానవ సంబంధాలు, సానుభూతి, ఉమ్మడి కుటుంబవిలువలే తనను ముందుకు నడిపిస్తున్నాయంటారు జోహెర్రీ.

## మనసుకు తేలిక పరిచే నేల పడక!



పనులన్నీ పూర్తయ్యాయి. ఒళ్లంతా అలసిపోయినా నిద్ర మాత్రం దరిచేరదు. పని భారంతో తెలియని కోపం, విసుగు. ఎవరితోనూ గొడవలేదు, బాధపడే సంఘటనలూ జరగలేదు.. అయినా మనసు భారంగా తోస్తుంది. మనకీ లక్షణాలు తరచూ కనిపించేవే కదూ! అలాంటప్పుడు నేలపై పడుకుని చూడమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..

యోగా చేసేవారికే కాదు, చేయనివారికీ పరిచయమున్న ఆసనం.. శవాసనం. నేలమీద వెల్లకిలా పడుకొని, చేతులు, కాళ్లను దూరంగా ఉంచడమే! ఎంత సులువైన ఆసనమో కదా! ఇది కండరాల మధ్య ఉన్న ఒత్తిడిని తగ్గించేస్తుంది. అంతెందుకు నేల ఎంత గట్టిగా ఉంటుంది! పడుకోవడానికి ఒకింత కష్టమే కానీ.. ఆ గట్టిదనం తెలియకుండానే భరోసానిస్తుందట. అందుకే మనసూ శాంతపడు తుంది. ప్రకృతి చేసే మాయే వేరు. నేలపై పడుకున్నప్పుడు మనసు ఆ వైబ్రేషన్లను గమనిస్తుంటుందట. తద్వారా దానితో ముడిపడినట్లు భావించితెలియకుండానే మనసు తేలికపడుతుంది. అంతేకాదు, ఆందోళనలో ఉన్నప్పుడు ఒకసారి నేలమీద పడుకోండి. అసంకల్పిత ప్రతీకార చర్య ను శాసించే నాడులు ఒక్క సారిగా ఉ త్తేజితమై, ఒత్తిడి హార్మోన్లను నియంత్రి స్తాయి. దాంతో మనసు కుదుట పడుతుంది. ఒక వస్తువును కూర్చొనో, నిల్చొనో, తెలిసో తెలియకో గమనిస్తూనే ఉంటాం. కింద పడుకొని చూస్తున్నప్పుడు అది మనసుకికొత్త కణంలో కనిపిస్తుందట. ఆ గమనించే క్రమంలో కూడా ఒత్తిడి దూరమవు తుందట. అందుకే కొత్త ఆలోచనలు రావట్లేదు అనిపించినా, మనసు భారంగా తోచినా,ఒత్తిడి నలిపేస్తున్నా నేల మీద పడుకోమంటున్నారు నిపుణులు. అయితే.. శ్వాసనీ, శరీరంలోని ప్రతి అవయవాన్నీగమనించుకుంటూ కూడా ఉండగలగాలిమరి. అప్పుడే మరింత ప్రయోజనం

## పద్మమే ఎందుకు ?

పూలు లేకుండా ఏ పూజా పూర్తి కాదు. అందులోనూ శ్రావణ శుక్రవారంనాడు ఎంతో భక్తితో చేసుకునే పూజలో చామంతులూ మందారాలూ గులాబీలూ.. ఇలా ఎన్నో రకాలు ఉంటాయి. వాటిల్లో తామరలూ తప్పనిసరిగా కనిపిస్తాయి. బంతిపూల దండలూ, మామిడాకుల తోరణాలూ, బ్యాక్‌డ్రప్ అలంకరణలూ.. ఇలా ఎన్ని ఉన్నా అరవిరిసిన పద్మాలు ఉంటేనే ఆ వరలక్ష్మీదేవి శోభాయ మానంగా కనిపిస్తు తుంది. సిరులు కురిపించే ఆ శ్రీమహాలక్ష్మి పుట్టింది ఈ తామరపువ్వులోనే, అందుకే ఆమెకు ఈ పూలంటే ఎంతో ఇష్టమట. అంతేకాదు, ఈ పుష్పాలను సంతాన సామర్థ్యానికీ, అందులేని సంపదకీ ప్రతిబింబగానూ భావిస్తారు. ముఖ్యంగా తామరపువ్వు.. ఆధ్యాత్మికతను ప్రబోధిస్తుంది. అంతర్గత శక్తి, ప్రశాంతత, స్వచ్ఛతలని సూచిస్తుంది. బురదలో పుట్టినా అందమైన పద్మంగా వికసించి..తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచంమీద విజయాన్నిసాధిస్తుంది. దీని ద్వారా భవబంధాలకు అతీతంగా అసలైన ఆనందానికి మూలమైన జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అన్న విషయాన్ని చెప్పకనే చెబుతోంది. ఆ కారణంతోనే ఈ పవిత్రపుష్పాలతో ఆ మహాలక్ష్మిని కొలుస్తారు.

## పట్టుచీరెలు 'భద్రం'గా..



ఎంతో ఖరీదైన పట్టు చీరలను మహిళలు కట్టుకోవటం కంటే అల్మారాల్లోనే ఎక్కువ రోజులు దాచుకుంటూ ఉంటారు. ఏదో ఫంక్షన్‌కు కాసేపు కట్టుకుని మళ్లీ అల్మారాకే పరిమితం చేస్తారు. మరి అలాంటి పట్టుచీరలను పదేపదే ఉతకటం సాధ్యం కాదు. కాబట్టి... కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మనసుకు నచ్చిన చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడుకోవచ్చు. అదెలాగంటే...

పట్టు చీరలను ఏళ్ల తరబడి పదిలంగా కాపాడు కోవాలంటే...ఒకసారి వాడిన చీరను రెండు మూడు గంటలసేపు నీడలో గాలి తగిలేలా ఆరేయాలి. ఆ తరువాత పైట చెంగు లోపలివైపు వచ్చేలా మడతపెట్టాలి. పైటంచు భాగం లోపలివైపు ఉంటే మంచిది. పొడిగా ఉండే తెల్లటి కాటన్ లేదా మస్లిన్‌వస్త్రంలో చుట్టి బీరువాలో పెట్టాలి.పట్టుచీరలను మూడు నెలలకోసారి బయటకు తీసి కాసేపు నీడపట్టున ఆరేయాలి. ఆ తరువాత గతంలో వేసిన మడతను మార్చాలి. ఒకే మడతలో ఎక్కువ రోజులుంటే పోగులు తెగిపోవచ్చు. వీటిని డ్రైక్లీనింగ్‌కు ఇవ్వాలి. చీర మీద కాఫీ, టీ మరకలు పడితే అక్కడ రెండు చుక్కలు షాంపూ వేసి చన్నీటితో శుభ్రం చేయాలి. పట్టుచీరలను హ్యాంగర్‌లకూ తగిలించొచ్చు. కానీ హ్యాంగర్‌కు ఒక్క చీరే ఉండాలి. వేరే హ్యాంగర్లకు మధ్య దూరం ఉండేలా చూసు కోవాలి. స్టీలు/ ఇనుప హ్యాంగర్ల వల్ల చీరలపై మెటల్ మరకలు పడే ప్రమాద ముంది కాబట్టి చెక్క హ్యాంగర్లనే వాడాలి. నాఫ్తలిన్ ఉండలను వేసి మూటకట్టి చీరల మధ్య పెడితే పురుగుల బెడద ఉండదు. మంచి పరిమళమూ వస్తుంది. అలాగే ఎండు వేపాకులను మూటకట్టి చీరల అడుగున పెట్టాలి. దీనివల్ల చిన్నచిన్న పురుగులు దరిచేరకుండా పట్టుచీరలకు చిల్లులు పడకుండా ఉంటాయి.

# తెర

## 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్' హృదయాలను దోచుకుంటుంది: ఆదిత్య హాసన్



**మీ కుటుంబ నేపథ్యం ఏంటి? సినీ పరిశ్రమలోకి ఎలా వచ్చారు?**

మాది వనపర్తి. టెన్త్ వరకు అక్కడే చదువుకున్నాను. మా నాన్న స్కూల్ టీచర్ గా రిటైర్ అయ్యారు. అమ్మ హౌస్ వైఫ్. అన్న, వదిన బ్యాంక్ ఉద్యోగం చేస్తు న్నారు. టెన్త్ తర్వాత నాకు సినిమాపై ఆసక్తి పెరిగింది. ఎవరి దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేయలేదు. హైదరాబాద్ లో డిగ్రీ చదివి, ఆ తర్వాత మాస్టర్స్ కోసం యూకే వెళ్ళాను. అప్పటికే షార్ట్ ఫిలిమ్స్ చేసిన నేను, యూకే నుంచి తిరిగి వచ్చిన తర్వాత సినిమా ప్రయత్నాలు మొదలుపెట్టాను.

**'90ఎస్' వెబ్ సిరీస్ అవకాశం ఎలా వచ్చింది?**

మా నాన్న గారి నిజజీవితం ఆధారంగా 90ఎస్ కథ రాసుకున్నాను. మొదట ఒక ఓటీటీ సంస్థ ఆ కథ నచ్చి, నిర్మించడానికి ముందుకొచ్చింది. కానీ, ఆరు నెలల తర్వాత వెనకడుగు వేశారు. అప్పటికే ఆ కథ గురించి తెలిసిన విన్ సాయి, నితిన్‌పిలిచారు. అలా 90ఎస్ వెబ్ సిరీస్ తెరపైకి వచ్చింది.

**మీకు ఆదిత్య హాసన్ పేరు ఎలా వచ్చింది?**

నా అసలు పేరు ఆదిత్య. నేను కమల్ హాసన్ వీరాభిమానిని. ఆ అభిమానంతోనే నా పేరును ఆదిత్య హాసన్ గా మార్చుకున్నాను.

**'ఎపిక్' సినిమా మీ బయోపిక్ అంటున్నారు నిజమేనా?**

నిజ జీవిత సంఘటనల స్ఫూర్తి ఖచ్చితంగా ఉంటుంది. కానీ, నా జీవితం మాత్రం అంత అందంగా లేదు (నవ్వుతూ). ఎంతో కొంత సినిమాటిక్ లిబర్టీ తీసుకుంటాము.

**'ఎపిక్' సినిమా ఎలా ఉండబోతుంది?**

ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. మన నిజ జీవితంలోని కొన్ని కొన్ని అందమైన సంఘట నల ఆధారంగా కథ ఉంటుంది. 90ఎస్ సిరీస్‌కు ఇది సీక్వెల్. అందులోని తమ్ముడి పాత్రకు సంబం ధించిన జీవితంలోని ఒక భాగం ఎపిక్ కథగా ఉంటుంది.

**'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' అని టైటిల్ పెట్టడానికి కారణమేంటి?**

'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్' కథకు కొనసాగింపు ఉం టుంది. 'ఎపిక్ ఫైనల్ సెమిస్టర్' పేరుతో ఆ కథ కొన సాగుతుంది. మొదటి భాగంలో ముగింపు కొత్తగా ఉంటుంది.

**బేబీ జోడితో సినిమా చేయడం ఏమైనా ఒత్తిడి అనిపించిందా?**

మొదట్లో అనిపించింది. కానీ, దానిని బ్రేక్ చేసేలా'ఎపిక్' సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది. హీరోగా ఆనంద్ ను నేనే ఎంపిక చేశాను.

**నిర్మాత నాగవంశీ గురించి?**

90ఎస్ వెబ్ సిరీస్ చూసి, నన్ను నమ్మి నాగవంశీ ఈ అవకాశం ఇచ్చారు. ప్రతిదీ దగ్గరుండి వంశీ చూసుకున్నారు. సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ ఎంపిక కూడా వంశీదే.

**గోరటి వెంకన్న ఈ ప్రాజెక్ట్ లోకి ఎలా వచ్చారు?**

నాకు చిన్నప్పటి నుంచి గోరటి వెంకన్న గారంటే అభిమానం. నేను లండన్ లో చదువుకునే రోజుల్లో కూడా ఆయన పాటలే వింటూ ఉండేవాడిని. నా మొదటి సినిమాలో ఖచ్చితంగా ఆయన పాట ఉండాలి అనుకునేవాడిని. అందుకే ఎపిక్ సినిమాలో గోరటి వెంకన్నతో 'సంచారమే' రాయించి, పాడించి.. ఆ పాటతోనే ప్రమోషన్స్ మొదలుపెట్టాము.

## నందమూరి మోక్షజ్ఞతేజ, ప్రతిష్ఠాత్మక చిత్రం అనౌన్స్‌మెంట్



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ తనయుడు నందమూరి మోక్షజ్ఞ తేజ తెలుగు చిత్రసీమలో తన తొలి అడుగు వేయడానికి సిద్ధమయ్యారు. మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న డెబ్యూ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నందమూరి కుటుంబానికి, అభిమానులకు ఇది మరో గొప్ప అధ్యాయానికి నాంది పలకనుంది.తన డెబ్యూ కోసం సరైన కథను ఎంచుకునేందుకు మోక్షజ్ఞ కావాల్సిన సమయం తీసుకున్నారు. పలు కథలను విన్న తర్వాత తనకు నచ్చిన కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభర చేస్తున్న దర్శకుడు వశిష్ఠ ఈ కథను సిద్ధం చేశారు. ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందులోనూ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించనుండటంతో సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది.చిత్ర బృందం బాలకృష్ణ, మోక్షజ్ఞలను కలుసుకుని, యంగ్ లయన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొన్ని స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ స్టిల్స్ మోక్షజ్ఞ స్టైలిష్‌గా, ఫిట్‌గా, చాలా హ్యాండ్సమ్ కనిపించడం అందరినీ ఆకట్టుకుంది. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చేందుకు మోక్షజ్ఞ ఇప్పటికే ఇంటెన్స్ గా ప్రిపేర్ అయ్యారు. కమర్షియల్ హీరోకు అన్ని అంశాల్లో శిక్షణ తీసుకుంటూ ఫిజికాలిటీ, పెర్ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. మోక్షజ్ఞ తేజ హీరోగా ఎంట్రీ ఇస్తుండటం, వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండటం, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండటంతో ఈ కాంబినేషన్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## 'దాదా'గా బాలయ్య



గాడ్ అఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో తెరకెక్కుతున్న స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ K #NBK111, బాలయ్య పుట్టినరోజున 'ఎంట్రీ ఆఫ్ ఆన్ ఎరా' అనే టైటిల్‌తో గ్లింప్స్ విడుదలైనప్పటి నుండి భారీ బజ్‌ను క్రియేట్ చేస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం టైటిల్‌ను పోస్టర్, పవర్ ఫుల్ గ్లింప్స్ ద్వారా ప్రకటించారు. K #NBK111కు 'దాదా'అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. బాలకృష్ణ పోషిస్తున్న పాత్ర స్వభావాన్ని ప్రజెంట్ చేసేలా ఈ టైటిల్ ఉంది. పోస్టర్‌లో బాలకృష్ణ మాస్ అవతార్‌లో కనిపించారు. సన్‌గ్లాసెస్, లెదర్ జాకెట్, మెడలో భారీ గోల్డ్ చైన్‌తో స్టైలిష్‌గా కనిపిం చిన ఆయన.. భుజంపై వెపన్‌తో రౌడీ, గ్యాంగ్‌స్టర్ తరహా వైబ్‌ను తీసుకొచ్చారు. ఆయన సీరియస్ ఎక్స్‌ప్రెషన్, కమాం డింగ్ బాడీ లాంగ్వేజ్ క్యారెక్టర్‌లోని పవర్‌ను మరింత ఎలివేట్ చేశాయి. టైటిల్ గ్లింప్స్ బాలకృష్ణ క్యారెక్టర్ పవర్, ఆరాను ప్రజెంట్ చేస్తూ, ఆయనను 'షేర్' (సింహం)గా సంబో ధించే వాయిస్‌ఓవర్‌తో వీడియో ఓపెన్ అవుతుంది. పోలీస్ అధికారులు ఆయనను చుట్టుముట్టి ఛాతిలో కాల్చేస్తామని హెచ్చరి స్తారు. నాకు గురి పెట్టడానికి ఒంట్లో పొగరు వేలికి ట్రిగ్గర్ ఉంటే సరిపోదు.. బుల్లెట్స్‌కి బలుపు, గన్స్‌కి గట్స్ ఉండాలిఖి అని బాలయ్య చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ అదిపోయింది, ఈ సీక్వెన్స్ అభిమానులను, మాస్ ఆడియన్స్‌ను ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేసేలా ఉంది.దర్శకుడు గోపీచంద్ మలినేని బాలకృష్ణను లార్జర్ దేన్ లైఫ్ మాస్ అవతార్‌లో ప్రజెంట్ చేశారు.

## 'మహేంద్రగిరి వారాహి' చూడాల్సిన సినిమా: అఖిల్ అక్కినేని



మహేంద్రగిరి వారాహి ఖచ్చితంగా థియేటర్‌లో చూడాల్సిన సినిమా. మంచి డివైన్ కంటెంట్ ఉంది. సినిమా చాలా పెద్ద హిట్ కాబోతుం దనే నమ్మకం ఉంది: ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో అఖిల్ అక్కినేని

సుమంత్, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న స్పిరిచువల్ మిస్టరీ థ్రిల్లర్ 'మహేంద్రగిరి వారాహి'. స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ ప్రత్యేక పాత్రలో కనిపిస్తున్నారు. సంతోష్ జాగర్లపూడి దర్శకత్వం వహించారు. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్, బ్రిడ్జ్ ఫిలిమ్స్ బ్యానర్లపై కలిపు మధు, లక్ష్మణ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచాయి. ఈ చిత్రం సెప్టెంబర్ 11న ఈ చిత్రం ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో అఖిల్ అక్కినేని ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ: ఇలాంటి మంచి ప్రాజెక్ట్ నిర్మించిన లక్ష్మణ్‌కి కంగ్రాచ్యులేషన్స్. ఈ రోజుల్లో ప్రేక్షకులు థియేటర్‌కు రావాలంటే అలాంటి కంటెంట్‌ను అందించగలగాలి. ఇప్పుడు టీజర్, ట్రైలర్ చూస్తుంటే ఖచ్చితంగా ఇది ప్రేక్షకులు థియేటర్‌లో చూడదగ్గ సినిమా అనిపిస్తుంది. ఇలాంటి నిర్మాతలు మన పరిశ్రమకు మరింతమంది కావాలి. నేను చిన్నప్పటి నుంచి సుమంత్ అన్న ఒడిలోనే పెరిగాను. నాకు ఏది కావాలన్నా ఎక్కువగా సుమంత్‌నే అడిగేవాడిని. ఒక్కరోజు కూడా ఆయన ఎప్పుడూ నాకు నో చెప్పలేదు. ఈరోజు ఆయన ఫంక్షన్‌కు వచ్చి మాట్లాడుతుంటే నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. చాలా పాజిటివ్ ఫీలింగ్. ఐ లవ్ యూ బ్రదర్. సిద్దుకి థాంక్స్ చెప్పాలి. ఎందుకంటే ఆయన సినిమాలు పెద్ద విజయాలు సాధిస్తున్నాయి. కానీ ఆయన వేరే సినిమా కోసం సపోర్ట్ చేస్తూ ఇందులో చేయడం నిజంగా అభినందనీయం. ఏదో ఒక రోజు ఆయన సినిమాలో నేను కూడా భాగం కావాలని కోరుకుంటున్నాను.సెప్టెంబర్ 11న అందరూ థియేటర్‌లో చూడండి. మంచి కంటెంట్ ఎంజాయ్ చేయండి.

## 'జయంత్ అండ్ ది జింగోపెన్' ఫస్ట్‌లుక్ లాంచ్



నమో జయం ప్రొడక్షన్స్ పతాకంపై నేషనల్ అవార్డు విన్నర్ నవీన్ దేశబోయిన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం జయంత్ అండ్ ది జింగోపెన్. జయంత్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ప్రముఖ నటుడు తనికెళ్ల భరణి తాతగా, సత్యం రాజేష్ స్కూల్ టీచర్‌గా నటించటం విశేషం. దివ్య ప్రవీణ్ బొలిశెట్టి నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌ను టీచర్స్ డే సందర్భంగా జాతీయ అవార్డు పురస్కారం అందుకున్న టీచర్ మారం పవిత్ర చేతుల మీదుగా జయటంత్ అండ్ ది జింగోపెన్' ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ– ఇదో కొత్త తరహా చిత్రం. మనం రోజు స్కూల్లో ఎదుర్కొనే సమస్యలతో పాటు విద్యావ్యవస్థ గురించి మా సినిమాలో చెప్పటం జరిగింద్ఖి అన్నారు. దర్శకుడు నవీన్ దేశబోయిన మాట్లాడుతూ– నేను ఈ సినిమా చేసినందుకు ఎంతో గర్వంగా ఫీలవుతున్నాను. నా గత చిత్రం లతా భగవాన్ ఖర్తే, చిత్రానికి దేశవ్యాప్తంగా 32 అవార్డులు వచ్చాయి. వాటితో పాటు ఫిలింఫేర్, నేషనల్ అవార్డును కూడా సొంతం చేసుకున్నాను. జయంత్‌ను హీరోగా పెట్టి నేను చేసిన 'జయంత్ అండ్ జింగోపెన్' మలయాళ సినిమా ఫిలిప్ అండ్ ది మంకీ పెన్ఖి అనే చిత్రం రీమేక్. మలయాళంలో ఈ చిత్రం 111 రోజులు ప్రదర్శించి ఘన విజయం సాధించింది. ఎన్నో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉండటంతో అంత పెద్ద విజయం సాధించింది. తెలుగు ప్రేక్షకుల నుండి కూడా మంచి ఆదరణ లభిస్తుందని నమ్ముతున్నా అన్నారు.

## చరిత్ర తిరగరాసిన స్పైడర్‌మ్యాన్

హాలీవుడ్ చిత్రాలు భారత్‌లో వసూళ్ల వర్షం కురిపించడం కొత్తేం కాదు. ముఖ్యంగా 'అవెంజర్స్', 'అవతార్', 'స్పైడర్‌మ్యాన్' ఫ్రాంఛైజీ చిత్రాలతో పాటు, దర్శకుడు క్రిస్టఫర్ నోలన్ సినిమాలకూ మన దేశంలో పెద్ద సంఖ్యలో అభిమానులున్నారు. అందుకే ఇక్కడి స్టార్ల సినిమాలతో పోటీపడేలా భారీ వాటికి మొత్తంలో వసూళ్లు వస్తాయి. అయితే ఇప్పటివరకూ ఏ హాలీవుడ్ చిత్రానికీ సాధ్యం కాని రీతిలో ఇండియన్ బాక్సాఫీసు వద్ద ప్రభంజనం



సృష్టించింది 'స్పైడర్‌మ్యాన్' : బ్రాండ్ న్యూ డే ఏకంగా రూ.500 కోట్లు కలెక్ట్ చేసి సత్తా చాటింది. భారత్‌లో ఈ మైలురాయిని అందుకున్న తొలి భారత దేశంలో). (రూ. 500 కోట్లు రాబట్టిన తొలి హాలీవుడ్ చిత్రం మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగమైన 'స్పైడర్‌మ్యాన్' పాత్రతో తెరకెక్కిన ఈ సినిమా జులై 30న భారీ అంచనాలతో విడుదలైంది. తొలిరోజు నుంచే కళ్లుచెదిరే వసూళ్లతో అదరగొట్టింది. తొలి వారంలోనే రూ.330 కోట్లకు పైగా వసూలు చేసింది. 39 రోజుల్లోనే రూ.500 కోట్ల మార్కును అధిగమించడం విశేషం. స్పైడర్మ్యాన్ పాత్రలో మరోసారి టామ్ హాలండ్ నటించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్త వసూళ్లలోనూ తిరుగులేని ఆధిక్యం ప్రదర్శిస్తోంది. ఇప్పటివరకు రూ.22,600 కోట్లకు పైగా వసూలు చేసింది.

## ఎఎఫ్‌సి ఆసియా కప్..
# భారత్ విజయం
### 3-0తో బంగ్లాదేశ్ చిత్తు



**తాష్కెంట్:** ఎఎఫ్‌సి అండర్ 20 ఆసియా కప్‌కు అర్హత సాధించే దిశగా భారత్ జట్టు దూసుకుపోతోంది. గ్రూప్ బిలో జరిగిన తమ చివరి క్వాలిఫైయర్ మ్యాచ్‌లో భారత్ బంగ్లాదేశ్‌ను ఓడించి, ఏఎఫ్‌సి అండర్20 ఆసియా కప్ చైనా 2027లో స్థానం సంపాదించే తమ ఆశలను మరింత పెంచుకుంది. తాష్కెంట్‌లోని దోస్లిక్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు తరఫున డానీ మీటీ లైష్రామ్, విశాల్ యాదవ్, మహ్మద్ అర్బాష్ గోల్స్ సాధించారు. ఈ ఘన విజయంతో, 20 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఏఎఫ్‌సి అండర్20 ఆసియా కప్‌లో ప్రవేశించే రేసులో బ్లూ కోల్ట్స్ జట్టు సజీవంగా నిలిచింది. గ్రూప్ బిలో ఆడిన మూడు మ్యాచ్‌ల నుంచి ఆరు పాయింట్లతో భారత్ ఇప్పుడు రెండో స్థానంలో ఉంది. రెండు మ్యాచ్‌ల నుంచి మూడు పాయింట్లతో ఉన్నప్పటికీ, గ్రూప్ టాపర్ అయిన ఉజ్బెకిస్తాన్‌తో తలపడనున్న సిరియా చేతిలో భారత్ స్థానం కోల్పోయే ప్రమాదం ఉంది. ఒకవేళ సిరియా తమ మ్యాచ్‌లో ఓడిపోయినా లేదా డ్రా చేసుకున్నా, భారత్ రెండో స్థానంతో సరిపెట్టుకుని, ఎనిమిది గ్రూపులలోని ఏడు ఉత్తమ రన్నరప్ స్థానాల్లో ఒకటిగా నిలుస్తుంది. 25వ నిమిషంలో డానీ భారత్ తరఫున తొలి గోల్ చేయగా, ఆ తర్వాత 60వ నిమిషంలో విశాల్ తన అద్భుతమైన గోల్‌తో బ్లూ కోల్ట్స్‌కు రెండు గోల్స్ ఆధిక్యాన్ని అందించాడు. బెంచ్ నుండి వచ్చిన మహ్మద్ అర్బాష్ 79వ నిమిషంలో శక్తివంతమైన షాట్‌తో భారత్‌ను 30 ఆధిక్యంలోకి తీసుకువెళ్లగా, చివరకు వారు ఈ మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు.

## యుఎస్ ఓపెన్: డబుల్స్ జోడీ
# శ్రీరామ్-కింగ్ ఓటమి




**న్యూయార్క్:** యూఎస్ ఓపెన్ 2026 రెండో రౌండ్‌లోనే శ్రీరామ్ బాలాజీ నిష్క్రమణతో భారత్ తన ప్రచారాన్ని ముగించింది. పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో శ్రీరామ్ బాలాజీ, అతని అమెరికన్ భాగస్వామి ఇవాన్ కింగ్ ఓటమి పాలయ్యారు. 53వ ర్యాంకులో ఉన్న బాలాజీ మరియు కింగ్, 12వ సీడ్ ఆటగాళ్లైన మొనాకోకు చెందిన హ్యూగో నైస్-ఎడ్వర్డ్ రోజర్‌వాసెలిన్ చేతిలో వరుస సెట్లలో 4-6, 5-7 తేడాతో ఓడిపోయారు. తొలి సెట్‌లోని ఎనిమిదో గేమ్‌లో భారత అమెరికన్ జంట సర్వ్‌ను కోల్పోవడంతో, వారు తిరిగి పుంజుకోలేక 4-6 తేడాతో ఆ సెట్‌ను కోల్పోయారు. రెండవ గేమ్‌లో, 12వ గేమ్ వరకు ఇరు జంటలు తమ సర్వ్‌ను నిలబెట్టుకున్నాయి. ఆ తర్వాత బాలాజీ-కింగ్‌ల సర్వ్ బ్రేక్ అవ్వడంతో ప్రత్యర్థులు 6-5 ఆధిక్యం సాధించారు. తర్వాతి గేమ్‌లో నైస్ మరియు రోజర్‌వాసెలిన్ మ్యాచ్‌ను ముగించడంతో, ఈ పోటీ గంటా 28 నిమిషాల్లో ముగిసింది. పోటీ ప్రారంభంలో, బాలాజీ-కింగ్ ద్వయం ఆరు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని, తొలి రౌండ్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన సాండర్ అరెండ్స్-డేవిడ్ పెల్‌లను రెండు గంటల 56 నిమిషాల్లో ఓడించారు. మరోవైపు, పురుషుల డబుల్స్‌లో బరిలోకి దిగిన మరో ఇద్దరు భారతీయులు, యూకీ భాంబ్రి-అనిరుధ్ చంద్రశేఖర్, తమ తొలి రౌండ్ మ్యాచ్‌లలో ఓడిపోయి పోటీ నుంచి నిష్క్రమించారు.

## దులీప్ ట్రోఫీ ఫైనల్..
# సౌత్‌పై ఈస్ట్ జోన్ ఆధిపత్యం
### కిషన్ 270 పరుగులతో వీరవిహారం

**చెన్నై:** సౌత్ జోన్‌తో ప్రారంభమైన దులీప్ ట్రోఫీ 2026 ఫైనల్ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ పటిష్టమైన స్థితిలో నిలిచింది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో సోమవారం టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఈస్ట్ జోన్, తొలి ఇన్నింగ్స్‌లో 163 ఓవర్లలో 708 పరుగుల భారీ స్కోరు సాధించి ఆలౌటైంది. ఈస్ట్ జోన్ సాధించిన ఈ భారీ స్కోరులో కెప్టెన్, వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్ ప్రధాన హైలైట్‌గా నిలిచింది. కెప్టెన్ బాధ్యతలతో క్రీజులోకి వచ్చిన కిషన్ ప్రత్యర్థి బౌలర్లను ధీటుగా ఎదుర్కొంటూ డబుల్ సెంచరీతో విరుచుకుపడ్డాడు. అతను కేవలం 334 బంతుల్లో 30 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో ఏకంగా 270 పరుగులు చేసి అసాధారణ ఇన్నింగ్స్ ఆడాడు. బౌండరీల వర్షం కురిపిస్తూ సౌత్ జోన్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. కిషన్ ఇతర బ్యాటర్లతో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి ఈస్ట్ జోన్ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా కుమార్ కుషాగ్రతో కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 230 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు కొండంత కొండంత అండగా నిలిచాడు. అలాగే అనుకూల్ రాయ్తో కలిసి ఆరో వికెట్‌కు 140 పరుగులను జోడించి జట్టు స్కోరును 600 దాటించడంలో కీలక పాత్ర పోషించాడు. చివరకు త్రిపురాణ విజయ్ బౌలింగ్‌లో స్మరన్ రవిచంద్రకు క్యాచ్ ఇచ్చి కిషన్ వెనుదిరిగాడు. ఈస్ట్ జోన్ బ్యాటర్లలో ఇషాన్ కిషన్ (270) తో పాటు కుమార్ కుషాగ్ర (101) సెంచరీ సాధించగా, ఓపెనర్లు అభిమన్యు ఈశ్వరన్ (72), వైభవ్ సూర్యవంశీ (44), అలాగే శికార్ మోహన్ (85), అనుకూల్ రాయ్ (45) పర్వాలేదనిపించారు. సౌత్ జోన్ బౌలర్లలో త్రిపురాణ విజయ్ 4 వికెట్లు తీసుకోగా, శ్రేయస్ గోపాల్, చామ మిలింద్ చెరో 2 వికెట్లు, మహమ్మద్ సిరాజ్, షేక్ రషీద్ చెరో వికెట్ పడగొట్టారు. ఇషాన్ కిషన్ విధ్వంసకర ద్విశతకంతో ఈస్ట్ జోన్ మ్యాచ్లో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది.





# మహిళల ఆసియా కప్: సెమీఫైనల్‌కు భారత్
### హ్యాట్రిక్ విజయాలతో నాకౌట్‌కు సిద్ధం

**న్యూఢిల్లీ:** మహిళల ఆసియా కప్ 2026లో భారత్ హ్యాట్రిక్ విజయాలతో సెమీఫైనల్ చేరింది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత మహిళల క్రికెట్ జట్టు ఆసియా కప్ టోర్నీలో తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. థాయ్‌లాండ్, హాంకాంగ్, పాకిస్థాన్‌పై అదిరిపోయే విజయాలు సాధించిన టీమిండియా నాకౌట్‌కు సిద్ధమైంది. గ్రూప్ దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ వరుస విజయాలు సాధించి 6 పాయింట్లతో టేబుల్ అగ్రస్థానంలో నిలిచి సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. గత నెల 30న థాయ్‌లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లోనే భారత్ 94 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి శుభారంభం చేసింది. ఆ తర్వాత హాంగ్‌కాంగ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో 137 పరుగుల తేడాతో గెలిచింది. ఇక ఈ నెల 5న జరిగిన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో పోరులో 8.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 7 వికెట్ల తేడాతో భారత్ ఘనవిజయం సాధించింది. ఇలా బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు ప్రదర్శిస్తున్న ఈ సమష్టి కృషి వల్ల ప్లస్ 5.471 నెట్ రన్ రేట్‌తో భారత్ అధికారికంగా నాకౌట్ దశకు చేరుకుంది. టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో క్వార్టర్ ఫైనల్స్, సెమీఫైనల్స్, ఫైనల్స్ కలిపి భారత మహిళల జట్టు ఇప్పటివరకు 19 నాకౌట్ మ్యాచ్‌లు ఆడింది. అందులో 8 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా, 10 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. ఒక మ్యాచ్ ఫలితం తేలకుండా రద్దయింది. ఓవరాల్ నాకౌట్లలో భారత జట్టు గెలుపు శాతం 42.10గా నమోదైంది. సాధారణ టీ20 నాకౌట్ రికార్డులు కాస్త ఆందోళన కలిగించినప్పటికీ, ఆసియా కప్ టోర్నమెంట్లలో మాత్రం భారత మహిళల జట్టుకు తిరుగులేని రికార్డు ఉంది. ఆసియా కప్‌లో ఇప్పటివరకు ఆడిన 7 నాకౌట్ మ్యాచ్‌ల్లో భారత్ 5 విజయాలు సాధించి, కేవలం 2 మ్యాచ్‌ల్లో మాత్రమే ఓడిపోయింది. 2012, 2016 ఫైనల్లలో పాకిస్థాన్‌ను ఓడించి కప్ కొట్టిన భారత్, 2022లో శ్రీలంక, థాయ్‌లాండ్‌లను నాకౌట్లలో చిత్తు చేసింది. 2024 ఆసియా కప్ సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌పై 10 వికెట్లతో నెగ్గినప్పటికీ, ఫైనల్‌లో శ్రీలంక చేతిలో ఓటమి పాలైంది. పొట్టి ఫార్మాట్ నాకౌట్ ఒత్తిడిలో భారత జట్టు విజయం సాధించడానికి తీవ్రంగా శ్రమించాల్సి వస్తోందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# వరల్డ్ ఆర్చరీ.. ఫైనల్‌లో శీతల్, భావన ఓటమి

**జపాన్:** వరల్డ్ ఆర్చరీలో శీతల్ దేవి ఫైనల్‌కు అర్హత సాధించింది. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ శీతల్ దేవి సోమవారం అహ్మదాబాద్‌లో జరిగిన వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ 2026లో వరుసగా మూడవ వ్యక్తిగత ఫైనల్‌కు చేరుకుంది. 19 ఏళ్ల ఈ యువతి మహిళల కాంపౌండ్ సెమీఫైనల్‌లో తన సీనియర్ సహచరి సరితను 145-143 తేడాతో ఓడించి, కజకిస్తాన్‌కు చెందిన ఐజాదా సెడాన్‌తో టైటిల్ పోరుకు సిద్ధమైంది. అంతకుముందు,
శీతల్ రాకేష్ కుమార్‌తో కలిసి పారా మిక్స్‌డ్ కాంపౌండ్ టీమ్ ఈవెంట్ ర్యాంకింగ్ రౌండ్‌లో 1400/1440 స్కోరు సాధించి కొత్త ప్రపంచ రికార్డును కూడా నెలకొల్పింది. పురుషుల కాంపౌండ్ ఇండివిడ్యువల్ ఈవెంట్‌లో, ఇండోనేషియాకు చెందిన కెన్ స్వాగుమిలాంగ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో 144-146 తేడాతో ఓడిపోయిన తోమన్ కుమార్, కాంస్య పతకం కోసం అబ్బాస్ కధిమ్‌తో తలపడనున్నాడు. ఇక రెండుసార్లు వరల్డ్ పారా ఆర్చరీ సిరీస్ స్టేజ్ విజేత అయిన భావన, ఈ ఏడాది రికర్వ్ సెమీఫైనల్‌లో ఇరాన్‌కు చెందిన సోమయే రహీమీతో జరిగిన షూట్‌ఆఫ్‌లో ఓడిపోయి, ఈ సర్క్యూట్‌లో తన మొదటి ఓటమిని చవిచూసింది. ఈ ఫలితంతో వరుసగా మూడో టైటిల్ సాధించాలన్న ఆమె ఆశలు ఆవిరయ్యాయి. ఇప్పుడు ఆమె తన స్వదేశీయురాలైన రాజశ్రీ రాథోడ్‌తో పూర్తిగా భారతీయుల మధ్య జరిగే పోరులో కాంస్య పతకం కోసం తలపడనుంది. మరోవైపు, పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు పతకం దక్కలేదు. పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్‌తో సహా నలుగురు ఆర్చర్లలో ఎవరూ చివరి నలుగురిలోకి ప్రవేశించలేదు. హర్విందర్ సింగ్ రౌండ్ ఆఫ్ 16లోనే నిష్క్రమించాడు.






# జీసెక్స్‌లో ఎఫ్‌పిఐలకు సెబీ కొత్త మినహాయింపు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:** భారత ప్రభుత్వ సెక్యూరిటీల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టే విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు ఇకపై తమ ఇన్వెస్టర్ గ్రూప్ వివరాలను నియంత్రణ సంస్థలకు సమర్పించాల్సిన అవసరం ఉండదని సెబీ సోమవారం సర్క్యులర్ జారీ చేసింది. ప్రభుత్వ సెక్యూరిటీల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టే విదేశీ ఇన్వెస్టర్లకు అనుసరణ (కంప్లయన్స్) నిబంధనలను మరింత సులభతరం చేయడమే ఈ నిర్ణయం ఉద్దేశం. ఇప్పటివరకు ఫుల్లీ యాక్సెసిబుల్ రూట్ ఫార్ ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టే ఎఫ్‌పీఐలకు మాత్రమే ఈ మినహాయింపు ఉండేది. ఇతర మార్గాల ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టే ఎఫ్‌పీఐలు మాత్రం ఇన్వెస్టర్ గ్రూప్ వివరాలను తప్పనిసరిగా సమర్పించాల్సి వచ్చేది. ఇన్వెస్టర్ గ్రూప్ వివరాలను వెల్లడించడం ద్వారా పరస్పర సంబంధం ఉన్న పెట్టుబడిదారులను గుర్తించడంతో పాటు, పెట్టుబడులపై నిర్దేశించిన పరిమితులు ఉల్లంఘనకు గురవుతున్నాయా లేదా అనే విషయాన్ని నియంత్రణ సంస్థలు పర్యవేక్షిస్తాయి. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పెట్టుబడులకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ నిబంధనలను సడలించడంతో ఈ మార్పు చేసినట్లు సెబీ పేర్కొంది. జనరల్ రూట్ ద్వారా ప్రభుత్వ సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టే ఎఫ్‌పీఐలు నిర్దేశిత పెట్టుబడి కేంద్రీకరణ పరిమితులను పాటించాల్సిన నిబంధనను ఆర్‌బీఐ తొలగించింది.

# 14.9 శాతానికి పెరిగిన ఎన్బీఎఫ్‌సిల రుణపరపతి




**ముంబయి, సెప్టెంబరు 7:** నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు ఇచ్చిన రుణాల్లో గణనీయంగా వృద్ధి నమోదయింది. జూలై 31తో ముగిసిన నెలలో ఎన్‌బీఎఫ్‌సీల మొత్తం రుణ బకాయిలు వార్షిక ప్రాతిపదికన 14.9 శాతం పెరిగాయి. గత ఏడాది ఇదే నెలలో రుణ వృద్ధి 10.6 శాతంగా నమోదైంది. ముఖ్యంగా రిటైల్ రుణాలు, అందులోనూ గృహ రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు పెరగడం ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. రిటైల్ రుణాల వృద్ధి జూలైలో 21.4 శాతానికి చేరింది. ఏడాది క్రితం ఇది 13.7 శాతంగా ఉంది. దీంతో ఎన్‌బీఎఫ్‌సీల రుణ వృద్ధికి రిటైల్ విభాగం ప్రధాన చోదక శక్తిగా మారింది. ఈ విభాగంలో రుణ వృద్ధి ఏడాది ప్రాతిపదికన దాదాపు 8 శాతం పాయింట్లు పెరిగింది. గృహ రుణాలు, బంగారు ఆభరణాలపై రుణాలు వేగంగా పెరగగా, వాహన రుణాలు మాత్రం స్థిరమైన వృద్ధిని కొనసాగించాయి. బంగారంపై రుణాలకు డిమాండ్ పెరగడంతో ఈ విభాగం మంచి పనితీరు కనబరిచింది. ఇదే సమయంలో గృహ రుణాలకు కూడా డిమాండ్ బలంగానే కొనసాగింది. వ్యవసాయ రుణాల్లో భారీ పెరుగుదవ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలకు ఎన్‌బీఎఫ్‌సీలు అందించిన రుణాలు జూలై 2026లో 18 శాతం పెరిగాయి. గత ఏడాది ఇదే కాలంలో ఈ వృద్ధి కేవలం 5.4 శాతంగా ఉంది. వ్యవసాయ, అనుబంధ రంగాల్లో రుణాల కోసం డిమాండ్ బలపడటాన్ని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. పారిశ్రామిక రంగానికి ఇచ్చిన రుణాల వృద్ధి మందగించింది. జూలైలో ఈ విభాగం రుణాలు 7.4 శాతం పెరగగా, 2025 జూలైలో 9.3 శాతం వృద్ధి నమోదైంది. మౌలిక వసతుల రంగంలో రుణ వృద్ధి బలహీనంగా ఉండటమే పారిశ్రామిక రుణాల వృద్ధి తగ్గడానికి ప్రధాన కారణంగా నిలిచింది




# జాగ్వార్, ల్యాండ్ రోవర్‌లో 4,000 ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:** టాటా గ్రూప్‌కు చెందిన బ్రిటిష్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్ ప్రపంచవ్యాప్తంగా 4,000 ఉద్యోగాలను తగ్గిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో ఈ ఉద్యోగాల కోత అమలు చేయనున్నట్లు తెలిపింది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్‌కు అనుబంధ సంస్థ అయిన జేఎల్ఆర్ వచ్చే రెండేళ్లలో సుమారు 1.7 బిలియన్ పౌండ్ల వ్యయ పొదుపు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. కంపెనీ బ్రేక్‌ఈవెన్ స్థాయిని సుమారు 3 లక్షల వాహనాల స్థాయికి తగ్గించేందుకు ఈ చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం జేఎల్ఆర్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 43,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది. ప్రపంచ ఆటోమొబైల్ మార్కెట్లో పెరుగుతున్న పోటీ, వేగంగా మారుతున్న మార్కెట్ పరిస్థితులు, కొనసాగుతున్న భౌగోళికరాజకీయ అనిశ్చితి నేపథ్యంలో స్థిరమైన లాభదాయక వృద్ధిని సాధించే సామర్థ్యాన్ని పెంచుకోవడమే ఈ వ్యయ పొదుపు కార్యక్రమం ఉద్దేశమని కంపెనీ తెలిపింది. వచ్చే రెండేళ్లలో ప్రపంచవ్యాప్తంగా సుమారు 4,000 ఉద్యోగాలను జేఎల్ఆర్ తగ్గించనుంది. ఈ ఉద్యోగాల కోత ప్రత్యక్ష తయారీ ఉద్యోగాలపై ప్రభావం చూపే అవకాశం లేదు. సాధ్యమైనంత వరకు స్వచ్ఛంద పద్ధతిలోనే ఉద్యోగాల సంఖ్యను తగ్గిస్తాం" అని టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. మొదటి విడత ఉద్యోగాల కోతకు సంబంధించి సోమవారం నుంచే సంప్రదింపులు ప్రారంభిస్తున్నట్లు కంపెనీ తెలిపింది.

## వాణిజ్యం




# ఆర్బీఐ రూ.3.53 లక్షల కోట్ల అదనపు లిక్విడిటీ విత్‌డ్రా

**ముంబై:** బ్యాంకింగ్ వ్యవస్థలో అధికంగా ఉన్న నగదును ఉపసంహరించుకునే చర్యల్లో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సోమవారం నిర్వహించిన ఓవర్‌నైట్ వేరియబుల్ రేట్ రివర్స్ రెపో వేలంలో రూ.3.53 లక్షల కోట్లకు పైగా నిధులను రాబట్టింది. ఒక రోజు కాలపరిమితితో నిర్వహించిన ఈ వేలం ద్వారా బ్యాంకింగ్ వ్యవస్థలోని అదనపు లిక్విడిటీని తగ్గించినట్లు ఆర్బీఐ వెల్లడించింది. రివర్స్ రెపో వేలం కోసం ఆర్బీఐ రూ.5 లక్షల కోట్లను నోటిఫై చేయగా, బ్యాంకుల నుంచి రూ.3,53,390 కోట్ల మేరకు బిడ్లు వచ్చాయి. అంటే నోటిఫై చేసిన మొత్తంలో 70 శాతానికి పైగా నిధులను ఆర్బీఐవిత్‌డ్రాచేసింది. కట్‌ఆఫ్ రేటు, వెయిటెడ్ యావరేజ్ రేటు రెండూ 5.24 శాతంగా నమోదయ్యాయి.

# ప్రైవేటు పెట్టుబడుల్లో 11.9% వృద్ధి!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7:** భారత్‌లో చాలాకాలంగా ఎదురుచూస్తున్న ప్రైవేటు పెట్టుబడుల పునరుద్ధరణ వేగవంతం అవుతోంది. ఏప్రిల్‌జూన్ త్రైమాసికంలో పెట్టుబడులు 11.9 శాతం పెరిగాయి. కోవిడ్ కాలంలో చోటుచేసుకున్న అస్థిరతను మినహాయిస్తే, 2018 చివరి తర్వాత ఇదే అత్యంత బలమైన వాస్తవ పెట్టుబడి వృద్ధి అని సిటీ విశ్లేషకులు పేర్కొన్నారు. కార్పొరేట్ క్యాపెక్స్ ఊపందుకుంటోందన్న తమ అభిప్రాయానికి తాజా గణాంకాలు మరింత బలం చేకూర్చాయని వారు తెలిపారు. కేంద్ర ఎన్ఎస్ఓ డేటా ప్రకారం, దేశ ఆర్థిక వ్యవస్థలో స్థూల స్థిర మూలధన కల్పన వాటా 2025 ఏప్రిల్‌జూన్‌లో 31.4 శాతం ఉండగా, 2026 ఏప్రిల్‌జూన్‌లో 34.3 శాతానికి పెరిగింది. రైల్వేలు, కృత్రిమ మేధ, సెమీకండక్టర్లలో పెట్టుబడులు పెరగడం ఆర్థిక వృద్ధికి మద్దతుగా నిలుస్తోందని పరిశ్రమల సమాఖ్య అసోచామ్ సెక్రటరీ జనరల్ సౌరభ్ సన్యాల్ తెలిపారు. 2026 జనవరి మార్చి త్రైమాసికంలో కర్మాగారాల సామర్థ్య వినియోగం దాదాపు 77 శాతానికి చేరుకోవడంతో ఆటోమొబైల్స్, పునరుత్పాదక ఇంధనం, రక్షణ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులు వేగం పుంజుకున్నాయని అంచనా. ఈ త్రైమాసికంలో ప్రధానంగా ప్రైవేటు రంగం ఆధారంగా సాగిన మూలధన పెట్టుబడులు ఏడాది క్రితంతో పోలిస్తే రూ.5 లక్షల కోట్లకు పైగా పెరిగాయని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పెట్టుబడుల నుంచి ప్రైవేటు రంగం వైపుగత రెండేళ్లలో ఎక్కువ కాలం పెట్టుబడుల వృద్ధికి ప్రభుత్వ మౌలిక వసతుల వ్యయమే ప్రధాన ఆధారంగా నిలిచింది. పన్ను తగ్గింపులు, రాష్ట్ర ప్రభుత్వాల నగదు సహాయ పథకాలు వినియోగ డిమాండ్‌కు మద్దతుగా నిలిచాయి. ( ప్రభుత్వ వ్యయం వ్యయ ప్రణాళికల కారణంగా ప్రైవేటు పెట్టుబడుల ఆసక్తి కూడా బ్యాంకర్లు చెబుతున్నారు. జూలై 31తో ముగిసిన పక్షం రోజుల్లో బ్యాంకు రుణాలు 19 శాతానికి పైగా పెరిగాయి. దశాబ్ద కాలంలో ఇదే అత్యంత వేగవంతమైన వృద్ధి. పరిశ్రమలకు ఇచ్చిన రుణాలు కూడా 20 శాతం పెరిగాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పెద్ద కార్పొరేట్ సంస్థలు, నాన్‌బ్యాంకింగ్ రుణ సంస్థలు, బంగారు రుణాల నుంచి రుణ డిమాండ్ పెరుగుతోందని యాక్సిస్ బ్యాంక్ సీఈఓ అమితాబ్ చౌదరి తెలిపారు. 2026 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో లిస్టెడ్ భారత కంపెనీల మూలధన వ్యయం 11 శాతం పెరిగింది. అంతకుముందు ఇది 8 శాతంగా ఉంది.

SIR Special Intensive Revision
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ప్రత్యేక సమగ్ర సవరణ)
జూన్ 25, 2026 నుండి
భారత ఎన్నికల సంఘం

తెలంగాణ ముసాయిదా ఓటర్ల జాబితా 17.08.2026న ప్రచురించబడింది.
క్లెయిమ్‌లు & అభ్యంతరాలు స్వీకరణ దశ ప్రారంభమైంది.
మీ పేరు & వివరాలు జాబితాలో పరిశీలించండి.

ఓటు
V.O.T.E

క్లెయిమ్‌లు & అభ్యంతరాలు స్వీకరణ దశ 07-10-2026 వరకు పొడిగించబడింది.
ముందు ప్రకటించిన తేదీలు :17.08.2026 -16.09.2026

స్పెషల్ క్యాంపేయిన్
రెండవ దశ: 12-13 సెప్టెంబర్ 2026
మీ బిఎల్‌ఓలు అన్ని పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు

ఫారం-6 : నూతన ఓటర్‌గా నమోదుకు మరియు డిక్లరేషన్
ఫారం-7 : తొలగింపులకు
ఫారం-8 : సవరణలకు

తుది ఓటర్ల జాబితా ప్రచురణ: 09-11-2026

మీ సందేహాలకు 07.10.2026 లోపు
బూత్ లెవెల్ ఆఫీసర్ (BLO)/ AERO/ERO ని సంప్రదించండి.

Scan here for ecinet.eci.gov.in
Website: https://voters.eci.gov.in / https://ecinet.eci.gov.in / https://www.eci.gov.in
వివరాలకు: బూత్ లెవెల్ ఆఫీసర్‌ను సంప్రదించండి (BLO)/AERO/ERO
CEOTelangana CEOTelangana ChiefElectoralOfficerTelangana CEO_Telangana
వివరాలకు, టోల్‌ఫ్రీ 1950 ఉ॥ 10:30 - సా॥5:00 వరకు

మీ ఓటు.. మీ బాధ్యత.
ఓటర్ల జాబితాలో మీ వివరాలను అప్‌డేట్ చేసుకోండి-పటిష్టమైన ఓటర్ల జాబితా తయారీకి సహకరించండి

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.